అప్పలనరశింహాశర్మ, జొన్నలగెడ్డ

ఆర్య వైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహః

విజయనగరము, 1921

Record no. 565

Appalanaraśiṃhāśarma,

Jonnalageḍḍa

Āryavaiśyavidhyuktadharmasaṅgrahaḥ

Vijayanagaramu, 1921

Record no. 565

Bibliographic Record Target

అప్పలనరశింహాశర్మ, జొన్నలగెడ్డ.

ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహః / జొన్నలగెడ్డ శేషయ్యశర్మణఃపుత్రేణ అప్పల నరశింహాశర్మ.- 1. కూర్పు.- విజయనగరము : శ్రీ వేదవ్యాస ముద్రాక్షరశాల, 1921.

(2), 82, (1) p. ;19 cm.

Record no. 565

Appalanaraśiṃhāśarma, Jonnalageḍḍa.

Āryavaiśyavidhyuktadharmasaṅgrahaḥ / Jonnalageḍḍa Śēṣayyaśarmaṇaḥputrēṇa Appala Naraśiṃhāśarma.- 1. kūrpu.- Vijayanagaramu : Śrī Vēdavyāsa Mudrākṣaraśāla, 1921.

(2), 82, (1) p. ;19 cm.

Record no. 565

15099

(171)

ఆర్యవైశ్య విద్యోత్తేం ధర్మ
సంగ్రహము

EMBASSY OF THE
STATE OF KUWAIT
INFORMATION OFFICE
5A SHANTIPATH
CHANAKYAPURI
NEW DELHI 110 021

REGD NO: 59431/95
DL NO : 23018/98

ఓమ్

నమఃపరబ్రహ్మణేనమః

ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహః

శ్రీవిజయనగరపురనివాసినా భాస్కరాచార్యేణ బ్రహ్మశ్రీ

జొన్నలగడ్డ శేషయ్యశర్మణః పుత్రేణ

అప్పలనరశింహాశర్మణా

శ్రుతిస్మృతి ప్రమాణానుసారేణ లిఖితోఽయం

ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహః

విజయనగరసంస్థానాస్థిత పండితేన

బ్రహ్మశ్రీ ముడుంబ నరశింహాచార్యేణ పరిష్కృతః

వైశ్యవర్ణాభిమానినా మ॥ మోటమర్రి శీతయ్యశ్రేష్ఠి పుత్రేణ

శీతారామయ్య శ్రేష్ఠినా

శ్రీవేదవ్యాస ముద్రాక్షరశాలాయాం

సంముద్ర్య ప్రకటీకృతః

మొదటికూర్పు.

వి జ య న గ ర ము.

 1921. [వెల. రు 1—0—0.

పీఠిక.

వైశ్యులలో చాలామంది వేదవిహితకర్మల యందును, వేదాధ్యయనమందును నిత్యము చేయదగిన సంధ్యావన్దనమందును అనాదరణ కలిగియుండుటనుబట్టి వేదవిహితకర్మలయందు ఆదరణకలిగేలాగున ఒకగ్రంథమువ్రాయుమని వైశ్యవర్ణాభిమానులైన మ॥ మోటమర్రి సీతారామయ్యశ్రేష్ఠిగారు మొదలగువారుకోరినందున "ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహము" అను పేరుతో అనేకశ్రుతిస్మృతులయందు ఉన్న ఆధారములును వాటితాత్పర్యసహితముగా పండితులకును పామరులకును బోధపడేలాగున యీగ్రంథములో చేర్చి వ్రాయడమైనది.

ద్విజులు అనగా బ్రహ్మక్షత్రియవైశ్యులు. ఈద్విజత్వము వేదోక్తకర్మలచేతనే గలుగుచున్నది. అవిలేనిచో మానవులందరును "జన్మనా జాయతే శూద్రః కర్మణా జాయతే ద్విజః" ఇత్యాదిప్రమాణములచే శూద్రులుగా ఎంచబడుచున్నారు. గావున నీద్విజత్వసిద్ధికొరకు శాస్త్రవిధిని షోడశకర్మలను యథాకాలమునందనుష్ఠించవలయును. అట్లు శాస్త్రవిధిని కర్మలననుష్ఠించనియెడల యీకలిప్రాబల్యంబున రాను రాను కర్మలు బొత్తిగా విడిచి చెడిపోవుదురను కారణమున వైశ్యులకు వేదజ్ఞానమును వేదోక్తకర్మలను వికసింపజేయుటకుగాను విశేషఆసక్తితో పరోపకారార్థము స్వప్రయోజనము చూడక యీగ్రంథకర్తనైన నేను గతరెండుసంవత్సరములనుండి బహుదీక్షవహించి అనేక శ్రుతిస్మృతిపురాణములయందలి ప్రమాణములను శోధించి వాటిని యీగ్రంథములో చేర్చి వ్రాయడమైనది.

గావున ఇందులో వ్రాయబడినయంశములను శ్రద్ధగా చూచుకొని యందలిసారమునుగ్రహించి ధర్మముల నాచరింపుచు నాచంద్రార్కస్థాయిగ వర్ధిల్లెదరని మనఃపూర్వకముగ నమ్ముచున్నాడను. ఈగ్రంథము వైశ్యులకత్యంతావశ్యకమగునని యెంచి దీని నెంతబీదవాడయినను ప్రతివైశ్యగృహస్థుడును సులభముగా నీప్రతిని సంపాదించుటకు వీలుఅగునట్లు యిందలిక్రయము తగ్గించి ఒకరూపాయిమాత్రమే ఏర్పరచడమైనది. ఈగ్రంథము కావలయువారలు, విజయనగరపురనివాసులు, మ॥ మోటమర్రి సీతారామయ్యశ్రేష్ఠిగారిపేరను, గ్రంథకర్తపేరను వ్రాసితెప్పించుకొనవచ్చును.

విజయనగరము,
1921.

జొన్నలగడ్డ అప్పలనరసింహశాస్త్రి,
శుక్లయజుశ్శాఖాచార్యులు.
గ్రంథకర్త.

ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహమందుగల విషయములు.

(1) వేదములయొక్క పూర్వోత్తరసాంప్రదాయము.

(2) సృష్టిప్రారంభకాలము.

(3) వైశ్యులు వేదోక్తకర్మలు చేసుకొనుటయందును వేదాధ్యయనము చేయుట యందునుగల శ్రుతిస్మృతి పురాణములయందలి ప్రమాణములు వాటి తాత్పర్యములు.

(4) శాస్త్రవిధిని ఉపనయనమునుగురించియు దానిఫలితమునుగురించియు.

(5) ప్రణవము, ప్రాణాయామము, గాయత్రీమంత్రముల తాత్పర్యము వాటి మహాత్మ్యమునుగురించియు.

(6) సంధ్యావన్దనమంత్రములు వాటితాత్పర్యము, అర్ఘ్యప్రదాన మహిమను గురించియు.

(7) పరిషేచన, ఉత్తరపరిషేచనమంత్రములు, వాటితాత్పర్యము, వాటిమహాత్మ్యమునుగురించియు.

(8) ప్రాచీన, నవీన ఆచారములనుగురించియు.

(9) శ్రీకన్యకాపరమేశ్వరి, భాస్కరాచార్యజననము, పలాయతులైన వైశ్యులను విష్ణువర్ధనుని శపించుటనుగురించియు.

(10) దానార్హులనుగురించియు.

(11) కామ్యకర్మ, నిష్కామ్యకర్మలను గురించియు.

(12) సంకేతనామములను గురించియు హోర్ష గోత్రములనుగురించియు.

(13) వివాహములను గురించియు.

(14) వైశ్యులయొక్క 102 గోత్రనామములు, ప్రతిగోత్రమునకు ఋషి, ప్రవర, వాటికిఉన్న సంకేతనామములును యీ మొదలగు విషయములుగలవు.

ఓమ్

నమఃపరబ్రహ్మణేనమః

శ్రీగణేశాయనమః శ్రీనగరేశ్వరాయనమః శ్రీసీతారామణాయనమః

ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహము.

ధ్యానశ్లోకములు.

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం- శశివర్ణం చతుర్భుజం।
ప్రసన్నవదనం ధ్యాయే- త్సర్వవిఘ్నోపశాంతయే॥

శ్లో॥ విఘ్నేశంవిమలాంయశంచ విభుధాన్ విద్యాధరాదీన్ త్రిధా।
వాగ్దేవింగ్రహనాయకాన్ వరమునీన్ నత్వాహృదబ్జేసదా।
నిత్యంమే హృదివాసినం రఘుపతింజ్ఞానాశ్రియంశ్రీయుతం।
నిత్యానందమజం భజామిసతతం స్వాభీష్టసిద్ధ్యర్థయే॥

తా॥ గ్రంథము నిర్విఘ్నముగ పరిపూర్తి చెందుటకై మంచి మనస్సుగల విఘ్నేశ్వరుని, దేవతలను, విద్వాంసులను, శ్రీరాముని ప్రార్థించుచున్నాను.

శ్లో॥ నగరేనగరేవాసం నరాణాం ముక్తిదాయకం।
నగరేశమహం వందేనారీ దేహార్ధధారిణం॥

తా॥ సర్వత్రవ్యాపించి యున్నట్టిన్నీ, జీవులకు ముక్తినియిచ్చేటటువంటిన్నీ పార్వతీదేవియొక్క అర్ధాంగమును గ్రహించినట్టిన్నీ నగరేశ్వరస్వామిని ప్రార్థించుచున్నాను.

శ్లో॥ దండకామహదరణ్యవాసినౌ వల్కలేనకృతచిత్రరూపిణౌ।
రక్షమాంమునివరేణ్యానందితౌ రాజరూపయుతరామలక్ష్మణౌ॥

తా॥ గొప్పదగు దండకారణ్యమునందు వాసముచేసినట్టిన్నీ, నారబట్టలు ధరించుటచే చిత్రమైన రూపములుగలిగినట్టిన్నీ, మునివరేణ్యులచేత నమస్కరింపబడినట్టిన్నీ రాజరూపములతోనున్న రామలక్ష్మణులునన్నురక్షించుగాక.

శ్లో॥ యోధారయతి భూతానిధరాంచైవసపర్వతాం।
ధ్యానయోగేన విత్త్రాప్య తంవదంతి మహాజనం॥

తా॥ పంచభూతములను, పర్వతములతోకూడిన భూమిని యెవడుధరించునో ధ్యానముచేత యెవనిని తెలిసికొనుచున్నామో అట్టివాడే పరమాత్ముడు.

శ్లో॥ బ్రహ్మవిష్ణుశివాఖ్యాభిః కల్పనాభిరుదీరితః।
అనాఖ్యేయస్వరూపాత్మ న్ననాఖ్యేయప్రయోజనః।
అనాఖ్యేయాభిధానంత్వాం నతోస్మి పరమేశ్వర॥

తా॥ ఓదేవుడా నీవు బ్రహ్మ- విష్ణు- శివ- అను కల్పనామములచే చెప్పబడితివి. నీకు స్వరూపము, కార్యము, పేరు, ఫలానదని నిర్ధారణలేదు. అట్టి నీకు నమస్కరించుచున్నాను.

శ్లో॥ సమస్తభువనాధారాం సర్వాభరణభూషితాం।
మహాదేవీంనమస్కృత్య గ్రంధమేతత్కరోమ్యహం॥

తా॥ సకలలోకాధారమై సర్వాభరణభూషితయైన దేవికి నమస్కరించి ఈ గ్రంధము చేయుచున్నాను. అని దేవీప్రార్థన.

శ్లో॥ అరుణాం కరుణామూర్తిం కుమారీం నవయౌవనాం।
సర్వశృంగారవేషాఢ్యాం మందస్మితముఖాంబుజాం॥

నూతనమైన యవ్వనము కలిగినట్టియు, చిరునవ్వుగల కమలసదృశ ముఖము గలిగినట్టియు, కరుణాదేవతయైనట్టి సమస్తశృంగారవేషముచే నొప్పుచున్న ఆదేవికి నమస్కరించుచున్నాను.

శ్లో॥ నిరంతరం భజామ్యేవ సాక్షాత్త్రిపురసుందరీం।
ధర్మార్థకామమోక్షార్థం త్రిలోకజననీం శివాం॥

తా॥ ధర్మార్థకామమోక్షములను పురుషార్థములకై మూడులోకములకు తల్లియగు త్రిపురసుందరిని ప్రత్యక్షముగా భజించుచున్నాను.

శ్లో॥ బ్రహ్మేంద్రాదిస్తుతా సాక్షాత్సర్వలోకైకనాయకీ।
సృష్టిస్థితివినాశాయ కారణాజగదాత్మికా॥
స్తువంతియేనిత్య మగణ్యరూపాం।
దేవీంస్వతో భక్త ఫలప్రదాయినీం।

సదర్యనర్థాన్ పరిపూర్ణకామాన్।
కరోతుదేవీ కరుణాయుతాతాన్॥

తా॥ బ్రహ్మ- రుద్ర- ఇంద్ర మొదలగువారిచే నుతింపబడి సర్వలోకములకు నాయకురాలైన యాదేవిని యెవరుస్తోత్రము చేసెదరో వారికి కావలసిన అభీష్టములనిచ్చుచున్నది.

శ్లో॥ లలితాంబాం విశాలాక్షీం నవరత్నసుభూషణాం।
కన్యాం కుమారీం లోకేశాం సేవ్యేవిట్కులపావనీం॥

తా॥ విశాలమైన నేత్రములుగలది, నవరత్నమయమైన భూషణములుగలది. లోకములకు నాయకురాలయినది, సదా అందరిని పవిత్రముచేసేటటువంటిది కన్యాకుమారియను పేరుగల అట్టి లలితాంబను సేవించుచున్నాను.

—ఆర్యవైశ్య విధ్యుక్తధర్మసంగ్రహప్రారంభః—

మూ॥ నిరంజనో నిర్గుణోనిర్లేపః, జ్ఞానమాత్రః, పరమాత్మా సనాతనతహ అస్తియిత్యుక్త్వాత్, కదాచితు, తత్తాసీంఅవిర్భూతయాతం, పరమాత్మానం, చిరంసేవమానయామాయయాసన్నిధివర్తిన్యా సేవితస్సన్, కదాచితు, ఏకాంశేన, మాయాంవీక్ష్య, ప్రేమ్నాతదేకముఖస్సన్ ఈశ్వరో అభవత్, మాయాచతస్య ఈశ్వరస్యచ జాయాఅభూత్, సఈశ్వరః, స్వలీలార్థం సహచరీం, మాయాం లోకసృష్టయే ప్రేరయామాస, సాసర్వమపిజగత్ ససర్జా, కథం- ప్రథమం బ్రహ్మవిష్ణుమహేశ్వరాన్ సృష్ట్వా, సరస్వతి లక్ష్మి దుర్గాత్వేన స్వాత్మానం పరిణమ్య, తేషాంభార్యాసతి, తదను ప్రకృతిమహదహంకారపంచతన్మాత్రాది రూపేణ- జగదఖిలం ససర్జ- ఏవంసృష్ట్వాస్వయమపి అనేకధా అవతరతి- ప్రకృతే, సాదేవీ, కన్యకాపరమేశ్వరి రూపేణ, వైశ్యకులే అవతీర్ణా॥

తా॥ నిరంజనుడు నిర్గుణుడునిర్లేపుడుఅయినట్టి జ్ఞానస్వరూపుడగు పరమాత్మ గలడు. ఆపరమాత్మయందు ఒకపాంశయందు మాయ ఆశ్రయించియున్నది. అభాగము ఈశ్వరుడై స్వలీలార్థం సృష్టిచేయుమని ఆజ్ఞయివ్వగా బ్రహ్మ, విష్ణు, మహే

శ్వరుడు, సరస్వతి; లక్ష్మి, దుర్గ వీటితోకూడిన సృష్టిప్రారంభించెను. మాయ ఈ ప్రపంచమును సృష్టించి, అనేకరూపములతో అవతరించుచుండెను. ప్రకృతమందు ఆదేవి వైశ్యవంశమందు కన్యకాపరమేశ్వరినామముతో అవతరించెను.

వ॥ అట్లవతరించిన కన్యకాపరమేశ్వరి ఉత్తమవైశ్యులైన ౧౦౨ గోత్రములవారితో గుండోపవిష్ట సమయమందు, భాస్కరాచార్యునితో చెప్పినప్రకారము వైశ్యులు తమకు విధియైన వేదవిహితకర్మలయందు అనాదరణ కలిగియున్నప్పుడును, ప్రాచీన ఆచారములను వదలి నవీన ఆచారములను అనుసరించియున్నప్పుడును, అట్టివి కూడదని చెప్పుట నాకుకర్తవ్యమైయున్నది. ఇదిగాక శ్రీకన్యకాపరమేశ్వరి గుండప్రవేశమైనప్పుడు తమతో గుండోపవిష్టులైన గోత్రజులకును పలాయతులైన గోత్రజులకును సంబంధ బాంధవ్యములు లేకుండుటకై గుండోపవిష్ట సమయమందు నిర్ణయించిన సంకేతనామములను అసలు గోత్రనామములుగా భ్రమించి వాడుకచేయుచున్నందున కొన్ని అశాస్త్రీయమైనట్టి అసందర్భపు వివాహములు జరిగినవి. అట్టి అసందర్భపు వివాహములు నేనున్ను, కొందరు పెద్దలున్ను కనిపెట్టియున్నాము. ఇటుపైని అట్టి అసందర్భములు జరుగకుండ యుండేలాగునయున్ను, వైశ్యులకు వేదోక్తకర్మలయందుఆసక్తిగలిగేలాగునయున్ను, శ్రుతిస్మృతులయందున్నప్రమాణములతో వాటి తాత్పర్యసహితముగా పండితులకును, పామరులకును, బోధపడేలాగున వైశ్యధర్మములనుగురించి యొకగ్రంథమును వ్రాయుమని వైశ్యవర్ణాభిమానులైన మ॥ మోటమఱ్ఱి సీతారామయ్యగారు, సూరంపల్లి చినవిజయరామయ్యగారు, మొదలగువారు నాతో చెప్పినందున, "ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహము" అను పేరుతోనిది అనేకశ్రుతిస్మృతి ఆధారములనుచేర్చి వ్రాసితిని. కనుక చదువరులు దీనినిసాంతముగా చదువగోరుచున్నాడను.

ఈ "ఆర్యవైశ్య విధ్యుక్తధర్మ సంగ్రహమను" నీగ్రంథము మూడుభాగములు గలదైయున్నది, ఆమూడుభాగములలోను మూ

డుసారాంశము లేర్పడియున్నవి అవి యేమనగా; ఈ కలియుగమందు బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులనెడుచాతుర్వర్ణాంతర్గతులైనవైశ్యులు, వేదమాతయగు గాయత్రీమంత్రము నుపదేశమగుటకును, వేదోక్త కర్మలు చేసుకొనుటకును- శృతిస్మృతులయందు అధికారమున్నదా? లేదా? యిది మొదటిప్రశ్న.

అట్లు శృతిస్మృతులయందు అధికారము విధించిఉన్న పక్షమందు కొంతకాలమునకు పిమ్మట, విచ్ఛిత్తు అయిఉంటే, ఏకాలమందు యేకారణముచేతను అదివిచ్ఛిత్తియుండును? యిది రెండవ ప్రశ్న. సంకేతనామములు అసలు గోత్రనామములుగా భ్రమించి వాడుకచేయుచున్నందున జరుగుచున్న అసందర్భపు వివాహములు యెట్టివి? ఇది మూడవ ప్రశ్న. ఈమూడు ప్రశ్నలకు జవాబులు యీపుస్తకమందు సవిస్తరముగావ్రాయడమైనది. కనుక సాంతముగా చదువగోరుచున్నాడను. ఇందులో మొదటి ప్రశ్ననుగూర్చి జవాబు యేమనగా:— అనేక శ్రుతిస్మృతులయందును పురాణములయందును, వైశ్యులు విధిగా వేదోక్తకర్మలను చేయవలసినదనిన్ని వేదాధ్యయనముచేయవచ్చుననిన్ని, క్రతువులుచేయవచ్చుననిన్ని స్పష్టముగావిధించబడియున్నది. మొదటినుండియు వైశ్యులకువేదాధికారముండెనని చెప్పుటనిర్వివాదము. అట్లువిధించబడియున్న శ్రుతిస్మృతి పురాణములనగా నెట్టివో మొదటవాటినిగురించి కొంతవిచారింతము.

వేదమనగా జ్ఞానము. పరమాత్మను తెలుసుకునే జ్ఞానమును బోధనచేయునట్టిదే వేదము. సత్యలోకమందు గిరిరూపములుగానున్నవి. అవి ఆద్యంతములు లేనివి. పరమాత్ముని వలన ప్రపంచసృష్టిప్రారంభమందే వాటి అంతట అవి యుత్పత్తియైనవి. ఒకబ్రహ్మకల్పకాలము అభ్యసించినను తరుగనివి. సత్వరజస్తమో గుణములతోచేరిన జ్ఞానప్రతిపాదికమును బ్రహ్మప్రతిపాదికమును, కర్మప్రతిపాదికమును గురించి చెప్పుచున్నవి. ఆంగ్లేయభాషనభ్యసించుచున్నకొందరు (Indian Students) భారతీయులు వేదమన నెట్టిదో

దానిపూర్వోత్తరసందర్భములుపూర్తిగ తెలిసికొనక హూణులవలెనే (English People) బహునైరుస్యముగా చూచుచున్నారు. 1893 సం॥రంలో అమెరికాద్వీపములోనున్న చికాగో (Chicago) అనుపట్టణమందు జరిగిన (National Meeting) నేష్నల్ మీటింగులో హిందూ వేదమునుగురించి క్రిష్టియన్ సమాజము (Christian Philosophy) వారు చేసిన ప్రశ్న యేమనగా:—

"How a book can be without begining or without end? The Vedas are compositions of different poets who lived at different times. They are written about between three thousand and two thousand years ago."

వేదములు పుస్తక రూపమునులుగా నుండునని వూహించి, ఆద్యంతములులేని పుస్తకమెట్లుండును? వేదములు కవిచాతుర్యములనిన్ని, రెండుమూడువేల సంవత్సరములమధ్యను కల్పించి వ్రాయబడినవనిన్ని సదరు మీటింగులో చెప్పిరి. వివేకానందస్వాములవారు చికాగో (Chicago) పట్టణమునకు వెళ్ళి సదరు మీటింగులో హాజరై పైప్రశ్నకు యిచ్చిన జవాబు ఏమనగా:—

"It was found ludicrous to this Andience how a book can be without begining or without end. The Vedas are no books are meant. It is not a book at all. It is an ancient eternal unwritten and innumarable knowledge. They are not compositions of different poets. The language used in the Vedas is quite different from that of the compositing poetries. There are some other books which they called themselves Vedas. Bible is called Christian Veda. Khuran is called Mahammadan Veda Both these are written after the written language was introduced between three thousand and two thousand years ago. The later two admits that Hindu Vedam is unwritten and ancient."

హిందూవేదము పుస్తకరూపముకాదని పరమాత్మని తెలుసుకొనే జ్ఞానమును బోధించినట్టిదే వేదమని కనవమందు వ్రాతుక చేయు పదములు కారనియు, వేదమందు వ్రాతుకచేయుభాష వేరనియు చెప్పుతూ, పుస్తకరూపముగానున్న వేదములు యేవనగా,- బైబిల్ క్రిస్టియన్ వేదమనియు, ఖురాన్ మహమ్మదీయ వేదమనియును ఈ రెండును రెండుమూడువేల సంవత్సరముల మధ్యను వ్రాతనేర్పు గలిగినపిమ్మట, వ్రాయబడిన వనియును మొదలగు ననేకహంశములతో వివేకానందస్వాములవారు ప్రత్యుత్తరమిచ్చి హిందూవేదము ప్రాచీనమైనదని అమెరికావారిచేతనే ఒప్పించిరి.

బ్రిటిషుద్వీపములలో చేరిన ఐర్లాండు (Ireland) ద్వీపములో నివశించిన (Anne Besant) అనునామె నేచర్ (Nature) అనే మతమునుకల్పించి హిందూదేశమునకువచ్చి హిందూశాస్త్రములను, భాష్యసహితమైన భగవద్గీతలును అభ్యశించి; వేదముయొక్క పూర్వోత్తరసాంప్రదాయములను గ్రహించి చెప్పినదేమనగా:—

"Hindu Vedam is ancient and unwritten knowledge and all that is best in the west has been barrowed from India." హిందూమతమున్ను, వేదమున్ను, ప్రాచీనమైన వనిన్ని, యంత్రశాస్త్రములు వగైరాపనులు హిందూవేద సహాయమువల్లనే నేర్చియున్నారని ఆమె చెప్పెను.

వేదములు గిరిరూపములుగా సృష్టికాలమందే ఉత్పత్తామెను అట్లు గిరిరూపములుగాఉన్న వేదములను బ్రహ్మ తాను మొదట నభ్యసించి, తానభ్యసించినదానిలో కొంతభాగమునుసూర్యునికుపదేశించెను ఆసూర్యుడు తానభ్యసించినదానిలో కొంతభాగమునుస్వాయంభువ మనువు, స్వారోచిషమనువు మొదలగు ౧౪ గురు మనువుల కుపదేశించెను. ఆమనువు లభ్యసించిన దానిలో కొంతభాగమును మహాఋషుల కుపదేశించిరి. ఆమహాఋషు లభ్యశించినదానిలో కొంచెముభాగము బ్రాహ్మణుల కుపదేశించిరి. ఆబ్రాహ్మణులు తక్కిన

ద్విజులకుపదేశించిరి. ఇపుడు భూమిమీదనున్న మనుష్యులకుపదేశించిన వేదము ఋగ్వేదము ౧౦౧ ఖండలు, యజుర్వేదము ౮౬ ప్రశ్నాలు, సామవేదము ౧౦౦౦ ఖండలు అయివున్నవి. అవి ఒకమనుష్యుడు సంపూర్ణముగా నేర్చుకొనవలె ననిన ౩౦ సంవత్సరముల కాలముపట్టును. ఒకప్పుడు భరద్వాజులవారు ముప్పది వేల సంవత్సరములు భూమిమీదనుండి వేదమునభ్యసించి, వేదముమూవత్తు నభ్యసించితినని గర్వించి, తనను పరీక్షింపుమని బ్రహ్మనద్దకు వెళ్ళినట్టు యజుర్వేదములో సంజ్ఞానం అనేపన్నములో మూడవ అష్టకం పరాయతంవల్ల తెలియవచ్చుచున్నది. అది యెట్లనిన.

శ్రు॥ భరద్వాజాయత్తే చతుర్ధమాయుర్ద్ద్యాం- కిమేనేన కుర్యాదితి బ్రహ్మచర్య మేవైనైన చరీయ నిజహోవాచ- తగుంహాత్రీంగిరిరూపానవిజ్ఞాతా నివదర్శ యాంచకార- తేషాగుం ఏకైకస్మాన్ముష్టినాదతే తగుంహోవాచ- భరద్వాజేత్యామంత్ర్య- వేదావాయేతే అనంతావై వేదాః॥

తా॥ భరద్వాజులవారు బ్రహ్మచర్య వ్రతము సలుపుచూ వేదమునభ్యసించి మూతీగ నభ్యసించితనని గర్వించి, బ్రహ్మయొద్దకు వెళ్ళి తనను పరీక్షించుమనికోరగా బ్రహ్మ యతని గర్వపరిహారము చేయదలచి వేదగిరులు మిమ్ములను పరీక్షించగలవని చెప్పి వేదగిరులయొద్దకు తీసుకునివెళ్ళి కనపర్చి యిందులో మీరు అభ్యసించినది యేమాత్రముండునని బ్రహ్మయడిగెను. అందుకు భరద్వాజులవారు లజ్జపడి తాను యీ ౩౦ వేలసంవత్సరము లభ్యసించినదియావత్తు యీ మూడుగిరులలోనివి మూడుపిడికెళ్ళుండునని చెప్పెను. భరద్వాజులవారు యీ వేదము యెప్పటికి పూర్తియగునని యడిగెను. అందుకుబ్రహ్మ "అనంతావై వేదాః" వేదములకు అంతములేదని చెప్పెను. బ్రహ్మ తనయొక్క ఆయుర్దాయ నిరూపణ చేయుచున్నాడు.

శ్లో॥ చతుర్యుగసహస్రాణి బ్రహ్మణాదినముచ్యతే॥

తా॥ నాలుగుయుగములు అనగా:—కృతయుగపరిమాణము 17,28,000 త్రేతాయుగ పరిమాణము 12,96,000 ద్వాపరయుగ పరిమాణము 8 64,000 కలియుగపరిమాణము 4,32,000 ఈనాలుగు యుగములుకలిసి మనుష్యమానమునకు 43,20,000 సంవత్సరములు గతించిన, దానికే మహాయుగమని పేరు. ఇట్టిమహాయు

గములు మనుష్య మానమునకు వెయ్యి గతించిన అది బ్రహ్మమానమునకు ఒక పగలయి యున్నది. ఇట్టి మహాయుగములు వెయ్యిగతించిన ఒకరాత్రి యగును. అట్టి అహోరాత్రులు 360 అయిన ఒకసంవత్సరము. అట్లు నూరు సంవత్సరములు గతించిన బ్రహ్మకుఆయుర్దాయము సరిపోయి తిరిగీ బ్రహ్మ విష్ణుయొక్క నాభికమలములోనుంచి ఉద్భవించి.

శృతి॥ సూర్యాచంద్రమ సౌధాతా యథాపూర్వ మకల్పయత్ దివించపృథివీంచాంతరిక్ష మథోరవః॥

తా॥ తిరిగీ పూర్వమువలె సూర్యుడు, చంద్రుడు, భూమి, అంతరిక్షము, వీటితో సృష్టి ప్రారంభించును.

దీనికే బ్రహ్మకల్పమనిపేరు. ఇట్లు బ్రహ్మకల్పము వఱకు తనయొక్క చతుర్ముఖములుతోను గిరిరూపముగానున్న వేదము అభ్యసించినను వేదమే మిగిలియుండును. తనయొక్క ఆయుర్దాయము సరిపోవునని బ్రహ్మ చెప్పెను. క్రిష్టియన్ వేదముగాని, మహమ్మదీయ వేదముగాని ఒకరోజులోపల ఒకమనిషి పూర్తిగా చదువగలడు. హిందూవేదము అట్లుగాదు. ఒకబ్రహ్మకల్పము చెప్పినను తరగదు. ఇట్టి అనంతమైన వేదములను నవీనముగా కల్పించినట్లు హూణదేశీయులు చెప్పుటయు నామాటలనే భారతీయులు బహు ఆసక్తితో వినుటయు చాలాహాశ్చర్యముగా నున్నది.

శ్లో॥ నాస్తి వేదాత్పరం శాస్త్రం నాస్తిమాతుఃపరోగురుః।
నాస్తిదానాత్పరంమిత్రం మిహలోకే పరత్రచ॥

తా॥ ఇహపర లోకములయందు పరమాత్మని తెలుసుకొనుటకు వేదముకంటె నధికమైన శాస్త్రమును, తల్లికంటె నధికమగు దైవమును, దానముకంటె నధికమగు మిత్రుడును లేరు.

వేదమనగా సత్యము. సత్యస్వరూపమైనదియే వేదము. వేదమందు యెక్కడనైనను అసత్యమనునది లేదు. అసత్యమున్నయెడలనది వేదముకాదు. అట్టి సత్యస్వరూపమయిన వేదమందు వర్ణచతుష్టయమును గురించి చెప్పినదేమనగా.

శ్రుతి॥ బ్రాహ్మణోస్య ముఖమాసీత్ బాహూ రాజన్యకృతః
వూరూతదస్య యద్వైశ్యః పద్భ్యాగుం శూద్రోయజాయత

తా॥ సృష్టి ప్రారంభమందు బ్రహ్మయొక్క ముఖమందు బ్రాహ్మణులు, బాహువులయందు రాజులు, వూరువులయందు వైశ్యులు, పాదములయందు శూద్రులు జన్మించిరి.

భగవద్గీత 4 వ అధ్యాయము. జ్ఞానయోగము.

శ్లో॥ చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః।
తస్యకర్తారమపిమాం విద్ధ్యకర్తార మవ్యయమ్॥ ౧౩॥

తా॥ గుణకర్మ విభాగమును బట్టి బ్రహ్మక్షత్రియాది వర్ణచతుష్టయమును ఆయావర్ణాశ్రమోచితకర్మకలను నేను నిర్మించి యున్నాడను. అని యవతారపురుషుడయిన భగవంతుడు అర్జునునకు ఉపదేశించెను.

పైశృతినిబట్టిన్ని భగవంతుడుఉపదేశించిన గీతశాస్త్రమును బట్టిన్నిచూడగా యీభరతఖండమందున్న చాతుర్వర్ణ్యములవారును సృష్టిప్రారంభమందే భగవంతునిచే సృజింపఁబడినట్లు స్పష్టపడుచున్నది. సృష్టిప్రారంభకాలము మహాసంకల్పమువలన తెలియవచ్చుచున్నది. బ్రహ్మకు పూర్వభాగము 50 సంవత్సరములు గతించినవి ద్వితీయభాగము 50 సంవత్సరములలో "ద్వితీయపరార్ధే- పంచాశదాదిమవర్షే- ప్రథమమాసే- ప్రథమపక్షే- ప్రథమేహని త్రయోదశఘటికాయాం- ప్రథమ ప్రాణాయామ కాలే- పార్థివకల్పే- కూర్మకల్పే- వరాహకల్పే- శ్వేతవరాహకల్పే- వైవస్వత మన్వంతరే- కలియుగే- ప్రథమపాదే" అని సంల్పములో చెప్పుచుందురు. బ్రహ్మకు ద్వితీయభాగము 50 సంవత్సరములలో మొదటిసంవత్సరం చైత్రమాసము, శుక్లపక్షము, మొదటిదినము పాడ్యమిలో 13 ఘడియలు వేళమైయున్నది.

శ్లో॥ చతుర్యుగసహస్రాణి బ్రహ్మణాదివముచ్యతే॥ అను న్యాయముచొప్పునబ్రహ్మకు 13 ఘడియలుకాలము అయివుండగాఅది

మనుష్యమానమునకు 2590,00,00,000 కోట్లసంవత్సరములు ఇప్పటికి గతించినవి. బ్రహ్మకు గతించిన 50 సంవత్సరములుపయి లెఖ్ఖవరుసనుచూడగా మనుష్యమానమునకు 15,95,200,00,00,000 పదిహేనులక్షల తొంబదియైదువేల రెండువందల కోట్ల సంవత్సరములు గతించియున్నవి. ఈబ్రహ్మకల్పములో సృష్టి ఆరంభమై యిప్పటికి యిన్నికోట్ల సంవత్సరములు మనుష్యమానమునకు గతించినవి.

పదిహేనులక్షల తొంబదియైదువేల రెండువందలకోట్ల సంవత్సరములక్రిందట యీభరతఖండమందు భగవంతునిచే సృజింపబడి నివసించియున్న హిందూమతస్థులును, ఇంద్రఖండ మనగా (Burma, China, Japan) వీట్లయందు నివసించియున్న బౌద్ధమతస్థులును, మ్లేచ్ఛఖండమనగా (Arabia, Pershia, Afghanistan, Belochistan' Turkey) వీట్లయందు నివసించియున్న మ్లేచ్ఛమతస్థులును, హూణఖండ మనగా (America, Europe) వీట్లయందు నివసించియున్న హూణులును. మూడువేల సంవత్సరముల క్రిందట మ్లేచ్ఛఖండమందు యేకగ్రీవముగా కలిసి యుండిరని (క్రిష్టియన్ లిటరేచర్ సొసైటి) వారు చెప్పిన మాట యెంత అసందర్భముగా నున్నదో యోచించవలెను. ఈకలియుగాంతమందు ముందు జన్మించబోయే గోడ్రాలియొక్క పుత్రుడుగతించిన ద్వాపరయుగాంతమందుఉన్న పాండవులతో కలిసి యుద్ధముచేసెను. అనేమాట ఎంత అసందర్భముగానున్నదో నిదియును నంత అసందర్భముగానే యున్నది. క్రిష్టియన్ లిటరేచరు సొసైటీ (Christian Literature Society) వారు చెప్పిన మాటలన్నియును యింత అప్రమాణములుగా నుండునని భారతీయులు యోచించవలెను. ఈభరతఖండమునకు వేదమేమహాగొప్ప ధనమని మహాఋషులున్ను, భూమియందున్న అన్నిఖండముల వారున్ను అంగీకరించి యుండగా యీభరతఖండ ధనమైయున్న వేదమును భారతీయులు అభ్యసించకపోవుటయేగాక నైరస్యముగా జూచుట న్యాయముకాదు.

— ద్విజానాం కర్మనిర్ణయః —

ఈభరతఖండము కర్మభూమి. ఈభరతఖండమందు జన్మించుట చాలా కష్టము. ఈభరతఖండమందు భగవంతునిచే సృజింప బడిన చాతుర్వర్ణ్యములలో బ్రాహ్మక్షత్రియవైశ్యులు ద్విజులైయున్నారు. ఈద్విజత్వము కర్మలవల్లనే గలుగుచున్నది. బ్రాహ్మక్షత్రియవైశ్యులకు అనగా ద్విజులకు షోడశ అనగా 16 కర్మలు. శృతిస్మృతులయందు విధించబడియున్నవి. అవియేవనగా;— 1. గర్భాదానము, 2. పుంసవనము, 3. శీమంతము, 4. జాతకర్మము, 5 నామకరణము 6 అన్నప్రాశనము, 7. చౌలము, 8. ఉపనయనము, 9. ప్రాజాపత్యము, 10. సౌమ్యవ్రితము, 11. ఆగ్నేయవ్రితము, 12. వైశ్వదేవవ్రితము, 13. గోదానము, 14. స్నాతకము, 15. వివాహము, 16. పితృమేధము, అంత్యకర్మ. ఇందులో మొదటి 15 శుభకర్మలు 16 వది అంత్యకర్మ. ఈకర్మలు ద్విజులు అనగా బ్రాహ్మక్షత్రియవైశ్యులు నరుదుగా నాచరించుచున్నను యీకలి ప్రాబల్యంబున నాయాకర్మలనుచిత కాలములయందు జరుప నసమర్థులై భిన్నకాలములయందు జరుపుకొనుచున్నారు. ఇందులో (9,10,11,12,13) కర్మలను యీ కలియుగమందు కేవలము నాచరించుటయే లేదు. ద్విజత్వము పైకర్మలచేతనే కలుగుచున్నది అవిలేనిచో మానవులందరు "జన్మనాజాయతేశూద్రః కర్మణాజాయతేద్విజః॥" యిత్యాది ప్రమాణములచేత శూద్రులుగా నెంచబడుచున్నారు.

ప్రతికర్మయును నేదోఒకవిధమైన ఫలితమును, సుకృతమును నిచ్చుచున్నవని శృతిస్మృతులు చెప్పుచున్నవి.

మనుధర్మస్మృతి ద్వితీయాధ్యాయము.

శ్లో॥ గార్భైర్హోమైర్జాతకర్మ చౌళమౌంజీనిబంధనైః॥
వైజికం గార్భికంచైనో ద్విజానామపమృజ్యతే॥ ౨౭॥

తా॥ గర్భాదాన మంత్రముచేతను, సీమంతహోమముచేతను, జాతకర్మము,

నామకరణము, అన్నప్రాశనము, చౌలము, ఉపనయనము, వీనిచేత ద్విజులకు సంభోగముచేయకూడని దినమందు సంభోగము చేసినందువలన తానుత్పత్తియైన దోషమును మాతృగర్భమందు వసించినదోషమును నిగ్రహింపబడుచున్నవి.

ఈద్విజత్వము ముఖ్యముగా ఉపనయన కర్మవల్లనే కలుగుచున్నది. అందువలన జన్మతోగలిగిన శూద్రత్వమువదలి సంకల్పము చేయుటకును సమస్తకర్మలుఆచరించుటకును అధికారముకలిగియున్నది. అనుపనీతుడు యేకర్మ జేయుటకును అర్హతలేదు. ద్విజుడనగా రెండవజన్మను పొందినవాడని యర్థము. రెండవజన్మ యెట్లు వచ్చినదనగా, గాయత్రీ వేదమునకు మాత. అట్టి వేదమాతయగు గాయత్రి ఉపనయనకాలమందు ద్విజులకు వుపదేశించబడును. ఉపనయనసిద్ధికావడమే ద్విజత్వమును పొందుచున్నాడు. మొదటి జన్మ తనతల్లివలన, రెండవజన్మ గాయత్రీమాతవలన కలిగినదని యర్థము. తన తల్లిగర్భమున జన్మించుటవలన గలిగిన శూద్రత్వమును విడచి గాయత్రీదేవత (మాత) గర్భంబున జనించుటచేత గొప్పదగుద్విజత్వమును పొందియున్నాడు.

అందువలన ద్విజులకు ప్రధానకర్మ ఉపనయనమైయున్నది. ఇట్టి ప్రధానకర్మమైన ఉపనయనముమంత్రవతుగా పగలుఅగ్నిహోత్రము వుంచి ఉపనయనము జరిగించి సూర్యుడు గర్భస్తుడు కాకపూర్వము అగ్నిహోత్రము యెదుట "ఓం,యిత్యేకాక్షరంబ్రహ్మ" అనుబ్రహ్మోపదేశమును, గాయత్రీఉపదేశమును, చేయవలసి యుండెను. అట్లుజేసినయెడల ఉపనయనసిద్ధియై శూద్రత్వమును వదలి ద్విజత్వముప్రాప్తించును. ద్విజుడు అనగా అర్థము పైనివివరించి యుంటిని. ఇది శాస్త్రవిధియైయున్నది. ఇట్లుశాస్త్రవిధిని జరిగించుటకు బదులుగా సూర్యుడు గర్భస్తుడైన పిమ్మటను కొందరు వైశ్యులు అమంత్రవతుగా అగ్నిహోత్రములేకుండా తమపిల్లలకు ఉపనయనము జరిగించుచు తత్కాలమున కొందరు "ఓం" అను ప్రణవమును, మరికొందరు గాయత్రీమంత్రమును ఉపదేశించుచున్నారు. ఇట్టి మహామంత్ర

ములు రాత్రిభాగమందు ఉపదేశించవచ్చునని యే శాస్త్రములున్ను అంగీకరించలేదు. అట్లుఉపదేసించబడినమంత్రములు నిరర్థకములై యున్నవి. అందువలన ఉపనయనకర్మ జరిగినను ఉపనయనసిద్ధి కాలేదు. అందువలన "కర్మణాజాయతే ద్విజః" అను న్యాయము పట్టియుండదు. కనుక ఆర్యవైశ్యులారా శాస్త్రవిధిని ఉపనయనము జరిగించుకోవలెననిశ్రుతిస్మృతులందువిధించియుండఁగాఇట్టి అశాస్త్రీయముగా ఉపనయనము జరిగించే పద్ధతి మీకెవరుఉపదేశించిరి? ఇప్పుడుఅనుసరించియున్నపద్ధతి వేదోక్తమునకు తప్పియున్నది. ఒకప్పుడు పురాణోక్తముగా చేయఁదలచినను అగ్నిప్రతిష్ఠజేసి ఆ మహామంత్రములు పగటివేళనే ఉపదేశము కావలసియున్నది. ఆలాగునయినను జేయలేదు. వైశ్యులు వేదోక్తముగా అన్నికర్మలను జేయవలసినదని శ్రుతిస్మృతులు చెప్పియున్నవి. వాటిననుసరించి ఆచరించియున్నట్లు పురాణములు ఘోషించుచున్నవి. వాటిలో కొన్నిటిని మాత్రమే యిక్కడ నుదహరించుచున్నాడను.

వైశ్యానాం ఉపనయన నిర్ణయః

శ్రుతి॥ గర్భాష్టమేషు బ్రాహ్మణ ముపనయేత్ - గర్భైకాదశేషు రాజన్యం- గర్భద్వాదశేషు వైశ్యమ్ - వసంతే బ్రాహ్మణముపనయీత- గ్రీష్మేరాజన్యం- శరది వైశ్యం॥

తా॥ బ్రాహ్మణునకు గర్భాష్టమునందును, క్షత్రియునకు పదునొకండవ యేటను, వైశ్యునకు పండ్రెండవయేటను ఉపనయనము చేయవలసినది. వసంతకాలమందు బ్రాహ్మణుడును, గ్రీష్మఋతువునందు క్షత్రియుడును, శరదృతువునందు వైశ్యుడును ఉపనయనమును జరిగించుకొనవలసినది.

ఉపనయనాతీత కాలనిర్ణయః

శ్రుతి॥ అష్టమేవర్షే బ్రాహ్మణ ముపనయేత్ - తస్యా షోడశాదనతీత కాలః- ఏకాదశే క్షత్రియమ్- తస్యా ద్వావింశాత్ - ద్వాదశే వైశ్యమ్- తస్యా చతుర్వింశత్ ॥

తా॥ బ్రాహ్మణునకు యెనిమిదవ యేటను ఉపనమనము చేయుట యుక్తము. అట్లు కానియెడల పదునారు సంవత్సరములలో నెప్పుడయినను చేయవచ్చును. క్షత్రియునకు పదునొకండవయేటను చేయవలెను. అట్లు తప్పినయెడల నిరువదిరెండుసంవత్సరములలో నెప్పుడయినను చేయవచ్చును. వైశ్యునకు పండ్రెండవ యేటను చేయవలెను. అట్లుతప్పినచో నిరువదినాలుగు సంవత్సరములలో నెప్పుడయినను చేయవచ్చును.

దండ విషయః

శ్రుతి॥ పాలాశదండో బ్రాహ్మణస్య- ఔదుంబరః క్షత్రియస్య బైల్వో వైశ్యస్య- కేశవసమ్మితో బ్రాహ్మణస్య- అలాటసమితః క్షత్రియస్య- ప్రాణసమ్మితో వైశ్యస్య॥

తా॥ బ్రాహ్మణుడు మోదుగకఱ్ఱను, క్షత్రియుడు మేడికఱ్ఱను, వైశ్యుడు మారేడుకఱ్ఱను దండముగా ధరించవలయును. ఆదండము బ్రాహ్మణునకు శిఖరము వరకును, క్షత్రియునకు లలాటమువరకును, వైశ్యునకు హృదయము వరకును పరిమితి గలిగి యుండవలసినది.

వస్త్ర విషయః

శ్రుతి॥ కాషాయాం బ్రాహ్మణస్య- మాంజిష్టం రాజన్యస్య- హారిద్రం వైశ్యస్య- హారిణమైణేయంవా కృష్ణం బ్రాహ్మణస్య- రౌరవం రాజన్యస్య- బస్తాజినం వైశ్యస్య॥

తా॥ బ్రాహ్మణుడు కాషాయవస్త్రమును, క్షత్రియుడు చిరువేరు రంగుగల వస్త్రమును, వైశ్యుడు పసుపురంగుగల వస్త్రమును ధరించవలయును. బ్రాహ్మణుడు హరిణ కృష్ణమృగములలో నేచర్మమునయినను, క్షత్రియుడు దుప్పి చర్మమును, వైశ్యుడు మేకచర్మమును కృష్ణాజినముగా ధరించవలయును.

భిక్ష నిర్ణయః

శ్రుతి॥ భవత్పూర్వయా బ్రాహ్మణోభిక్షేత- భవన్మధ్యయా రాజన్యః- భవదంత్యయా వైశ్యః॥

తా॥ బ్రాహ్మణుడు భవతిభిక్షాన్ దేహీ యనియును, క్షత్రియుడు భిక్షాన్ భవతి దేహీ యనియును, వైశ్యుడు భిక్షాన్ దేహీ భవతి యనియును ఉపనయనకాలమందు మొదట భిక్షనే అడుగవలెను.

వైశ్యానాం యజ్ఞార్హ విషయః

శృతి॥ తన్న సర్వ ఇవాభి ప్రపద్యేత బ్రాహ్మణో వైవ రాజన్యోవా వైశ్యోవా తేహియజ్ఞియాః॥

తా॥ ప్రతివారును యజ్ఞము చేయగూడదు. అయితే ద్విజులయిన బ్రహ్మక్షత్రియవైశ్యులు మాత్రమే చేయవచ్చును.

శృతి॥ సర్వం తేజః సామరూప్యగుం హశశ్వత్ - సర్వగుం హేదం- బ్రహ్మణా హైవసృష్టమ్- ఋగ్భ్యోజాతం వైశ్యం వర్ణమాహుః- యజుర్వేదం క్షత్రియస్యాహుర్యోనిమ్- బ్రాహ్మణానాం ప్రసూతిః- పూర్వేపూర్వేభ్యో వచఏతదూచుః॥

తా॥ ఋగ్వేదమువలన వైశ్యులున్ను, యజుర్వేదమువలన క్షత్రియులున్ను, సామవేదమువలన బ్రాహ్మణులును జన్మించిరి.

శృతి॥ సమాగంసమశ్నీయా న్నస్త్రియమ్ పేయూనోప పర్యాసీత- ఋగుప్సే తాన్నృతాత్ - పయోబ్రాహ్మణస్యవ్రతం- యవాగూరాజన్య స్యామిక్షా వైశ్యస్య అధోసౌమ్యేప్యధ్వర ఏతద్వ్రతం బ్రూయాత్॥

తా॥ యజ్ఞకాలమందు బ్రాహ్మణునకు పయస్సున్ను, క్షత్రియునకు యవాగులున్ను, వైశ్యునకు మీగడపెరుగున్ను వారలకు విధ్యుక్త భోజ్య ద్రవ్యములయియున్నవి.

తైత్తరీయ బ్రాహ్మణమందు

శృతి॥ మనోస్త్వా గ్రామణ్యో వ్రతపతే వ్రతేనాదధామీతి వైశ్యస్య వశీయాన్ భవతి॥

ఆపస్తంభసూత్రము.

ఓం॥ యజ్ఞం వ్యాఖ్యాస్యామః సత్రియాణాం వర్ణానాం- బ్రాహ్మణ రాజన్యయో ర్వైశ్యస్యచ- సత్రిభిర్వేదై ర్విధీయ్యతే॥

తా॥ బ్రహ్మక్షత్రియవైశ్యులకు మూడువర్ణములవారికి మూడు వేదములచేతను యజ్ఞము విధించబడినది.

{ వైశ్యులకు వేదోక్తకర్మలనుగురించి స్మృతులయందు గల ప్రమాణములు. }

మనుధర్మస్మృతి, ప్రథమాధ్యాయము.

శ్లో॥ అధ్యాపనం చాధ్యయనం- యజనం యాజనంతథా।
దానం ప్రతిగ్రహం చైవ - బ్రాహ్మణా నామ కల్పయత్॥ 88
శ్లో॥ పశూనాంరక్షణం దాన - మిద్యాధ్యయన మేవచ।
వణిక్పథం కుసీదంచ - వైశ్యస్య కృషిమేవచ॥ 90

తా॥ బ్రాహ్మణునకు చదివించుట, చదువుట, యజ్ఞము చేయుట, చేయించుట, దానమిచ్చుట, పుచ్చుకొనుట అనియెడు షట్కర్మలు విధించెను. వైశ్యునకు పశుసంరక్షణ, దానమిచ్చుట, యజ్ఞము చేయుట, వేదాధ్యయనము చేయుట, వ్యాపారము చేయుట, వడ్డీతీయుట, సేద్యము చేయుట ఈ ఆరును విధిడిచబడెను.

మనుధర్మస్మృతి- ద్వితీయాధ్యాయము.

శ్లో॥ గర్భాష్టమేబ్దే కుర్వీత - బ్రాహ్మణస్యోపనాయనమ్।
గర్భాదేకాదశే వ్రాజ్ఞో - గర్భాత్తు ద్వాదశే విశః॥36

తా॥ బ్రాహ్మణునకు గర్భస్థుడయినది మొదలు యెనిమిదవ సంవత్సరమందును క్షత్రియునకు గర్భస్థుడయినది మొదలు పదునొకండవయేటను, వైశ్యునకు గర్భస్థుడయినది మొదలు పండ్రెండవయేటను, ఉపనయనము చేయవలయును.

శ్లో॥ ఆషోడశాత్ బ్రాహ్మణస్య - సావిత్రీ నాతివర్తతే।
ఆద్వావింశాత్ క్షత్రబంధో - రాచతుర్వింశతేర్విశః॥38

తా॥ మరియొకపక్షాంతమున బ్రాహ్మణునకు పదునారవ సంవత్సరము వరకున్ను, క్షత్రియునకు ఇరువదిరెండవ సంవత్సరమువరకున్ను, వైశ్యునకు ఇరువదినాలుగవ సంవత్సరమువరకున్ను ఉపనయనకాలము గలదు.

శ్లో॥ బ్రహ్మవర్చస కామస్య - కార్యంవిప్రస్య పంచమే।
రాజ్ఞో బలార్థినః షష్ఠే - వైశ్యస్యేహార్థినోఽష్టమే॥37

తా॥ బ్రహ్మతేజస్సు నపేక్షించిన బ్రాహ్మణునకు ఐదవ సంవత్సరమందును, బలమును పేక్షించిన రాజునకు ఆరవ సంవత్సరమందును, ద్రవ్యమును పేక్షించిన వైశ్యునకు యెనిమిదవ సంవత్సరమందును ఉపనయనము చేయవలసినది.

శ్లో॥ అతఊర్ధ్వం త్రయోప్యేతే - యథాకాల మసంస్కృతాః।
సావిత్రీ పతితావ్రాత్యా - భవంత్యార్య విగర్హితాః॥39

తా॥ చయినిజెప్పిన కాలమునుమించెనేని ద్విజులు అసంస్కృతులగుటయే గాక సావిత్రీపతితులై వ్రాత్యులగుదురు.

శ్లో॥ నైతైరపూతైర్విధివ - దాపద్యపిహికర్హిచిత్।
బ్రాహ్మాన్ యౌనాంశ్చసంబంధా-న్నచరేద్బ్రాహ్మణస్సహ॥40

తా॥ అట్లు అపరిశుద్ధులయినవారికి వేదముబోధింపరాదు. ఆపత్కాలములో నుగూడ వారితో గన్యాదానాది సంబంధము చేయకూడదు.

శ్లో॥ కార్పాస ముపవీతంస్యా - ద్విప్రస్యోర్ధ్వవృతంత్రివృత్।
శణసూత్రమయం రాజ్ఞో - వైశ్యస్యావికసౌత్రికమ్॥44

తా॥ బ్రాహ్మణునకు కార్పాసమును, క్షత్రియునకు మార్వీజమున్ను, వైశ్యునకు మేకచర్మముతో జేయబడిన శిరణమున్ను, ఉపవీతముగా జెప్పబడినవి.

శ్లో॥ బ్రాహ్మణోబైల్వపాలాశౌ - క్షత్రియోవాటఖాదిరౌ।
పైలవౌదుంబరౌ వైశ్యో - దండానర్హంతి ధర్మతః॥45

తా॥ బ్రాహ్మణునకు బిల్వము, పలాశము, క్షత్రియునకు వటము, చండ్రు, వైశ్యునకు జువ్వి, మేడి, యివి దండములుగా విధించబడినవి. వీటిలో యిష్టమయిన ఒక్కటినే ధరించవచ్చును.

మనుస్మృతి, దశమోధ్యాయః

శ్లో॥ వేదాభ్యాసో బ్రాహ్మణస్య - క్షత్రియస్యచ రక్షణం।
వార్తాకర్మైవ వైశ్యస్య - విశిష్టాని స్వకర్మసు॥ 80

తా॥ బ్రాహ్మణునకు అధ్యయనము, క్షత్రియునకు పాలనము, వైశ్యునకు వ్యాపారము, సద్వృత్తులుగా చెప్పంబడినవి.

మనుస్మృతి, ఏకాదశోధ్యాయః

శ్లో॥ క్షత్రియో బాహువీర్యేణ - తరేదాపదమాత్మనః।
ధనేన వైశ్యశూద్రౌతు - జపహోమైర్ద్విజోత్తమః॥ 234

తా॥ ఆపదతటస్థించినపుడు బ్రాహ్మణుడు తపస్సుచేతను, క్షత్రియుడు పరాక్రమముచేతను, వైశ్యుడు ద్రవ్యసహాయముచేతను, శూద్రుడు సేవచేతను నివృత్తిచేసుకోవలెను.

శ్లో॥ బ్రాహ్మణస్య తపోజ్ఞానం - తపఃక్షత్రస్య రక్షణమ్।
వైశ్యస్యతు తపోవార్తా - తపశ్శూద్రస్య సేవనమ్॥235

తా॥ బ్రాహ్మణునకు జ్ఞానమేతపస్సు, క్షత్రియునకు పాలనమే తపస్సు, వైశ్యునకు గోసంరక్షణయే తపస్సు, శూద్రునకు సేవయేతపస్సు.

ఇతి పులస్త్య స్మృతిః

శ్లో॥ వేదేతు విధితోధర్మ - స్స్మృతౌతాద్వశ ఏవచ।
అనువాక శ్శ్రుతిస్సూక్తః - కార్యాద్ధిమితి మానవాః॥26

తా॥ వేదమందు యేధర్మము తెలుసుకొనబడునో అవియే స్మృతులయందును తెలుసుకొనబడును. వాటికే అనువాకములనియు, శృతులనియు, సూక్తములనియు నామంబులుంచిరి.

ఇతి మనుస్మృతి- ద్వితీయాధ్యాయః

శ్లో॥ యః కశ్చిత్కస్యచి ద్ధర్మో - మనునా పరికీర్తితః।
ససర్వోభిహితో వేదే - సర్వజ్ఞానమయోహిసః॥ 7

శ్లో॥ శ్రుతిస్మృత్యుదితంధర్మ - మనుతిష్ఠంహి మానవః।
ఇహకీర్తి మవాప్నోతి - ప్రేత్యచానుత్తమం సుఖం॥9

తా॥ సకలవేదార్థములను సంపూర్ణముగా తెలిసిన మనుప్రజాపతి యేవర్ణస్థులకు ఏధర్మము విధింపబడెనో అదియంతయు వేదమునందు జెప్పబడియున్నది. శృతియందును స్మృతియందును చెప్పంబడినధర్మములను అనుష్టించువారు ఇహమందుకీర్తిని, పరమందు నసమానస్వర్గానందమును బొందుచున్నారు.

ఇతి యాజ్ఞవల్క్యస్మృతౌ (ఆచారకాండే)

శ్లో॥ యజ్ఞానాం తపసాచైవ - శుభానాం చైవకర్మణాం।

వేదఏవ ద్విజాతీనాం - నిశ్శ్రేయస కరఃపరః॥

తా॥ శ్రౌతస్మార్తకర్మ దేహశోధక మంగళకరమయిన ఉపనయనకర్మ జ్ఞానమును కలుగజేయునది గనుక బ్రహ్మక్షత్రియవైశ్యులకు ఉపనయనమే మిక్కిలి శ్రేయమును మోక్షమును నిచ్చుచున్నది.

ఇతి హారీతస్మృతౌ (ద్వితీయోధ్యాయః)

శ్లో॥ యజ్ఞాధ్యయన దానాని - కుర్యాన్నిత్యమతన్ద్రియః।
పితృకార్యపరశ్చైవ - నరసింహార్చనాపరః॥

శ్లో॥ ఏతద్వైశ్యస్య ధర్మోయం - స్వధర్మమనుతిష్ఠతి।
ఏతదాచరతే యోహి - సస్వర్గీనాత్ర సంశయః॥

తా॥ ఏవైశ్యుడు దేవపూజాపరుడయి పితృకార్యములయందు ఆసక్తిగలవాడై యుండి అధ్యయనము, యజ్ఞము, దానమును చేయుచుండవలెను. ఇవి వైశ్యధర్మములు. ఎవరు యీస్వధర్మములను అనుష్ఠించియుండెనో అతడు అసమానమయిన స్వర్గమును బొందుచున్నాడు. ఈవిషయమందు సందేహములేదు.

ఇతి శ్రీశంఖస్మృతౌ.

శ్లో॥ దానమధ్యయనం చైవ - యజనంచ యథావిధి।
క్షత్రియస్యచ వైశ్యస్య - కర్మేదం పరికీర్తితం॥

తా॥ యథావిధిగా దానమిచ్చుట, వేదాధ్యయనము చేయుట, యాగముచేయుట నివి క్షత్రియవైశ్యులకు స్వకర్మముగ జెప్పంబడినది.

ఇతి వైద్యనాథ దీక్షితీయే.

శ్లో॥ ధర్మశాస్త్ర మధీయానో - బ్రాహ్మణః క్షత్రియోథవిట్।
పునాతిహిపితౄన్సర్వాన్ - సప్తసప్తానరాంస్తథా॥

తా॥ బ్రహ్మక్షత్రియవైశ్యులు ధర్మశాస్త్రమును, అధ్యయనమును పఠించినయెడల తమపూర్వీకులయినట్టి ఏడుగురు పితృదేవతలను తరింపజేయుచున్నారు.

ఇతి బృహత్పారాశరీయే.

శ్లో॥ యజధ్వమితివైశ్యా - శ్శ్రుతిర్వాజ సనేయకీ।
యత్రిధా కారకంకుర్యా - త్ఘనఇత్యర్థ ఏనిందివి॥

తా॥ ఓవైశ్యులారా! ఆకాశమందు మేఘము గర్జించుచందమున మీరుయాగములు చేయుడీ అని వాజసనేయశ్రుతి ఘోషిల్లుచున్నది.

ఇతి యాజ్ఞవల్క్యస్మృతౌ.

శ్లో॥ బ్రహ్మక్షత్రియవిట్ఛూద్రాః వర్ణాస్త్వాద్యాస్త్రయోద్విజాః
నిషేకాద్యాశ్శ్మశానాంతా స్తేషాంవైమంత్రతః క్రియాః॥

శ్లో॥ ఏవమేనశ్శమంయాతి - బీజగర్భ సముద్భవమ్।
తూష్ణీమేతాః క్రియాస్స్త్రీణాం - వివాహస్తు సమంత్రకః॥

తా॥ బ్రహ్మక్షత్రియవైశ్యశూద్రులను నాలుగువర్ణములలో మొదటజెప్పబడిన మూడువర్ణములవారు ద్విజులు. వారికి గర్భాదానము మొదలు స్మశానపర్యంతము సమంత్రకముగ కర్మలు చేయవలసినది. ఈరీతిగ చేయబడిన గర్భాదానాది కర్మలచేతను, శుక్లశోణితసంబంధమయిన పాపము పరిహారమగుచున్నది. స్త్రీలకు ఈపయినిజెప్పిన క్రియలు అమంత్రముగ జేయవలయును. వివాహము సమంత్రముగ చేయవలయును.

ఇతి గౌతమధర్మశాస్త్రే.

శ్లో॥ గావోయజ్ఞార్థముత్పన్నా - దక్షిణార్థంతథైవచ।
సువర్ణంరజితంభార్యా - పాత్రసంస్కారణాయచ॥

శ్లో॥ దర్భాస్సృష్టాస్తువిధినా - రక్షసాం రక్షణాయచ।
యజనార్థంద్విజాస్సృష్టా - తారకాభువి దైవతాః।
క్షత్రియా రక్షణార్థంతు - వైశ్యావార్తానిమిత్తతః॥

శ్లో॥ శుశ్రూషార్థం - త్రయాణాంతు।
శూద్రాస్సృష్టా స్వయంభువా॥

తా॥ యజ్ఞార్థము గోవులు, దక్షిణకొరకు బంగారము, వెండియు, పాత్రసంస్కారముకొరకు భార్యయు, రాక్షసులకొరకు దర్భలు, యజ్ఞముకొరకు బ్రహ్మక్షత్రియవైశ్యులును బ్రహ్మచే సృజింపబడెను. ఎట్లనగ తరింపజేయుటకు బ్రాహ్మణులను (భూదేవతలు), లోకరక్షణకొరకు రాజన్యులను, వాణిజ్యముకొరకు వైశ్యులను, నీమూడువర్ణములకు శుశ్రూషచేయుటకొరకు శూద్రులను సృజించెను.

వైశ్యులు వేదోక్తకర్మలుచేయుటనుగురించి.

పైనిజెప్పిన మనుస్మృతి ప్రమాణములు ప్రకారమే విజ్ఞానేశ్వరమందును, యాజ్ఞవల్క్య స్మృతియందును, హారితస్మృతియందును వాశిష్టధర్మశాస్త్రమందును, శ్రీశంఖస్మృతియందును, బృహత్పార

శరీయమందును, గౌతమ సంహితయందును, దేవలస్మృతి, పౌలస్త్య స్మృతి, వీట్లయందు పయిని జెప్పబడిన ప్రమాణములనే చెప్పుచున్నందున అవి పునః వ్రాయలేదు. శ్రుతులు అనగా వేదములు. స్మృతులనగా ధర్మశాస్త్రములు. శ్రుతియందు ఉన్నధర్మములు అందరికి తెలియుటకుగాను స్మృతులు అను పేరుతో వ్రాయడమైనది. కావున శ్రుతిస్మృతులనగ ఒక్కటే అయిఉన్నవి. శ్రుతి॥ శ్రుతిస్మృతి మమైవాజ్ఞా॥ అని భగవంతుడు చెప్పెను. వైశ్యులువిధిగా వేదాధ్యయనము, యజ్ఞము, ఉపనయనము, చేయవలయునని పయిశ్రుతి స్మృతులయందు విధించబడి యున్నదిగాని అవి చేయకూడదని యెక్కడనయినా విధించియుండలేదు.

{ వైశ్యులు వేదోక్తకర్మలు చేయుటనుగురించి
పురాణములయందు గల ప్రమాణములు. }

కూర్మపురాణే, ద్వితీయోధ్యాయః

శ్లో॥ దానమధ్యయనం యజ్ఞో - ధర్మః క్షత్రియ వైశ్యయోః।
దండోయుద్ధంక్షత్రియస్య - కృషిర్వైశ్యస్య శస్యతే॥

తా॥ క్షత్రియవైశ్యులకు యజ్ఞముచేయుట, వేదాధ్యయనముచేయుట, దానమిచ్చుట, అందుక్షత్రియులకు ప్రజాదండనాదులు, వైశ్యులకు కృషి వాణిజ్యాదులు ముఖ్య నియతంబులయి యుండెను.

వరాహపురాణే

శ్లో॥ స్వాధ్యాయం యజనందానం - కుసీదంపశుపాలనమ్।
గోరక్షాంకృషి వాణిజ్యం - కుర్యాద్వైశ్యో యథావిధి॥

తా॥ వేదాధ్యయనముచేయుట, యజ్ఞముచేయుట, దానమిచ్చుట, గోసంరక్షణ, సేద్యముచేయుట, వడ్డీతీయుట, వర్తకముచేయుట, యివివైశ్యునకు ముఖ్యవృత్తులయియుండెను.

మార్కండేయపురాణె

శ్లో॥ దానమధ్యయనం యజ్ఞో - వైశ్యస్యాపిత్రిధైవసా।
వాణిజ్యం పాశుపాల్యంచ - కృషిశ్చైవాస్యజీవికా॥

తా॥ వైశ్యులు దానాధ్యయనయజ్ఞంబులు చేయుచు, కృషివాణిజ్యాదులచే జీవింపవచ్చును.

శ్రీవిష్ణుపురాణె

శ్లో॥ పాశుపాల్యంచ వాణిజ్యం - కృషించ మనుజేశ్వర।
వైశ్యాయజీవికాంబ్రహ్మా - దదౌలోకపితామహః॥

శ్లో॥ తస్యాప్యధ్యయనం యజ్ఞో - దానంధర్మాశ్చ శస్యతే।
నిత్యనైమిత్తికాదీనా - మనుష్ఠానంచ కర్మణామ్॥

తా॥ లోకపితామహుడగు బ్రహ్మ వైశ్యునకుజీవనవృత్తులుగ గోరక్షణయును, వర్తకమును కృషియునిచ్చెను. మరియు యజ్ఞము, అధ్యయనము, దానము నిత్యనైమిత్తికాది కర్మలనుచేయుమని ఆజ్ఞయిచ్చెను.

శ్రీఅగ్నిపురాణె

శ్లో॥ ప్రతిగ్రహంచాధ్యయనం - విప్రకర్మాణి నిర్దిశేత్।
దానమధ్యయనం చైవ - యజనంచ యథావిధి॥

శ్లో॥ క్షత్రియస్యసవైశ్యస్య - కర్మేదం పరికీర్తితం।
క్షత్రియస్య విశేషేణ - పాలనం దుష్టనిగ్రహః।
కృషిగోరక్ష వాణిజ్యం - వైశ్యస్య పరికీర్తితం॥

తా॥ యజన యాజనాధ్యయనాధ్యాపక ప్రతిగ్రహములు బ్రాహ్మణులకును, యజనాధ్యయనదానములు క్షత్రియవైశ్యులకును విధించబడినవి. క్షత్రియునకు పరిపాలన దుష్టనిగ్రహము, వైశ్యునకు కృషిగోరక్షణ వర్తకములును విశేష ధర్మములుగా జెప్పబడినవి.

పద్మపురాణే

శ్లో॥ విశత్యాశు పశుభ్యశ్చ - కృష్యాదాన రుచిశ్శుచిః।
వేదాధ్యయన సంపన్న - స్సవైశ్య ఇతిసంజ్ఞికః॥

శ్లో॥ వైశ్యస్యచ ప్రవక్ష్యామి - యోధర్మో వేదసమ్మతః।
దానమధ్యయనం శౌచం - యజ్ఞస్యధనసంచయః॥

తా॥ పశుసంరక్షణ, కృషివాణిజ్య వేదాధ్యయనములు, వీనిచేత వైశ్యుడను సంజ్ఞవచ్చినది. ఇంక దానము, శాంతి, పరిశుద్ధము యివి అన్నియు యెవనియందు వుండునో అతడేవైశ్యుడు. వైశ్యునకు వేదసమ్మతమయిన దానాధ్యయనయజ్ఞార్థము ద్రవ్యసంపాదనము చెప్పబడినది.

శ్రీకన్యకాపురాణే, చతుర్థోధ్యాయః

రాజునివసించు పట్టణవలిన.

విష్ణువర్ధనుడు నివసించు రాజమహేంద్రపట్టణము యీాదిగునవి చే ప్పబట్టవారిచే పరిపాలించుచుండెను. బ్రహ్మసములైనట్టి బ్రాహ్మణులచేతను, కుమారస్వామినంటి పరాక్రమముగల రాజులచేతను.

శ్లో॥ నానారత్నగణైరర్ఘ్య - రధఃకృత ధనాధిపైః।
కృషివాణిజ్య గోరక్షాం - కుర్వద్భిర్వేద లోలుపైః॥

తా॥ అనేకరత్నములు గలిగినట్టియు, కుబేరుని ధిక్కరించునట్టి సంపదగలిగినట్టియు, కృషివాణిజ్య గోసంరక్షణ చేయుచున్నట్టియు, వేదవిహిత కర్మలయందు ఆసక్తులయిన వైశ్యులచేతను, పరిపాలించుచుండెను.

{ పెనుగొండనగరమందు మహామాయాస్వరూపిణి అయిన
పార్వతీదేవి వాసవకన్యక అనునామముతోను,
బ్రహ్మభాస్కరాచార్యుడను నామముతోను జన్మించుట. }

శ్లో॥ తతో దేవీ స్వయంప్రాహ- భక్తానుగ్రహ కామ్యయా।
అహంతావద్యుగేతుర్యే- నరలోకే త్రిలింగకే॥

శ్లో॥ దేశేద్రవిడ సంపన్నే- బృహత్పర్వత పట్టణే।
కుసుమశ్రేష్ఠినః పత్న్యాం- సంభవామి విశాంకులే॥

తా॥ పిదప పార్వతీదేవి తనభక్తులకు యిష్టార్థమిచ్చునట్టి యిచ్ఛతో నేనున్ను కలియుగమందు భూలోకములో ఆంధ్రదేశమందు ద్రవ్యసంపన్నమగు పెనుగొండపట్టణమందు కుసుమశ్రేష్టియను ఆర్యవర్యునిభార్యకు పుత్రికనై జన్మింతును.

శ్లో॥ వాసవాంబేతి కన్యేతి- నామ్నాఖ్యాతిం భజామిచ।
విష్ణువర్ధన నామానం- మత్సౌందర్య విమోహితం॥

శ్లో॥ రాజానం నాశయామ్యేవ- తేజసా మద్గతేనచ।
తతోవైశ్యానహంరక్ష్యే- మద్భక్త్యాంతు దృఢవ్రతాన్॥

తా॥ భూలోకమందు వాసవకన్యక అను పేరుతో నా సౌందర్యమోహితుడగు విష్ణువర్ధనురాజును నా తేజస్సుతో నశింపుచేసి నాభక్తులయిన వైశ్యులను రక్షించుచున్నాను.

శ్లో॥ కన్యకాచేతి నామ్నైవ- తాంశ్చరక్షామి సమంతతః।
మమపూజా నిమిత్తంతు- వైశ్యానాం కర్మవృద్ధయే॥

శ్లో॥ చతుర్ముఖో భాస్కరార్య- నామ్నా తేషాంహితంవదన్।
పురోహితో గురురితి- జాయతాం ధరణీతలే॥

తా॥ కన్యకాంబ అనుపేరుతో యెల్లప్పుడును వైశ్యులను రక్షించెదను. నా పూజనిమిత్తమును వైశ్యులకు పురోహిత కర్మాభివృద్ధికొరకున్ను, చతుర్ముఖబ్రహ్మ గురువని పేరుతో యెల్లప్పుడు వైశ్యులకు నామహిమలు చెప్పచూ భూమియందుభాస్కరాచార్యుడను నామముతో జన్మించవలెను.

శ్లో॥ బ్రహ్మపిభాస్కరాచార్య- రూపేణధరణీతలే।
వసన్కన్యార్చనాం కుర్వ- న్నాస్తేహ్యపి శుభావహః॥

తా॥ బ్రహ్మదేవుడుభూతలమున భాస్కరాచార్యులుగ నవతరించి, కన్యకాదేవిని పూజించుచు, శుభావహుడయి యిప్పటికిని సంచరించుచుండెను. (విష్ణువర్ధనుడు పెనుగొండవెళ్ళి పిల్లనుజూచిమోహించి, అచ్చటనున్న వైశ్యులతో నిట్లనియె,)

శ్రీకన్యకాపురాణె, షష్టోధ్యాయః

శ్లో॥ భవంతోహివిధేః- పుత్రాస్సదాచారపరాయణాః।
సధర్మనిరతాస్సర్వే- లోకసంస్థితి హేతవః॥

శ్లో॥ ధర్మాధర్మ వివేకజ్ఞా- వైదికాచారతత్పరాః।
భవద్భిరేవమేరాజ్యం- విత్తం జీవితమేవవా॥

తా॥ మీరు బ్రహ్మకొడుకులును, సదాచారమందు ఆసక్తిగలవారును, మంచిధర్మాసక్తులును, సర్వజనుల నివాసమునకు కారణులయినవారును, అయివున్నారు మీరు ధర్మాధర్మములయొక్క వివేకములను తెలిసినవారును, వైదాచారములను జరుపువారును, ఇట్టి మీ చేతనే నాయొక్క రాజ్యమున్ను, ప్రాణములున్ను నిల్చియున్నవి.

శ్రీకన్యకాపురాణే, సప్తమోధ్యాయః

పెనుగొండ మొదలయిన పదునెనిమిది పట్టణములు యందున్న వైశ్యులు (714) గోత్రములువారున్ను నగరేశ్వర దేవాలయ మంటపమందు కూర్చుని యుండగా అప్పుడు భాస్కరాచార్యులు యిట్లు పలికెను.

శ్లో॥ నగరేశ్వర గౌరీశం- నగరాఖ్య మహాస్థలం।
ధర్మం కీర్తిం సదాచారం- వైదికాచారపద్ధతిం॥

శ్లో॥ ఏవాంచ్ఛంతీహాతిష్ఠంతి- గచ్ఛంత్వన్యే నిజేచ్ఛయా।
ఇతిసర్వేగతా శీఘ్రం- భాస్కరాచార్యసన్నిధిం॥

తా॥ నగరేశ్వరస్వామిని, కీర్తిని. ధర్మమును, వేదాచారమార్గమును, ఈ పట్టణమును, యెవరు అపేక్షించుదురో వారు యిచ్చటనే నిలువవలయును. ఇందుకు యిష్టపడనివారు యితరత్రా యిప్పుడే వెళ్ళవచ్చునని భాస్కరాచార్యులు అనెను.

శ్లో॥ ఏభీతాః పాపకర్మాణో- హిత్వాస్వకులమానసం।
గచ్ఛంతితేదురాచారా- శూద్రప్రాయాభవిష్యథ॥

శ్లో॥ వేదవైదిక సంత్యక్తా- స్త్యక్త సంధ్యాద్యుపాసనాః।
దైవభక్తివిహీనాశ్చ- దరిద్రాశ్చ భవిష్యథ॥

తా॥ ఎవరు పాపిష్టులయి రాజభీతులయి పారిపోయెదరో వారుతమ కులమును విడిచి దురాచారముగల శూద్రులవలె నుందురుగాక. మరిన్ని వేదసంబంధమయిన స్నానసంధ్యాది కర్మలను విడిచి దైవభక్తివర్జితులై దరిద్రులగుదురుగాక. యని భాస్కరాచార్యులు శపించెను.

శ్రీకన్యకాపురాణే, అష్టమోధ్యాయః

శ్లో॥ శ్రుత్వాంతేషాంవచఃకన్యా- కోపారుణితలోచనా।
మమసంరక్షణేహీనా- వైశ్యావిందంతు నాశనం॥

శ్లో॥ యదాహభాస్కరాచార్య- స్తథా తే పాపచారిణః।
వేదధర్మవిహీనాశ్చ- భవిష్యథ కలౌయుగే॥

తా॥ వారివాక్యములను కన్యకవిని గుండమునమీపమందు నిల్చి కన్నులెర్రజేసినదయి నాసంరక్షణమును విరచి పారిపోయిన వైశ్యులు నాశనమొందుదురుగాక. కలియుగమందు నాసంరక్షణ తప్పినవారివిషయమయి భాస్కరాచార్యులవారు చెప్పినప్రకారము వేదకర్మవిహీనులయి దరిద్రులయి నశించుదురుగాక అని వాసవకన్యక గుండప్రవిష్టసమయమందు శపించెను.

శ్లో॥ తదాకన్యాద్విషోవైశ్యాః- కళాహీనా విగర్హితాః।
చండాలా ఇవనీలాంగా- బభూవుఃపాపచారిణః॥

శ్లో॥ పరస్పరంచ తేప్రోచు- ర్దురుక్తైర్దుర్మదావిశః।
నదర్శనీయాకన్యేయం- నసంభాష్యా దురాత్మజా॥

తా॥ అప్పుడు కన్యాద్వేషులయిన వైశ్యులు మాడినశరీరములతో నిందింపదగ్గచండాలురవలె కాంతిహీనులయి పాపిష్టులయి తమరూపములు చూచుకొని యీ కన్యక చూడదగినదికాదనియు, మాట్లాడుట కర్హురాలుగాదనియు, దుర్భాషలాడుచు సంచరించుచుండిరి.

శ్రీమద్భాగవతే- సప్తమస్కంధే- ఏకదశోధ్యాయః

శ్లో॥ ఇజ్యాధ్యయన దానాని- విహితానిద్విజన్మనాం।
జన్మకర్మావదాతానాం- క్రియాశ్చాశ్రమచోదితాః॥

శ్లో॥ విప్రస్యాధ్యాపనాదీని- తతోన్యస్య ప్రతిగ్రహః।
రాజ్ఞోవృత్తిః ప్రజాగోప్తు- రవిప్రాద్వాకరాదిభిః।
వైశ్యస్తువార్తావృత్తిస్స్యా- నిత్యంబ్రహ్మ కులానుగః॥

శ్రీమద్భాగవతే- ఏకాదశస్కంధే- సప్తదశోధ్యాయః

శ్లో॥ ఇజ్యాధ్యయనదానాని- సర్వేషాంచ ద్విజన్మనాం।
ప్రతిగ్రహోధ్యాపనంచ- బ్రాహ్మణస్యైనయాజనం॥

తా॥ యజ్ఞముచేయుట, చేయించుట, అధ్యయనముచేయుట, చెప్పుట, దానమిచ్చుట, ప్రతిగ్రహించుట యివి బ్రాహ్మణవృత్తులుగను, యజ్ఞముచేయుట. వేదాధ్యయనము చేయుట, దానమిచ్చుట యివి క్షత్రియవైశ్యులకు విధించబడినకర్మలయి యున్నవి. అందు క్షత్రియులకు పరిపాలన, వైశ్యునకు కృషిగోసంరక్షణవర్తకము ను జెప్పబడినవి.

శ్రీమహాభారతే, కర్ణపర్వే.

శ్లో॥ అతస్త్వాంకథయే కర్ణ- నిదర్శనమిదం పునః।
వైశ్యఃకిల సముద్రాంతే- ప్రభూతధనధాన్యవాన్॥

శ్లో॥ యజ్వాదానపతిఃక్షాంత- స్స్వకర్మస్థోభవచ్ఛుచిః।

బహుపుత్రః ప్రియాపత్య- స్సర్వభూతానుకమ్పనః॥

తా॥ దానపతి, అనువైశ్యుడు స్వకర్మయందు స్థిరమానసుడై యజ్ఞాదికర్మలుచేయుచు పుత్రపౌత్రాభివృద్ధిగలవాడై ధనధాన్యసంపన్నుడయియుండెను.

ఆర్యవైశ్యులారా! పయినజెప్పిన శ్రుతులయందును, స్మృతుల యందును, పురాణములయందును, వైశ్యులకు వేదాధ్యయనమున్ను వేదోక్తకర్మలును విధిగా విధించబడినవి. వాటియందు యెక్కడైనా పరస్పరములు వున్నయెడల ప్రమాణము.

శ్లో॥ శ్రుతిస్మృతిపురాణానాం- విరోధేయత్రదృశ్యతే।
తత్రశ్రౌతంప్రమాణస్తు-తయోర్ద్వైధేస్మృతిర్వరా॥

తా॥ శ్రుతిస్మృతులకు పరస్పరవిరోధముగలిగినపుడు శ్రుతియే ప్రమాణముగా నెంచవలెను. స్మృతిపురాణములకు పరస్పరవిరోధము గలిగినపుడు స్మృతియే ప్రమాణముగా నెంచవలెను.

వైశ్యులు వేదోక్తకర్మలు చేయడము విషయమై వేటియందును పరస్పరములులేక శ్రుతిస్మృతిపురాణగులన్నియును కర్మాధికారము గలదని స్పష్టముగాజెప్పియున్నవి. వాటినన్నిటిని బట్టిచూడగాయీ "ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహమనే" గ్రంథమందువున్న మొదటి ప్రశ్న నిర్వివాదమని స్పష్టమై యున్నది. వైశ్యులకు వేదాధికారము గలదు. వైశ్యులకు అట్టిఅధికారములేదని ప్రమాణములతో యెవరుచెప్పినా, అట్టివారికి నూరురూపాయిలు బహుమానముగా నిచ్చుటయేగాక మరికొన్ని ప్రమాణములు యిచ్చుటకు సిద్ధముగా వున్నాము. "ఈఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహమనే"నీగ్రంథమందు వున్న రెండవప్రశ్నకు జవాబు యేమనగా. వైశ్యులు వేదాధ్యయనముచేయకూడదనిగాని, వేదోక్తకర్మలుచేసుకోగూడదనిగాని యెవరు యిూతో చెప్పినా అవియన్నియు పయినిజెప్పిన శ్రుతిస్మృతులకు వ్యతిరేకములని సంపూర్ణముగానమ్మవలెను. లోకమునకు శ్రుతిస్మృతులు ఆధారమై యున్నవి.

శ్లో॥ అమార్గేణ ప్రవృత్తానాం - వ్యాకులేంద్రియచేతసామ్।
నివర్తకం ధర్మశాస్త్రం - వ్యాధీనామివ భేషజమ్॥ 1

శ్లో॥ శ్రుతిస్మృతి చక్షుషీ ద్వే - ద్విజానాం న్యాయవర్త్మని।
మార్గముజ్ఝంతి తద్ధీనాః - ప్రపతంతి పథశ్చ్యుతాః॥ 2

తా॥ ఈధర్మశాస్త్రము అధర్మమార్గ ప్రవర్తకులయి వ్యాకులేంద్రియ చేతస్కులయిన వారికి వ్యాధికి ఔషధము చందంబున దుష్టమార్గ నివర్తకముగా వున్నది.

ద్విజాదులకు న్యాయమార్గ ప్రవర్తనయందు శ్రుతిస్మృతులు నేత్రములు. ఈనేత్రములులేనివారు ధర్మమార్గము విడుచుచున్నారు. అట్టి మార్గమునుండి తొలగినవారయి పాపాత్ములగుచున్నారు. కనుక ద్విజులు అనగా బ్రహ్మక్షత్రియవైశ్యులు తాముచేయుచున్న ప్రతికర్మయును శాస్త్రవిధిని చేయవలెను. శాస్త్రీయకర్మలు చేయవలెనని గీతాశాస్త్ర ప్రమాణము కూడ గలదు.

భగవద్గీత- తృతీయోధ్యాయః- కర్మయోగః

శ్లో॥ యజ్ఞార్థాత్కర్మణోన్యత్ర - లోకోయం కర్మబన్ధనః।
తదర్థంకర్మ కౌంతేయ - ముక్తసంగస్సమాచర॥ 9

తా॥ భగవత్ప్రీతికరమయిన శాస్త్రీయకర్మలుతప్ప తక్కినకర్మలు బంధహేతువులు గనుక ఓఅర్జునా! శాస్త్రీయకర్మలను నీవు ఆచరింపుము అని అవతారస్వరూపుడు అర్జునునికి ఉపదేశించెను.

గనుక శాస్త్రీయకర్మలను శాస్త్రవిధిని ఆచరించి చేయవలెను. శాస్త్రీయకర్మలు అశాస్త్రీయముగ ఆచరించినను వాటికి అశాస్త్రీయకర్మలనే పేరు. వాటికి యేఫలమున్ను లేదు. అట్టి కర్మలుచేసిను ప్రయోజనములేదు. వైశ్యులలో కొందరు ముఖ్యమయిన కర్మలను అశాస్త్రీయముగా జరిగించుచున్నారు- అవి యేవనగా:—వివాహఉపనయములు. అందులోముఖ్యముగా ఉపనయనము రాత్రిభాగమందుఅగ్నిప్రతిష్టలేకుండా అశాస్త్రీయముగా ఉపనయనముజరిగించుచు, తత్కాలమందే కొందరు "ఓం యిత్యేకాక్షరంబ్రహ్మ"

అను ప్రణవమును, మఱికొందరు గాయత్రిమంత్రమును ఉపదేశించుచు యిదే ప్రాచీనమునుండి ఆచారమని చెప్పుచున్నారు. వైశ్యుల విషయమై పయినిజెప్పిన శ్రుతిస్మృతిప్రమాణము లన్నియును నిజమేగాని యుగాంతర విషయములని కొందరు అభిప్రాయపడుచున్నారు. అట్లు యుగాంతర విషయిములు కావనిచెప్పుటకు నిదర్శనములు గలవు.

రాత్రిభాగమందు ఉపనయనము జరిగించే ఆచారము ప్రాచీనఆచారము కాదని పూర్వమందు యిట్టిఆచారము యెన్నడూ లేదని, నవీనముగా యీ క్రొత్త ఆచారము అవలంభించినట్లు ఊహించుటకు కారణములు గలవని రూఢిగా చెప్పగలము. ఇందుకు ప్రమాణము కన్యకాపరమేశ్వరివలన శపించబడిన విష్ణువర్ధనుడు. ఈకలియుగాది సుమారు 2500 సంవత్సరములు అయిన పిమ్మట వున్నట్టు శ్రీసింహాచలం దేవాలయములో ఉత్తరపునైపుఉన్న స్తంభములలో ఒకస్తంభముపయిని శాసనము చెక్కబడియున్నది. తత్కాలమందు వున్న వైశ్యులు వేదవిహిత కర్మలయందు పూర్ణాసక్తిగలవారై ఉన్నట్టును, వేదవిహితకర్మలు చేసియున్నట్లును కన్యకాపురాణమందు స్పష్టముగానున్నది. అప్పటికి యిట్టి ఆచారములేదు. ఇటీవలమారియుండవచ్చును. అది సుమారు యెంతకాలముక్రిందట అనగా దీనికి నిదర్శనము గలదు. పూర్వము గోదావరి- కృష్ణ వాసస్తులు, గంజాం, విశాఖపట్టణము ఆప్రాంతములకు యెవరున్ను వెళ్ళుటకు అంగీకరించలేదు. కొండలతో గూడిన మన్యప్రదేశములని వాడుక గలదు. నిర్ణయసింధు నందు కూడా వెళ్లుట నిషేధింపబడియున్నది.

అన్యదేశియులు ప్రభువులగుటచేత క్రొత్తరాజ్యములు స్థాపించవలసివచ్చినది. ఆక్రొత్తరాజ్యములు గంజాం, విశాఖపట్నం జిల్లాలయందు స్థాపించిరి. ఇందుకు ఉదహారణగా యీవిజయనగరం రాజ్యముయొక్క చరిత్రనుబట్టి చూడగా యీరాజ్యం యిప్పటికి సుమారు 400 సంవత్సరములుక్రిందట అనగా పదిహేను పురుషాంతరము

లక్రిందట మాధవవర్మ అనుమహారాజువల్ల స్థాపించబడినట్లు చరిత్రవల్ల తెలియవచ్చుచున్నది. ఈవిజయనగరం కోట శాలివాహనశ 1635 సంవత్సరమందు కట్టినట్లు కోటయొక్క పశ్చిమద్వారమువ ఒకరాతిపయిని చెక్కబడియున్నది. వారు రాజ్యమునుస్థాపించినపిమ్మట సుమారు 1200 అగ్రహారములు యిచ్చినారు. ఆఅగ్రహారస్తులవల్ల గవర్నమెంటువారికి దాఖలుకాబడ్డ చౌదాసాలాహాఖీకత్తు అలెక్కయొక్క రిమార్కువల్లను, ఎస్టిమేటు యెకవుంటు (Estimat Account) యొక్క రిమార్కువల్లను యీఅగ్రహారములు, మొఖసాలు యిప్పటికి సుమారు 300 సంవత్సరములక్రిందట పుట్టినట్లు స్పష్టమయి యున్నది. సుమారు 300 సంవత్సరములుక్రిందట యీ దేశమందుబ్రాహ్మణులుగాని, వైశ్యులుగాని లేరని వాటినిబట్టి మనము నిశ్చయముగా చెప్పవచ్చును.

వైశ్యులలో కొందరు యీక్రొత్త ఆచారము అనగా అశాస్త్రీయముగా రాత్రిభాగమందు ఉపనయనము చేయడమువేది ద్రవ్యలోపముచేతనా, లేక అప్పట్లోక్రమముగా చేయించే పురోహితులు లేకనా, లేక వాణిజ్యతొందర్లచేతనా, అని ఊహించగా వైశ్యులలో నూటికి 90 మంది సామంతులయే ఉన్నారు. నూటికి 10 మందిసామాన్యులయియున్నారు. ద్రవ్యలోపముచేతనుగాదు. శక్తి కొలదిని జేయవచ్చును. కర్మసిద్ధి ప్రధానముగాని విశేషద్రవ్య మవసరము లేదు. చేయించెడి పురోహితుల లోపమువల్లను గాదు. వైశ్యులలో కొందరి ఇండ్లలో జరిగే వివాహ ఉపనయనములయందు శాస్త్రవిధిని కర్మలోపము లేకుండా అగ్నిప్రతిష్టజేసి వివాహ ఉపనయనములు యిప్పటికిని కొందరు జరిగించుచునే ఉన్నారు. ఇప్పటి ఆచారము అనగా రాత్రిభాగం ఉపనయనం జరిగించే ఆచారం వాణిజ్యతొందర్లచేతను వాణిజ్య ఆసక్తిచేతను, 5, 6 పురుషాంతరములనుండి యిట్టిలౌకికపద్ధతి అవలంభించి యుండవచ్చును. వారినిజూచి మరి యొకరు అట్లనే చేయుచున్నారు. ఈకాలమందు జనులకు సామాన్యముగా

నైహికఫలమందే ఆసక్తి విస్తారముండుటవల్లనాముష్మికఫలమునిచ్చు శాస్త్రసమ్మత కర్మలయందు శ్రద్ధతగ్గిపోవుట తరుచుగా కనపడుచున్నది. అందువల్లను వైశ్యులు ధనసంపాదనమునందే మిక్కిలి ఆసక్తులగుటచేతను, వర్తకమునందే పనిచేయుచుండుటవల్లను కర్మలను బొత్తిగా విడిచిపెట్టినట్లు ఊహించవలసియున్నది. ఇంతియేగాని కర్మలను విడుచుటకు వేరేకారణముగానరాదు. కావున వర్తకఆసక్తివల్లనే కర్మలోపము గలిగెనని స్పష్టపడుచున్నది. ఎన్నిపురుషాంతరములనుండి తమపూర్వులు యీనవీనపద్ధతిని అవలంభించితిరో అది తెలుసుకొనక. ఒకప్పుడు తెలుసుకొన్ననుశాస్త్రతః యీనవీనఆచారము తప్పు అని తెలిసినను, తమపెద్దలు ఆచరించియున్న ఆచారమును విడిచిపెట్టినయెడల తమకు యేమి ప్రమాదించునోఅని కొందరు మనస్సునందు భయమును పొందుతూ ఉన్నారు. ఈహంశముతో వైశ్యులందరియొక్క అభిప్రాయము ఒకటిగా నుండలేదు. శ్రుతిస్మృతులకు వ్యతిరేకముగా ప్రస్తుతమందు వారు యే ఆచారమును అవలంభించియున్నను, కృతయుగము మొదలు 714 గోత్రములుగల వైశ్యులు యావన్మంది శాస్త్రోక్తకర్మలను యధావిధిగా చేసిఉన్నారని చెప్పుట నిర్వివాదము. కృతయుగమందు ఆవైశ్యులలో కొందరిని దూర్వాసుడు శపించెను. అప్పుడు ఉత్తములయిన 102 గోత్రములవారును, పాపాత్ములయిన 612 గోత్రములవారును, పెసలు బియ్యము కలిసిఉన్నట్లు ఉండగా యీకలియుగాది 2500 సంవత్సరములు గతించినపిమ్మట ఉత్తములను విడదీయుటకుగాను గాయత్రీ దేవత, వాసవకన్యక అనునామముతో మనుష్యరూపముతో భూమిమీద జన్మించి ఉత్తములను యేర్పాటుజేసి, పాపాత్ములను నశింపుజేసి తాను అగ్నిప్రవేశమాయెను. కన్యకాపరమేశ్వరి యేర్పాటుచేసిన ఉత్తమవైశ్యులు గుండోపవిష్ట పూర్వమందును, గుండోపవిష్ట పరమందును, పవిత్రులయి ఉన్నారు. వారికి వాసవకన్యకగాని భాస్కరాచార్యులుగాని శాపము యివ్వలేదు. అట్టివారు వేదోక్తకర్మలు చేయకూడ

దనిగాని కొంతమంది అయినను చేయలేదనిగాని యట్లు చెప్పగలరు. గనుక ప్రాచీనమునుండి కొంతమందిఅయినను శాస్త్రవిధిగా కర్మలు జరుపుకొనుచున్నారని చెప్పుట నిస్సందేహము. ప్రస్తుతపుఆచారము ప్రాచీన ఆచారముకాదని పయికారణములువల్ల నవీనఆచారము అవలంభించినట్లు స్పష్టముగా కనుపించుచున్నది. ఆసేతుహిమాద్రిపర్యంతం ఉన్న వైశ్యులు యావన్మంది ప్రాచీనఆచారమును అనుసరించియున్నారా? లేక ప్రస్తుతపు ఆచారమును అనుసరించి యున్నారా? అని ప్రశ్న చేయగా వైశ్యులులో కొంతమంది అనేకపట్టణములుయందును గ్రామాదులుయందును ఉన్నవారు నిప్పటికిని ప్రాచీన ఆచారమును అనుసరించి శాస్త్రవిధిని కర్మలుచేసుకొనుచునేయున్నారు. కొందరుమాత్రం యీనవిన ఆచారమును అనుసరించి యిదే ప్రాచీనమనిచెవుతూ యిట్లు భిన్న అభిప్రాయములుతో ఉన్నారు. ఇట్లుండగా బౌద్ధమతమునుచెరచి మన అద్వైతమతమును స్థాపించుటకుగాను ఆదిశంకరులు తామ్రపర్ణి నదీతీరమందు నంబూరు అను గ్రామంలో జన్మించినట్లు, ఆత్మారిహావిర్యాజి లక్ష్మీనరశింహంసోమయాజిగారు వైశ్యవంశమును ఉద్ధరించుటకుగాను కృష్ణా తీరమందు బృందావనపురమందు (Muslipatam) జన్మించెను.

ఆయనవ్రాసిన గ్రంథములలో వైశ్యశాంకరీఖండన, వైశ్యధర్మప్రకాశిక యిత్యాదిగ్రంథములును బట్టిచూడగా, ఆయన విశేషముగా గ్రంథపరిశోధన చేసినట్లున్ను, వేదచోదిత కర్మలయందు తానుపూర్ణాసక్తితోనుండి యితరులకు అనగా కర్మాసక్తి లేనివారికి కూడా అట్టిపూర్ణాసక్తినిగలిగించే అభిప్రాయముతో పయి గ్రంథములు మరికొన్నిటిని వ్రాసినట్లు వాటివల్లనే స్పష్టమైయున్నది. వైశ్యులకు ఉండుకున్న వేదోక్తకర్మలువిషయమై శ్రుతిస్మృతులుయందుగల తాత్పర్యమును ఆయనబాగా గ్రహించి విజయనగరంలో 1890 సంవత్సరములో ఆధానం చేయుటకుగాను ప్రయత్నించగా ఒకరుయిద్దరు ఆక్షేపించిరి. అందుపైని పెద్దసభజరిగినది. ఆసభకు

భాస్కరాచార్యులుగారయిన మాతండ్రిగారును వెళ్లి నేనుపయునివ్రాసిన కన్యకాపురాణమందు వున్న ప్రమాణములును, మరికొన్ని ప్రమాణములును చెప్పి వైశ్యులు క్రతువులు చేయవచ్చునని చెప్పిరి. ఆఅంశము వైశ్యశాంకరీఖండనయందు అయునముద్రించేయున్నారు. అవుడు శ్రీజగద్గురు శృంగేరీపీఠమునకు వ్రాయగా వారుయిచ్చిన జవాబుయేమనగా వైశ్యులు క్రతువులుచేయుట ఆచారమయేయున్నదనిన్ని అట్లుచేయవలసినదని శ్రుతిస్మృతులుయందు విధించబడియున్నదనిన్ని జవాబుయిచ్చిరి.

గనుక ఆర్యవైశ్యులారా ! యిపుడుమీలోకొందరు అవలంభించియున్న యీనవీన ఆచారమును విడిచిపెట్టి శ్రుతిస్మృతులుయందు విధించబడిన ప్రాచీన ఆచారమును అవలంభించి శాస్త్రవిధిని ఉపనయనమును జరిగించినయెడల దానివలనగలిగే మహత్తునుగురించి చెప్పుచున్నాను.

ఉపనయనము; బ్రహ్మక్షత్రియవైశ్యులకు జన్మతోగలిగినశూద్రత్వమువదలి, ద్విజత్వము వచ్చుననిన్ని, పిమ్మటసమస్తకర్మలు చేయుటకును, గాయత్రీమంత్రము జపించుటకును, సంధ్యావందనము చేయుటకును, అర్హతగలిగియుండునని పైనివ్రాసిన శ్రుతిస్మృతులు యందుగల ప్రమాణములును మీరుచూ చేయుచున్నారు. ఉపనయనవిధి యేమనగా—ఉపనయనకాలమందు ముందుగా తమపితృదేవతలను నాందీదేవతాస్వరూపముతో ఆవాహనచేసి వారినిపూజించవలెను. పిమ్మట ఉపనయనకాలమందు గాయత్రీ వుపదేశమునకు ముందుగా (ఓం) అనే బ్రహ్మోపదేశము తండ్రిచేత వటునకు వుపదేశింపబడి ఆవటునిచే యీప్రకారం ప్రమాణము చేయించవలెను.

శ్రుతి॥ సుప్రజాఃప్రజయాభూయాసం. సువీరోవీరైః- సువర్చా- వర్చసా- సుపోషః పోషైః॥

(ఓం) అనే ప్రణవాక్షరమునుగురించి అనేకవ్యాఖ్యములు అర్థంవ్రాసియున్నారు. దాని మహత్తును అర్థమును గ్రహించుటకు

బ్రహ్మకైనా సాధ్యముకాదు గనుక అట్టి ప్రణవాక్షరము యొక్క తాత్పర్యమును, మహత్తును కొంతవరకు చెప్పుచున్నాను.

(ఓం) అనేప్రణవము యెట్టిదనగా;— ఓం తద్బ్రహ్మ- ఓం తద్వాయుః- ఓం తదాత్మా- ఓం తత్సత్యం- ఓం తత్సర్వం- ఓం తత్పురోర్నమః- అంతశ్చరతిభూతేషు గుహాయాం విశ్వమూర్తిషు- త్వంయజ్ఞస్త్వం- వషట్కారస్త్వ మింద్రస్త్వగ్ం రుద్రస్త్వం విష్ణుస్త్వం బ్రహ్మత్వం ప్రజాపతిః- త్వంతదాప ఆపోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

తా॥ వర్ణత్రయాత్మకమయిన ప్రణవమే బ్రహ్మస్వరూపము. ప్రణవమే వాయుస్వరూపము. ప్రణవమే ఆత్మస్వరూపము. ప్రణవమే సత్యస్వరూపము. ప్రణవమే సర్వకారణస్వరూపము. ఆప్రణవాత్మకమయిన తచ్ఛబ్దవాచ్యుడయిన భగవంతుడు సమస్తభూతములయొక్క అంతర్బాహ్య ప్రదేశములయందు ఉండువాడును, సర్వత్రమూర్తిత్రయాత్మకుడయి, యజ్ఞస్వరూపుడయి, వషట్కారస్వరూపుడయి, ఇంద్రస్వరూపుడయి, రుద్రస్వరూపుడయి, విష్ణుస్వరూపుడయి, బ్రహ్మస్వరూపుడయి, ఉదకస్వరూపుడయి, జ్యోతిస్వరూపుడయి, అమృతస్వరూపుడయి, రసస్వరూపుడయి, భూలోక, భువర్లోక, సువర్లోక స్వరూపుడయి, సమస్తజీవరాసులను పాలించుచున్నాడు. ఇది ప్రణవముయొక్క తాత్పర్యము. దీనియందు ఉన్న మహత్తు యెటిదనగా:—

మనుస్మృతి- ద్వితీయాధ్యాయః

శ్లో॥ ఓం ఏకాక్షరం పరంబ్రహ్మ- ప్రాణాయామాఃపరంతపః।
సావిత్ర్యాస్తుపరంనాస్తి- మౌనాత్సత్యం విశిష్యతే॥ 83
శ్లో॥ క్షరంతి సర్వావైదిక్యో- జుహోతియజతిక్రియాః।
అక్షరందుష్కరంజ్ఞేయం- బ్రహ్మచైవ ప్రజాపతిః॥ 84.

తా॥ ఓం అనుప్రణవము పరబ్రహ్మముగాను; ఓంభూః అను ప్రాణాయామమంత్రము చాంద్రాయణము మొదలగువానికంటె నుత్కృష్టమయిన తపస్సుగాను, చెప్పబడుచున్నది. గాయత్రిని జపించువానికి పాపములేదు. సత్యవ్రతముగలవానికి మౌనవ్రత మక్కరలేదు. వేదమందు చెప్పబడిన యజ్ఞయాగాది కార్యములు కొంతకాలమునకు పిదప నశించెడుఫలమును నిచ్చుటచేత నాకర్మలు నాశనముగలవని ఊహ

నయనకాలమందు ఉపదేశించిన ప్రణవము పరమాత్మస్వరూపమును తెలిపి నాశరహితమయిన మోక్షమునిచ్చుటచేత (అప్రణము) నాశరహితమయినదని బ్రహ్మదేవునిచే జెప్పంబడియున్నది.

భగవద్గీత 8 అధ్యాయం. అక్షరపరబ్రహ్మయోగము.

శ్లో॥ ఓం ఇత్యేకాక్షరంబ్రహ్మ- వ్యాహరన్మామనుస్మరన్।
యఃప్రయాతిత్యజన్ దేహం- సయాతిపరమాంగతిమ్॥

తా॥ ఓ అర్జునా! పరబ్రహ్మవాచకమయిన ప్రణవమునుచ్చరించుచు దానికి వాచ్యార్థమయిన నన్నుస్మరణచేయుచూ యెవడు దేహమును పరిత్యజించునో వాడు పరమగమ్యస్థానమును పొందుచున్నాడు.

ప్రాణాయామమంత్రము.

ఓంభూః- ఓంభువః- ఓగ్ంసువః- ఓంమహః- ఓంజనః- ఓంతపః- ఓగుంసత్యం- ఓంతత్సవితుర్వరేణ్యం భర్గోదేవస్య ధీమహి ధీయోయోనః ప్రచోదయాత్- ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మభూర్భువస్సువరోమ్॥

ఇందులో యిక ముందు జెప్పినప్రకారం యీ ప్రాణాయామ మంత్రము మూడుసార్లు యెవరు జపించుదురో వారికి చాంద్రాయణము చేసిన మహాఫలము ప్రాప్తించుచున్నది. ద్విజులకు ఉపనయనకాలమందు ఉపదేశించే ప్రణవముయొక్కయు ప్రాణాయామ మంత్రముయొక్కయు మహత్తును కొంతవరకు తెలుసుకునే యున్నారు. గాయత్రిమంత్రముయొక్క మహత్తును చెప్పుచున్నాను.

శ్లో॥ నగాయత్ర్యా పరోమంత్రం- నమాతుఃపరదైవతం॥

తా॥ మనుష్యులకు మోక్షమిచ్చుటలో గాయత్రీమంత్రముకన్న వేరే మంత్రము, తల్లికన్న వేరే దైవము లేదు.

గాయత్రి వేదమునకు తల్లి. గాయత్రి పాపమును పోగొట్టునది. గాయత్రి 24 వర్ణములుగలది. అద్వైతమతస్థాపకులైన శృంగేరీపీఠస్థులు 24 వర్ణములకు 24 వాల్యుములు అర్థం వ్రాసియున్నారు. శృంగేరీపీఠమునకు వెళ్లినవారు దానిఅర్థమును పూర్తిగా తెలు

సుకొనగలరు. గాయత్రీమంత్రము ఉపనయన కాలమందు ఉపదేశమునుపొంది ప్రతిదినము జపముచేయుచుండవలెను. అట్లు చేయుచున్నయెడల తాను ప్రతిదినముచేయు పాపమునుండి విడువబడుచున్నాడు. గాయత్రీదేవతయొక్క స్వరూపమును చెప్పుచున్నాను.

గాయత్రీ స్వరూపము.

గాయత్ర్యా గాయత్రీ- ఛందోవిశ్వామిత్రఋషిః- సవితాదేవతా అగ్నిర్ముఖం- బ్రహ్మశిరా- విష్ణుహృదయం- రుద్రశ్శిఖా- పృథివీ యోనిః- ప్రాణాపానవ్యానోదాన సమానానసప్రాణా- శ్వేతవర్ణ సాంఖ్యాయన సగోత్రా గాయత్రీ- చతుర్విగుంశత్యక్షరా త్రిపదాషట్కుక్షిః- పంచశీర్షఉపనైనే వినియోగః॥

తా॥ గాయత్రీమంత్రముయొక్క చంధస్సు గాయత్రి, ఋషీ విశ్వామిత్రుడు, దేవత సూర్యుడు, అగ్ని ముఖము, బ్రహ్మశిరస్సు, విష్ణు హృదయము, రుద్రుడు శిఖ, యోని భూమి, పంచప్రాణములనే పంచవాయువులు గలది. తెల్లనికాంతి గలది. సాంఖ్యాయనస గోత్రముగలది. 24 వర్ణములుగలది. ఋగ్యజుసామవేదరూపములగు మూడుపాదములు గలది. తూర్పు- దక్షిణం- పశ్చిమం- ఉత్తరం- భూమి- అంతరిక్షం- యివిఆరును కుక్షులుగా గలది. శిక్ష- వ్యాకరణము- నిరుక్తము- కల్పము- జ్యోతిషము- యీఅయిదును తలలుగాగలది. మేరుశిఖరమందు ఉండునట్టిది. ఉదయము తెల్లని వర్ణముగలది. మధ్యాహ్నము శుక్లవర్ణముగలది. సాయంత్రము కృష్ణవర్ణముగలది. ఉదయమందు గాయత్రిఅనియు, మధ్యాహ్నము సావిత్రిఅనియు, సాయంత్రము సరస్వతి అనియును, మూడు రూపములతో నుండునట్టిది. ఈరూపములనే కొందరు దుర్గ- లక్ష్మి- సరస్వతి అని అందురు. ఇటువంటిగాయత్రికి వినియోగము ఉపనయనము. ఇటువంటి స్వరూపముగల గాయత్రీ దేవతను బ్రహ్మక్షత్రియవైశ్యులు ఉపనయనకాలమందు ఉపదేశమునుపొంది ప్రతిదినము జపించుచుండవలెను.

గాయత్రి జపమహత్తు.

శ్లో॥ సవ్యాహృతిం సప్రణవాం - గాయత్రీం శిరసాసహా।
యేజపంతి సదాతేషాం - నభయం విద్యతేక్వచిత్॥ 1
దశజప్తాతు సాదేవీ - దినపాప ప్రణాశినీ।

శతజప్తా తదాసాతు - అబ్దపాప ప్రణాశినీ॥ 2
సహస్రజప్తాతు జపా - స్త్వాదకేభ్య స్సముద్ధరేత్॥
దశసాహస్రజప్తాతు - సర్వకల్మష నాశినీ॥ 3
గాయత్రీ వేదజననీ - గాయత్రీ పాపనాశనీ॥
గాయత్ర్యాః పరమంనాస్తి - దివిచేహచపావనం॥ 4
సావిత్రీ జప్యనిరత - స్స్వర్గమాప్నోతి మానవః॥
గాయత్రీ జప్యనిరతో - మోక్షోపాయంచవిందతి॥ 5
తస్మాత్సర్వ ప్రయత్నేన - స్నాతః ప్రయత మానసః।
గాయత్రీంతు జపేద్భక్త్యా - సర్వపాప ప్రణాశనీమ్॥ 6
గాయత్రీంతు పరిత్యజ్య - అన్యమంత్ర ముపాసతే।
సిద్ధాన్నంచ పరిత్యజ్య - భిక్షామ టతిదుర్మతిః॥ 7

తా॥ ప్రణవముతోగూడిన గాయత్రీమంత్రమునుయెవరు యెల్లప్పుడును జపించుచున్నారో వారికి దేనియందును భయముగలుగదు. పదిసార్లుజపించబడినఆగాయత్రీదేవి ఆదినము పాపమును పోగొట్టును. నూరుసార్లు జపించబడిన ఆగాయత్రిదేవి ఒకమాసములో చేసినపాపమును పోగొట్టును. వెయ్యిసార్లు జపించబడిన ఆగాయత్రీదేవి జనులకు ఒకసంవత్సరపు పాపమును పోగొట్టును. పదివేలుమారులు జపించబడిన ఆగాయత్రీదేవి సర్వకల్మషములను నశింపుచేసి అంతమందు స్వర్గమునిచ్చును. గాయత్రి వేదములకు తల్లి, గాయత్రి పాపమును పోగొట్టునది, గాయత్రికంటెపవిత్రముచేసేటటువంటిది స్వర్గలోకమందును యిహలోకమందును యింకొకటి లేదు. రహస్యజపమునూరంతలు ఫలమునిచ్చును. మానసజపము వెయ్యింతలుఫలమునిచ్చును. గనుక గాయత్రీజపము బిగ్గరగాచేయరాదు. గాయత్రీజపమందు ఆసక్తిగలమనుజుడు స్వర్గమును పొందుచున్నాడు. గనుక స్నానముచేసినవాడయి, స్థిరమానసుడయి, అన్నిప్రయత్నములచేతను సమస్తపాపములను పోగొట్టెడి గాయత్రిని భక్తితో జపించవలెను. గాయత్రీమంత్రమును విడచి అన్యమంత్రమును సేవించుటయెట్లున్నది అనగా సిద్ధాన్నమును విడిచి భిక్షాటనము చేయునట్లె ఉండును.

మనుస్మృతి- ద్వితీయాధ్యాయము.

శ్లో॥ సహస్రకృత్వస్త్వభ్యస్య - బహిరేత త్త్రికంద్విజః।
మహతోప్యేన సోమాసా - త్త్వచేవాహిర్విముచ్యతే॥ 80

విధియజ్ఞాజ్జపయజ్ఞో - విశిష్టో దశభిర్గుణైః।
ఉపాంశుః స్యాచ్ఛతగుణః - సాహస్రోమానసస్మృతః॥ 81

తా॥ ఈగాయత్రిని యూరికివెలుపల నదీతీరమందు ఒక్కమాసమువరకు ప్రతిదినము వెయ్యిమార్లు జపించెడు ద్విజుడు కంచుకములోనుండి పాము వెడలినట్లు మహాపాతకములనుండి వెడలుచున్నాడు. అమావాస్య- పౌర్ణమి- వీనియందు చేయవలసిన స్థాలీపాకము మొదలగు విధియజ్ఞముకంటె జపయజ్ఞము పదిసార్లుఉత్కృష్టమైనది. అతిరహస్యముగా చేయబడినదేని నూరుపాళ్ళు అధికముగాను మనస్సునందు జపించబడెనేని వెయ్యిపాళ్ళు అధికముగాను ఫలము జెప్పబడియున్నది.

గౌతమసంహితాయాం.

శ్లో॥ తస్మాద్వేదాన్విశిష్టాన్వై - మనురాహ ప్రజాపతిః।
భూర్భువస్స్వరితిబ్రహ్మ - యోవేదపరమద్విజః॥ 1
శ్లో॥ తేయాంతి నరశార్దూల - బ్రహ్మలోక మసంశయమ్।
సావిత్రీమాత్రసారోపి - వరోపిప్రసుయంతిత్రః॥ 2
శ్లో॥ నాయంత్రితశ్చతుర్వేదీ - సర్వాశీ సర్వవిక్రయీ।
సావిత్రీంచైవ వేదాంశ్చ - తులయాతులయన్పురా॥ 3

తా॥ మనుప్రజాపతి శ్రేష్టములగు వేదములను జెప్పెను. ఏద్విజులు వేదమును లోకత్రయాత్మకముగ గుర్తెరుగుదురో అట్టిద్విజులుబ్రహ్మలోకమునుబొందుచున్నారు. సంశయములేదు. గాయత్రీసారమాత్ర ముపాసనచేయు ద్విజుడు నియమముగ నాలుగు వేదములు జదువకపోయినను సర్వమునుగోరువాడయినను సర్వమును విక్రయించువాడయినను మిక్కిలి శ్రేష్టుడగుచున్నాడు.

శ్లో॥ దేవాఋషి గణాశ్చైవ - సర్వేబ్రహ్మపురస్సరాః।
చతుర్ణామపి వేదానాం - సాహిరాజన్గరీయసి॥ 4
శ్లో॥ యథావికసితేపుష్పే - మధుగృహ్ణంతి షట్పదాః।
సముత్సృజ్యరసంసర్వం - నిరాతంక మసారవత్॥ 5
శ్లో॥ ఏవంహి సర్వవేదానాం - సావిత్రీ ప్రాణఉచ్యతే।
నిర్జపాహీతరేవేద - సావిత్రీ మంతరేణచ॥ 6

తా॥ పూర్వకాలమునందు సమస్తదేవతలు ఋషిగణములు బ్రహ్మను రొదుటనుంచుకొనినవారయి గాయత్రిని వేదమును నొకత్రాసునందు ఉంచితూచిరి,

అప్పుడు గాయత్రీ నాలుగువేదములకంటె యెక్కువగా తూగెను. గనుక తుమ్మెదలు యేలాగున వికసించిన పుష్పములనుండి సారమయిన మధువును గ్రహించునో అట్లు గాయత్రినిమాత్రము గ్రహింపవలయును. గాయత్రీ సర్వవేదములకు ప్రాణభూతమయి యున్నది. అందువలన గాయత్రినివిడిచిపెట్టి వేదములను పఠింపరాదు.

గనుక ఆర్యవైశ్యులారా! గాయత్రిమహత్తును యిప్పుడుమీకు కొంతవరకు వినియున్నారు. ఇట్టి మహత్తుగల గాయత్రీమంత్రమును ఉపదేశమునుపొంది జపించుట పాపమని గాయత్రీ ఉపదేశింపబడే శాస్త్రవిధిని ఉపనయనముచేయుట పాపమని, అట్లుచేయుటఆచారములేదని కొందరిట్లు చెప్పుచూ అట్లుచెప్పెడువారు సహితము రాత్రిభాగము తమపిల్లలకు ఉపనయనము చేయుచు తత్కాలమందే పురోహితునిచేత ప్రణవమును ఉపదేశించుచున్నారు. ఉపనయనకర్మ తమకు లేదని శ్రుతిస్మృతులువల్ల తెలియవచ్చినపుడు ఉపనయనమే మానివేయవచ్చును. వాటియందు విధించబడియున్నది గనుక వాటిని అనుసరించి వేయుచున్నామని చెప్పినపుడు వాటినిఅనుసరించి శాస్త్రీయముగానే ఉపనయనము చేయవలసినది. అశాస్త్రీయముగా ఉపనయనము జరిగించినప్పుడు అందువల్లను తమకు, తమపితృదేవతలకు, వటునకు గలిగేలాభమును గురించిన్ని, అందుల మహత్తునుగురించి చెప్పుచున్నాను.

వివాహములలో స్థాలీపాకమనియు, ఉపనయనమందు నాందీదేవతలనియు తమపితృదేవతలను ఆవాహనచేసి మొదటవారినిపూజించవలెను. అట్లు పూజింపబడినపిమ్మట నాపితృదేవతలు తృప్తినిజెందిసంతోషించి 'అస్మత్ గోత్రంవర్ధతాం, అస్మత్ గోత్రంవర్ధతాం' అని ముమ్మారు ఆశీర్వచించి వెళ్ళిపోవుదురు. వివాహ ఉపనయన కాలములయందు ముందుగా పితృదేవతా ప్రీతిజేయడము కర్మతోకూడిన ప్రతిద్విజునకు కర్తవ్యమైయున్నది. వివాహఉపనయనకాలములయందు తమబంధువులును, స్నేహితులును, యితరులను పిలిచి సంతోషపరుచుట నెట్లుకర్తవ్యమని యోచించిరో నట్లనే తమ

పితృదేవతలనుసంతోషపరుపకర్తవ్యమైయున్నదనియోచించవలెను వారివంశమందు జన్మించినతాను (అదృశ్యరూపముగాఉన్న)తనయొక్క పితృదేవతలను నాందీదేవతాస్వరూపముతో ఆవాహన చేసివారినిపూజించి వారినిసంతోషింపజేసి వారు చేయు ఆశీర్వచనమునుపొందిపిమ్మట తక్కినకార్యము జరిగించడమనేది కర్తవ్యమగునోకాదో మీబుద్ధిచేతను మీరేయోచించవలెను. అశాస్త్రీయముగా అమంత్రకముగా అగ్ని హోత్రప్రతిష్టలేకుండా రాత్రిభాగమందు మూడుఘంటలుకాలములోపల జరిగించే వివాహ ఉపనయనములలో దేవతాప్రీతి పితృదేవతాప్రీతి యెట్లుగలుగుచున్నది? తనపితృదేవతలను తాను సంతోషపరుప పూర్తిగనుద్యుక్తుడైయుండెనేని మొదటఉపనయనమందును పిమ్మటవివాహమందును మంత్రకముగా అగ్నిప్రతిష్టచేసి పిమ్మట పయిప్రకారం జరిగించవలెను. ఉపనయనకాలమందు మేధాజనపర్యంతమున్ను, వివాహకాలమందు శేషహోమపర్యంతమున్ను అగ్నిప్రతిష్ట చేయవలసియున్నది. అట్లు అగ్నిప్రతిష్టచేయడము, స్థాలీపాకము, నాందీదేవతారాధన ఆచారములేమలని చెప్పెడువారికి కర్మసిద్ధియెట్లు గలుగుచున్నది ? కర్మమాత్రమే జరుగుచున్నదిగాని కర్మసిద్ధికాలేదు. కర్మసిద్ధిఅయితేనేగానిసంధ్యావందనము ఉపదేసించుటకు వీలులేదు. ఆసంధ్యావందన మంత్రములవల్లగాని తనకు ప్రతిదినంఅజ్ఞానకృతంవల్లచుట్టుకొనుచున్న దోషములును, అభక్ష్యాభక్ష్యములువల్లను సంభవించుచున్న దోషములును నశింపుగావు. తనకు అట్టిదోషములు నశింపుజేసి పరమపవిత్రునిగాజేసి అంతమందు మోక్షమిచ్చేవిద్య సంధ్యావందనమైయున్నది. అట్టిసంధ్యావందనము శాస్త్రీయముగా ఉపనయనము జరిగించుకొని తత్కాలమందు ప్రణవమును గాయత్రీమంత్రమును ఉపదేశమును పొందినవారికి సంధ్యావందనము ఉపదేశింతురు. ఆ సంధ్యావందన మంత్రములలో కొన్నిటిని వాటితాత్పర్యసహితముయిక్కడ చెప్పుచున్నాను. అవి ప్రతిదినంచెప్పుతూ ఆయాదేవతలను ప్రార్థించ

డమువల్లను పాపము సంభవించుచున్నదో లేక పాపము నశించుచు న్నదో ఆలోచించవలెను.

{ సంధ్యావందనకాలమువిషయమై పరాశరస్మృతియందుగల వివరము. }

పరాశరస్మృతౌ.

శ్లో॥ అహోరాత్రస్య యస్సంధి - స్సూర్యనక్షత్రవర్జితః।
సాతుసంధ్యా సమాఖ్యాతా - మునిభిస్తత్వదర్శిభిః।
సంధ్యాత్రయంతు కర్తవ్యం - ద్విజేనాత్మ విదాసదా॥

తా॥ అహోరాత్రములయొక్క సంధికాలము సూర్యుడు నక్షత్రములు లేని కాలము అదియే సంధికాలమని తత్వవేత్తలగు మునులు చెప్పుచున్నారు. నిత్యము ఆత్మవేత్తలగు ద్విజులు మూడు సంధ్యలను చేయవలయును.

శ్లో॥ స్నాత్వాచమ్యవిశుద్ధాత్మా - ప్రాఙ్ముఖస్సోత్తరీయకః।
సపవిత్రస్త్రిపుండ్రాక - స్సంధ్యావందనమాచరేత్॥

తా॥ స్నానముచేసిన పిమ్మట ఆచమనముచేసి పరిశుద్ధాత్ముడయి తూర్పుము ఖుడై ఉత్తరీయము వేసుకొనినవాడై పవిత్రముగలవాడై. భస్మముచేత త్రిపుండ్ర మునుధరించి సంధ్యావందనము చేయవలెను.

శ్లో॥ గవాంవాలపవిత్రేణ - సంధ్యాపాస్తింకరోతియః।
సర్వపాపవినిర్ముక్తః - శ్శివలోకే మహీయతే॥

తా॥ ఆవుయొక్క తోకవెండ్రుకలచే, చేయబడిన పవిత్రముతో నెవడుసం ధ్యావందనమును చేయునో వాడు సర్వపాపవినిర్ముక్తుడయి శివలోకమునందు కొని యాడబడుచున్నాడు. అట్టివాడు నిశ్చయముగా కైలాసమును పొందుచున్నాడు.

ఆచమనము.

ఓం కేశవాయస్వాహా= ప్రవృత్తియందు బ్రహ్మ విష్ణు ఈశ్వర రూపములుగా, లయమునందొకరుపరమాత్మగానుండుటయే స్వభావముగలవాడే కేశవుడు. అలాటివాడు నాపాపములన న్నిటిని నాశనముచేయుగాక.

ఓం నారాయణాయస్వాహా= ముక్తిస్థానమైనదియు, చైతన్యరూ పమయినదియే నారాయణుడు. అట్టివాడు నాపాపములను నశింపజేయుగాక.

ఓం మాధవాయస్వాహా= అజ్ఞానమును పోగొట్టువాడు మౌన ధ్యానయోగములచేపొందదగినవాడేమాధవుడు. అట్టివాడు నాపాపములను నాశనముచేయుగాక.

ఇట్లనే యిరువదినాలుగు నామములకు గలవు. కర్మనుఅనుష్టిం చుటకుపూర్వము మూడుమార్లు నీరుత్రాగి వరుసగా అష్టాంగస్పర్శ రూపక్రియల నొనర్చినవాడు శ్రీమన్నారాయణుని కృపకుసన్నిధు డై వేదచోదితకర్మలకు యోగ్యుడగుచున్నాడు.

ఉత్తిష్ఠన్తు భూతపిశాచాః ఏతేభూమిభారకాః- ఏతేషామవి రోధేన- బ్రహ్మకర్మ సమారభే॥

తా॥ శరీరమునకు అపయశస్సును తెచ్చు కామక్రోధాదులనే చెడ్డగుణములు నాయందుండి వెళ్ళిపోవునుగాక. ఈచెడ్డగుణములు పోవుటకుగాను సంధ్యావందన మును నేను మొదలుపెట్టుచున్నాను.

ప్రాణాయామ మంత్రము.

ఓంభూః- ఓంభువః- ఓగ్ సువః- ఓంమహః-ఓంజనః- ఓంత పః- ఓగ్ సత్యం- ఓంతత్సవితుర్వరేణ్యం- భర్గోదేవస్యధీమహి- ధీ యోయోనః ప్రచోదయాత్ - ఓమాపోజ్యోతీరసోమృతం బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥

ఓంకారము పరిపూర్ణమగు పరమాత్మ. అట్టిఆత్మ ఎల్లఐశ్వర్య ములతో కూడినవాడనియు, అన్నిటికన్న శ్రేష్టుడనియు, ఎల్లసుఖ ములకు కారణుడనియు, అన్నిటియందు ఉత్తముడై పూజింపదగిన వాడనియు, ఎల్లసృష్టికికర్తఅనియు, జ్ఞానస్వరూపుడనియుజ్ఞానానం దస్వరూపుడనియు, చెప్పబడును. అట్టి పూర్ణమయినదియు, జ్యోతి స్వరూపమైనదియు, సృష్టిస్థితిలయిములకు కారణమైనదియు, అజ్ఞా

నము పోగొట్టునదియు అయిన యేతేజస్సు మా తెలివిని ప్రేరేపించుచున్నదో ఆతేజస్సునుస్మరించెదము. ఆ తేజస్సు అన్నిటిని పరిపాలించునదియు, స్వయంప్రకాశస్వరూపమైనదియు, సుఖరూపమైనదియు నిత్యముక్తస్వరూపమైనదియు, ఎల్లఉత్పత్తికి ఆధారభూతమైనదియు, ఎల్లప్రపంచమునకు ఆధారమైనదియు, జీవన్ముక్తులుపొందదగిన పరమగమ్యస్థానముగానున్నది.

శ్రీమహావిష్ణొరాజ్ఞయా......... మమఉపాత్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వర ప్రీత్యర్థం.........సంధ్యాముపాశిష్యే.... అని సంకల్పము చేయవలెను.

ప్రథమమార్జన మంత్రము.

ఓం ఆపోహిష్టామయోభువః- తానఊర్జేదధాతన- మహేరణాయచక్షసే- యోవశ్శివతమోరసః- తస్యభాజయతేహనః- ఉశతీరివమాతరః- తస్మా అరఙ్గమామవో- యస్యక్షయాయజిన్వథ- ఆపోజనయథాచనః॥

తా॥ పరమాత్మస్వరూపమగు ఓఉదకములారా! జీవులకు సుఖసాధనమయిన మీరు మాకు అన్నమును ఇమ్ము. ఓపరమాత్మా! మంగళకరమైన మీఆనందమును ప్రేమగలతల్లులు బిడ్డలకు యెట్లుఆనందమును కలిగింతురో ఆలాగునసే యీజన్మమునమాకు ఆనందమును కలిగింపుము. అట్టి ఆనందమును మేము శీఘ్రముగా పొందెదము.

ఉదయమున చెప్పవలసిన మంత్రము.

సూర్యశ్చ మామన్యుశ్చ మన్యుపతయశ్చ, మన్యుకృతేభ్యః- పాపేభ్యోరక్షన్తామ్ యద్రాత్ర్యాపాపమకార్షమ్- మనసావాచాహస్తాభ్యామ్-పద్భ్యాముదరేణశిశ్నా- రాత్రిస్తదవలుమ్పతు- యత్కించదురితంమయి- ఇదమహమ్మామమృతయోనౌ సూర్యేజ్యోతిషి జుహోమిస్వాహా॥

తా॥ ఓసూర్యదేవుడా! క్రోధమువల్లను రాగద్వేషాదులవల్లను పుట్టిన పాపములనుండి నన్నురక్షించి కాపాడుమా! గడిచినరాత్రిఅంతయు మనస్సుతోను, నోటితోను, చేతులతోను, కాళ్ళతోను, కడుపుతోను, (అభక్ష్యభక్ష్యమువల్ల, కడుపు

చేసినపాపము) గుహ్యాంగముతోను, నేనుచేసిన యేపాపములుగలవో అట్టిపాపములన్నిటిని జగత్కారణమైనట్టి స్వయం ప్రకాశస్వరూపుడవైన నీయందే నేనుహోమముచేయుచున్నాను. అనినీయందు హుతమగు గాక. అనియీప్రార్థనమంత్రము యొక్క తాత్పర్యము. ఈమంత్రము పగలుచెప్పుటచేత రాత్రిచేసిన పాపములు నశించుచున్నవి.

మధ్యాహ్నము చెప్పవలసినమంత్రము.

ఆపఃపునన్తు పృథివీం పృథివీపూతా పునాతుమామ్- పునన్తు బ్రహ్మణస్పతి ర్బ్రహ్మపూతా పునాతుమామ్- యదుచ్ఛిష్టమభోజ్యం- యద్వాదుశ్చరితంమమ- సర్వంపునన్తు మామాపోసతాంచ- ప్రతిగ్రహగ్గ్ స్వాహా॥

తా॥ ఓఉదకమా! నీవు యీభూమినిశుద్ధి పవిత్రముచేయుము, నీవల్లనుపవిత్రతను పొందినభూమి నన్ను పవిత్రునిగా జేయుచున్నది. నేనుయెంగిలి తినియున్నను- తినకూడనిపదార్థములను భుజించినను, అన్నంయందు యితరమైన మాలిన్యపదార్థములు అంటియున్నను, అయోగ్యులువద్దనుండి అన్నము మొదలగు దానములుతీసుకొనియుండినను అట్టిపాపములనుండి విడిపించి నన్ను పవిత్రునిగా జేయుము అని యీమంత్రముయొక్క తాత్పర్యము.

సాయంత్రము చెప్పవలసిన మంత్రము.

అగ్నిశ్చమామన్యుశ్చ మన్యుపతయశ్చ మన్యుకృతేభ్యః- పాపేభ్యోరక్షన్తామ్-యదహ్నా పాపమకార్షమ్- మనసావాచాహస్తాభ్యామ్- పద్భ్యాముదరేణశిశ్నా- అహస్తదవలుమ్పతు- యత్కించదురితంమయి- ఇదమహం మామమృతయోనౌ- సత్యేజ్యోతిషి- జుహోమిస్వాహా॥

తా॥ రాత్రిభాగమందు అగ్నిస్వరూపుడవైయున్న ఓపరమాత్మా! క్రోధము చేతను చేయబడినపాపమువలన నన్నురక్షించి కాపాడుము. పగటియందు నేను మనస్సుచేతను, వాక్కుతోను, హస్తములతోను, పాదములచేతను, ఉదరముచేతను, గుహ్యాంగముతోను చేసిన యేపాపములుగలవో అట్టిపాపము లన్నిటిని సత్యనామకజ్యోతిస్వరూపుడవైన నీయందే హోమముచేయుచున్నాను. అవినీయందు హుత

ముగుగాక. అనియీమంత్రముయొక్క తాత్పర్యము. ఇదిరాత్రి జెప్పుటచేత పగలు చేయుపాపములు నశించుచున్నవి.

అర్ఘ్యప్రదానము.

అరుణ అనేద్వీపమందు దుర్మార్గులైన మందేహరాక్షసులు ఘోరమైనతపస్సుచేసి ప్రతిదినం సూర్యోదయం మొదలు సూర్యాస్తమయంవరకు సూర్యునితో యుద్ధముచేయునటుల బ్రహ్మదేవునివద్ద వరమునుపొంది ప్రతిదినము సూర్యగమనమునకు అడ్డము వచ్చుచూ సూర్యునితో యుద్ధముచేయుచున్నారు. గనుక మనము ప్రతిదినము గాయత్రీమంత్రముచేతను అర్ఘ్యప్రదానముయిచ్చిన యెడల అట్లువిడువబడిన ఉదకములయందు యెన్నిబిందువులుగలవో అన్ని బ్రహ్మాస్త్రములై ఆమందేహరాక్షసులను ఛేదించి సూర్యగమనమునకు అడ్డములేకుండా జేయుచున్నవి. అందునిమిత్తమే అర్ఘ్యప్రదానము పుట్టినది. అందువల్లను ప్రతిదినము ఆబ్రహ్మస్వరూపుడైన సూర్యునికి మనము సహాయమును చేయుచూ ఉన్నాము. మనుష్యులవలన అనగా (బ్రహ్మక్షత్రియవైశ్యులవలన) అట్టి సహాయమునుపొందిన సూర్యుడు ప్రతిదినము వారు జేయుపాపములనుండితొలగించి కాపాడుచున్నాడు. ఇందువలన జనులు చేయుపాపములనుండి విముక్తులగుచున్నారు.

మాధ్యాహ్నికార్ఘ్యప్రదాన మన్త్రము.

హగ్ంసశ్శుచిష ద్వసురన్తరిక్షసద్ధోతా వేదిష దతిథిర్దురోణసత్ నృషద్వరస దృతసద్వ్యోమ సదబ్జా గోజా ఋతజా అద్రిజా ఋతం బృహత్ ॥

తా॥ భగవంతుడు మూడులోకములయందు వ్యాపించినవాడై అజ్ఞానమునుపోగొట్టి సత్వాది గుణములచేత సమస్తజీవరాసులయొక్క హృదయమందుండువాడైమనసుఖము నిమిత్తము మేఘము, వర్షము, వృక్షములను సృష్టించుచున్నాడు గనుక అట్టిపరమాత్మను మనము మనసాధ్యానించుచుండవలెను. అనియీమంత్రముయొక్క తాత్పర్యము.

{ అర్ఘ్యప్రదానం అయినపిమ్మట యీమంత్రము చెప్పవలెను. }

ఉద్యన్తమస్తం యన్తమాదిత్యమభిధ్యాయన్ కుర్వన్ బ్రాహ్మణో విద్వాన్ సకలంభద్రమశ్నుతే- అసావాదిత్యో బ్రహ్మేతి బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి య ఏవం వేద అసావాదిత్యో బ్రహ్మ॥

తా॥ ఉదయించుచున్నట్టిన్ని, అస్తమించుచున్నట్టిన్ని స్వయంప్రకాశమయిన యే తేజస్సును ధ్యానించుచు ప్రదక్షిణ మొనర్చుచుంటిమో అట్టి ప్రజ్ఞానమే భగవంతునిగా తెలుసుకొనునట్టి జ్ఞాని అన్నివిధములయిన శుభములను పొందుచున్నాడు. ఈజ్యోతిస్వరూపమే బ్రహ్మఅని యెవడు తెలుసుకొనుచున్నాడో పరబ్రహ్మస్వరూపియై భగవంతుని పొందుచున్నాడు.

ఓంమిత్యేకాక్షరం బ్రహ్మ- అగ్నిర్దేవతా బ్రహ్మ ఇత్యార్షమ్- గాయత్రం ఛందం పరమాత్మం సరూపమ్- సాయుజ్యమ్ వినియోగమ్॥

తా॥ ఓం అనుప్రణవము ఏకాక్షరము, బ్రహ్మవాచకము. పరమాత్మ దేవత, పరమాత్మయే ఋషి, గాయత్రియే చంధస్సు. ఈమంత్రోచ్చారణముయొక్క ఫలితము పరమాత్మ తేజస్సునందు ఐక్యమగుటయే. ఇది ప్రణవాక్షరముయొక్క మంత్రోచ్చారణయొక్క మహాఫలితము. ''మిత్రస్యచర్షణీధృతః'' అనుమంత్రము చేత ప్రాతఃకాలమందును, ''ఆసత్యేన'' అనుమంత్రముచేతను మధ్యాహ్నమునందును, ''ఇమమ్మేవరుణః'' అనుమంత్రముచేతను సాయంకాలమునందు ఉపస్థానము జేయుచుండవలెను.

నోటు:— పైమంత్రములును వాటితాత్పర్యమును నాచే వేరేగా వ్రాయబడిన సంధ్యావందనమహత్తునందు వ్రాయబడియున్నది. అదిశీఘ్రకాలములో ముద్రించి ప్రకటింపజేయబడుచున్నది.

పరిషేచనక్రమము.

భోజనపదార్థములు వడ్డనఅయినపిమ్మట భుజించువాడు గాయత్రీమంత్రముచెపుతూ ఉదకముతో ఆపదార్థములను ప్రోక్షించి పగటివేళ ''సత్యంత్వర్తేన పరిషించామి'' అనియు, సాయంత్రము

"ఋతంత్వాసత్యేన పరిషించామి" అనియు చెప్పి అమృతమస్తు అని పుచ్చుకోవలెను.

మనుస్మృతి- ద్వితీయాధ్యాయము.

శ్లో॥ ఉపస్పృశ్య ద్విజోనిత్య - మన్నమద్యాత్సమాహితః।
భుక్త్వాచోపస్పృశేత్సమ్య - గద్భిఃఖానిచ సంస్పృశేత్ ॥ 53

శ్లో॥ పూజయే దశనంనిత్య - మద్యాచ్చైతద కుత్సయన్।
దృష్ట్వాహృష్యేత్ప్రసీదేశ్చ - ప్రతినందేశ్చ సర్వశః॥ 54

శ్లో॥ పూజితంహ్యశనం నిత్యం - బలమూర్జంచయచ్ఛతి।
అపూజితంతు యద్భుక్త - ముభయంనాశయేదిదమ్॥ 55

తా॥ బ్రహ్మక్షత్రియవైశ్యులు ప్రతిదినము భుజించునపుడు కాళ్ళుచేతులుకడుగుకొని ఆచమనముచేసి అన్నమును పూజించి వెనుక పరిషేచనముచేసి భుజింపవలయును. ప్రతిదినము భుజించెడు అన్నము పరబ్రహ్మస్వరూపముగావున దానిని తిరస్కరించక పూజించి సంతోషముతో పొగడి భుజించవలెను. అన్నమును పూజించి భుజించిన ధైర్యమును బలమును నిచ్చుచున్నది. నిందించిన నారెంటిని నాశనము చేయుచున్నది.

{అన్నం త్రిమూర్త్యాత్మకమని తైత్తరీయోపనిషత్తు
తృతీయప్రశ్నయందుగల ప్రమాణము.}

శ్రుతి॥ అన్నం బ్రహ్మేతివ్యజానాత్ - అన్నాద్ధ్యేవ ఖల్విమాని భూతానిజాయంతే అన్నేనజాతాని జీవన్తి అన్నం ప్రయన్త్యభిసంవిశన్తీతి తద్విజ్ఞాయ పునరేవవరుణం పితరముపససార అధీహిభగవోబ్రహ్మేతి తగుంహోవాచ తపసాబ్రహ్మ విజిజ్ఞాసస్వ తపోబ్రహ్మేతి సతపోతప్యత సతపస్తప్త్వా అన్నంననిన్ద్యాత్ తద్వ్రతమ్ ప్రాణోవాఅన్నమ్ శరీరమన్నాదమ్ ప్రాణేశరీరమ్ ప్రతిష్ఠితమ్ శరీరేప్రాణఃప్రతిష్ఠితః తదేతదన్నమన్నే ప్రతిష్ఠితమ్ సయఏతదన్నమన్నేప్రతిష్ఠితం వేదప్రతితిష్ఠతి అన్నవానన్నాదో భవతిమహాన్భవతి ప్రజయాపశుభిర్బ్రహ్మవర్చసేన మహాన్కీర్త్యా॥

శ్లో॥ దేవయజ్ఞోభూతయజ్ఞః - పితృయజ్ఞస్తథైవచ।
నృయజ్ఞోబ్రహ్మయజ్ఞశ్చ - పంచయజ్ఞాఃప్రకీర్తితాః॥

తా॥ పంచయజ్ఞములు చేయనివాడు బ్రహ్మహత్యచేసినవాడని పెద్దలుచెప్పుచున్నారు. గనుక బ్రహ్మక్షత్రియవైశ్యులు ప్రతిదినము దేవయజ్ఞము, భూతయజ్ఞము, పితృయజ్ఞము, మనుష్యయజ్ఞము, బ్రహ్మయజ్ఞము యీపంచయజ్ఞములు చేయుచుండవలెను.

అతిథిపూజ.

శ్లో॥ అద్భిశ్చవాక్యైశ్చమనోరమైశ్చ - పుష్పైఃఫలైరంజలిభిఃతృణైశ్చ। ఏతేనదేవానతిథీన్ పితౄంశ్చహ్యభ్యర్చయేద్యస్యతునాస్తి సంపత్ ॥

తా॥ ఎవనికి కలిమిలేదో వాడు ఉదకముచేతను, మాటలచేతను, పుష్పములచేతను, ఫలములుచేతను, అతిథులను, దేవతలను, పితృదేవతలను పూజింపవలయును.

దానవిషయః

శ్లో॥ అపాత్రేవాపియద్దత్తం - దహత్యాసప్తమంకులమ్।
హవ్యందేవానగృహ్ణన్తి - కవ్యఞ్చపితరస్తథా॥

తా॥ దానార్హుడు కానివానియందిచ్చబడునో అది యేడుపురుషాంతరముల పర్యంతము వంశమును కాల్చుచున్నది. అపాత్రునియందివ్వబడిన హవ్యమును దేవతలును, కవ్యమును పితృదేవతలును గ్రహింపరు.

శ్లో॥ వేదవిద్యావ్రతస్నాతే - శ్రోత్రియేగృహమాగతే।
క్రీడంత్యోషధయస్సర్వా - యాస్యామఃపరమాంగతిమ్॥

శ్లో॥ నష్టశౌచేవ్రతభ్రష్టే - విప్రేవేద వివర్జితే।
దీయమానంరుదత్యన్నం - కిమ్మయాదుష్కృతంకృతమ్॥

తా॥ వేదము నేర్చియున్న శ్రోత్రియుడు గృహమునకు వచ్చినపుడు సమస్తములగు భక్ష్యాహారములైన ద్రవ్యములు ఉత్తమగతిని పొందెదమని సంతోషించుచున్నవి. శౌచరహితుడై వ్రతభ్రష్టుడై వేదముచదువని బ్రాహ్మణునికియ్యబడిన అన్నము నాచేనేమిపాపము చేయబడినది అనియేడ్చుచున్నది.

తా॥ అన్నమువల్లనే సమస్తజీవరాసులు పుట్టుచున్నవి. అన్నమువల్లనే సమస్తజీవరాసులు వృద్ధిఅగుచున్నది. అన్నమువల్లనే సమస్తజీవరాసులు లయమునుపొందుచున్నవి. బ్రహ్మ విష్ణు రుద్రాంశలు మూడును అన్నమందె యున్నవి. అట్టి త్రిమూర్త్యాత్మకమైన అన్నమును ప్రతిదినము బ్రహ్మక్షత్రియవైశ్యులు పరిషేచనము చేయనిది భుజింపరాదు.

ఉత్తరపరిషేచనము.

ఈచిన్నకర్మవల్లనే వేదము ఎటువంటిగొప్పసిద్ధాంతము బోధించుచున్నదో ఆలోచించుడి. కర్మలు ఆవశ్యకములు కానని అనువారు ఈ కర్మయొక్క తాత్పర్యమును గ్రహించిరేని అట్టివాదము జేయరనిముఖ్యముగా నమ్ముచున్నాము. గనుక మీరు ఈకర్మయందు చెప్పంబడు మంత్రముయొక్క అర్థమును గ్రహించి ఈకర్మను,తప్పక చేయవలెను. ఈకర్మ చేయుటకు బహుఅల్పకాలము పట్టును. కావున మంత్రసహితముగా యథావిధిగ జరుపవలెను. ప్రతిదినము తానుఒక్కడే భుజించి సంతోషింపరాదు. రౌరవనరకమందు అర్బుదసంఖ్యగా బడియున్న దీనులైయున్నయాచకులకుకూడా ఆహారమునివ్వవలసియున్నది. అదియెట్లు అనగా భోజనానంతరమందు చేతులో గంగవుంచుకొని ఈ మంత్రము చెప్పుచూ విడువవలెను.

"అమృతాపిధానమసి రౌరవేపుణ్యనిలయే పద్మార్బుదనివాసినామ్ అర్థినాముదకందత్తమక్షయ్యముపతిష్ఠతు॥"

తా॥ రౌరవనరకమందు అర్బుదసంఖ్యగా పడియున్న దీనులైన అట్టియాచకులకు ఈఉదకము అమృతస్వరూపమై వారికి అక్షయమగుగాక॥ అనిదీనితాత్పర్యము. ఉదకస్వరూపముగానున్నట్టి యీ అమృతమును రౌరవనరకమందుపడియున్నట్టియాచకులు పుచ్చుకొని తృప్తినిబొంది సంతోషింతురు. ప్రతిదినమును ఇన్నికోట్లప్రాణులను సంతోషింపజేసిన మహాఫలము బ్రహ్మక్షత్రియవైశ్యులను ఈయకర్మలుచేతనే గలుగుచున్నవి.

ఇతిహారీతస్మృతౌ ధర్మశాస్త్రే.

శ్లో॥ పంచయజ్ఞపరిత్యాగీ - బ్రహ్మహేత్యుచ్యతేబుధైః।
కురాందహరహస్తస్మా - త్పంచయజ్ఞాన్సమాచరేత్॥

శ్లో॥ పితుశ్శతగుణందానం - సహస్రంమాతురుచ్యతే।
భగిన్యాశ్శతసాహస్రం- సోదరేదత్తమక్షయం॥ 2

బృహస్పతిస్మృతి

శ్లో॥ అమావాస్యాపితాప్రోక్తో - మాతాచద్వాదశీమతా।
అయనేచభగిన్యౌద్వే - వ్యతీపాతస్తు సోదరః॥ 1

శ్లో॥ శ్రోత్రియాయకులీనాయ - వినీతాయతపస్వినే।
వృత్తస్థాయదరిద్రాయ - సర్వభూతహితాయచ॥ 3

శ్లో॥ ఈదృశాయనరవ్యాఘ్ర దత్తమల్పంశచీపతే।
కలంతారయతేదాతు - సప్తసప్తచసప్తచ। 4

తా॥ అమావాస్య తండ్రిఅని, ద్వాదశి తల్లిఅని రెండైనములు సోదరీలని వ్యతీపాతము సోదరుడని చెప్పబడినది తండ్రికి యిచ్చినదానము నూరుగుణములు గలదిగను తల్లికిచ్చినదానము సహస్రగుణములు గలదిగను సోదరీలకిచ్చినదానము నూరువేలగుణములు గలదిగను సోదరునకియ్యబడినదానము తరగనిఫలముగలదిగను చెప్పబడుచున్నది. ఓశచీపతి, సత్కులమందు జన్మించినవాడును తపోవంతుడును వ్రతస్థుడును సర్వభూతహితుడును ఈలాటి గుణసంపన్నుడైన దరిద్రునికొరకు నియ్యబడినదానము దాతసంబంధమైన యిరువదియొక్క కలమును తరింపజేయుచున్నవి.

మనకు ప్రతిదినము అజ్ఞానకృతముచేత సంభవించుచున్న దోషపరిహారార్థము భగవంతునిగూర్చి ప్రార్థించుటలో సంధ్యావందనమంత్రములుచేతనే ప్రార్థించవలెను. అట్టిమంత్రములు శాస్త్రవిధిగా ఉపనయనము చేసికొనినవారికే ఉపదేశించబడును. అట్టిపాపములు నివృత్తికొరకు ఉపనయనమే ప్రధానమైయున్నది. అట్లుశాస్త్రవిధిని ఉపనీతుడు కాకపోవడమువల్ల కర్మసిద్ధి కలుగకపోవడమున్నూ అజ్ఞానకృతదోషములు నశింపుకాకపోవడమున్నూ సంభవించుచున్నది. మనపాపములు నశింపుజేయుమని భగవంతున్ని గురించి ప్రార్థించుటలో బ్రహ్మక్షత్రియవైశ్యులు మంత్రములుచేతనే భగవంతున్ని ధ్యానించవలెనుగాని మాటలుచేతను ధ్యానించినాఫలము లేదని పండితుల ఉమామహేశ్వరశాస్త్రిగారు చెప్పినారు యెందు

వల్లననగా యిందుకు ప్రమాణం శ్లో॥ దైవాధీనంజగత్సర్వం - మం
త్రాధీనంతుదైవతం। తన్మంత్రంబ్రాహ్మణాధీనం - బ్రాహ్మణోమ
మదేవత॥ ఈజగత్తుయావత్తు దైవాధీనం అయిఉన్నది. ఆదైవము
మంత్రాధీనమైయున్నాడు. గనుక మనము అట్టిమంత్రములచేతనే
భగవంతుణ్ని ధ్యానించవలెను.

శ్లో॥ వైదికేనైవమార్గేణ - పూజయేత్పరమేశ్వరమ్।
అన్యథానరకంయాతి - కల్పకోటిశతత్రయమ్॥
శ్లో॥ ధ్యాయేత్తుమనసావాచా - జపేన్మంత్రాన్సువైదికాన్।
ఏవంవిదిత్వాసత్కర్మ - భోగార్థంపరమాత్మనః॥

తా॥ భగవద్భక్తులగు బ్రాహ్మణక్షత్రియవైశ్యులు వేదోక్తమార్గముచేతనే పర
మేశ్వరుని బూజింపవలయును. అట్లు పూజించనియెడల అనేక మహాయుగములు ప
ర్యంతము నరకము పొందుచున్నారు. ఈలాగున పరమాత్మయొక్క సత్కర్మను ఇ
హపరలోక భోగసాధనమని దెలుసుకొని వేదోక్తమంత్రములచే మనస్సునధ్యానము
ను వాక్కుచే జపమును చేయవలెను.

పారాశరీయే.

శ్లో॥ అగ్నికార్యపరిభ్రష్టా - స్సంధ్యోపాసనవర్జితాః।
వేదంచైవానధీయానా - స్సర్వేతేవృషలాస్మృతాః॥
శ్లో॥ తస్మాద్వృషలభీతేనా - బ్రాహ్మణేన విశేషతః।
అధ్యేతవ్యోప్యేకదేశో - యదిసర్వం నశక్యతే॥

తా॥ ఔపాసనము సంధ్యావందనము చేయనివారును వేదము చదువనివారును
శూద్రులనబడుదురు. కావున శూద్రత్వమునకు వెరచిన (ద్విజులు) బ్రహ్మక్షత్రియ
వైశ్యులు వేదము అంతయు జదువుటకు సాధ్యము గాకున్న కొంతయైన వేదము ముఖ్య
ముగ జదువుకొనవలయును.

శ్లో॥ సంధ్యాయేనానవిజ్ఞాతా - సంధ్యాయేనానుపాసితా।
ఇహైవజన్మనిశూద్రత్వం - మృతశ్వానోభిజాయతే॥

తా॥ యెవరుసంధ్యావందనమును ఉపదేశమునుపొందరో, ఉపదేశమును పొం
ది యెవరుఆచరించరో అట్టివారు ఇహమందు శూద్రత్వమునుపొంది మరణముజెందిన
పిమ్మట శ్వానమై జన్మింతురు.

వేదసారము సంధ్యావందనమైయున్నది. అట్టిసంధ్యావందనమం
త్రములచేత మనము భగవంతుని ప్రార్థించుచున్నయెడల తనకులం
తమందు మోక్షముఇచ్చునటుల భగవంతుడు కరుణారసపరిపూర్ణుడై
అనుగ్రహించుచున్నాడు. అట్టిమోక్షమును ఇచ్చే యిట్టిమహత్తుగల
సంధ్యావందనమును, గాయత్రీమంత్రమును, వేదమును, ద్విజులలో
కొందరు బహుసైరస్యముగాచూచుచూ ఆచరించుటలేదు, కారణ
మేమనగా.

బృహత్పారాశరీయే.

శ్లో॥ సర్వేధర్మాః కృతేజాతాః - సర్వేనష్టాఃకలౌయుగే।
చాతుర్వర్ణ్యసమాచారం - కించిత్సాధారణంవదేత్॥
శ్లో॥ యుగేయుగేచయేధర్మా - స్తత్రతత్రచయేద్విజాః।
తేషాంనిందానకర్తవ్యా - యుగరూపాహితేద్విజాః॥

తా॥ కృతయుగమునందు సర్వధర్మములు సంపూర్ణముగ నమష్టింపబడి కలి
యుగమునందు నన్నియు నశించును గనుక ద్విజులైన బ్రాహ్మక్షత్రియవైశ్యులు
ఆయాయుగరూపులై ఆయాయుగధర్మములను అనుసరించియుంటున్నారుగనుక నొ
కరినొకరు నిందించుకొనకూడదు.

యుగానుసారముగా నిర్ణయించిన ధర్మములు.

శ్లో॥ తపఃపరం కృతయుగే - త్రేతాయాం జ్ఞానముచ్యతే।
ద్వాపరేయజ్ఞమిత్యాహు - ర్దానమేవ కలౌయుగే॥

తా॥ కృతయుగమునకు తపస్సు త్రేతాయుగమునకు ఆత్మజ్ఞానము ద్వాపర
యుగమునకు యజ్ఞము కలియుగమునకు దానము యివిముఖ్యధర్మములైఉన్నవి.

మనము ప్రతిరోజున చేయుచున్న పాపములనుంచి తొలగిం
చి పవిత్రునిగాజేయుటకున్నూ అంతమందుస్వర్గమునిచ్చుటకున్నూ
ఉపనయనకర్మయున్నూ సంధ్యావందనమున్నూ పుట్టినవి. అట్టికర్మ
చేయడమువల్లను సంధ్యావందనము చేయడమువల్లను యేమిప్రమా
దించునోఅని కొందరుభయపడి మానివేయుచున్నారు. భగవంతు
ణ్నిగురించి మనము ఏకర్మలుచేసినా ఏకాలమందు ప్రార్థించినా

అందువల్ల యేవిధమైన ప్రమాదములుగాని ప్రత్యవాయువుగాని యంతమాత్రము లేవని రూఢిగా నమ్మవలెను. తెలియకగాని ఆచారము లేదనిగాని అశాస్త్రీయముగా జరిగించిన ఉపనయనకర్మకు శ్రుతిస్మృతులయందు ప్రాయశ్చిత్తము విధించబడియున్నదిగాని ప్రమాదములు విధించబడియుండలేదు. ఇదివరకు తెలియకగాని ఆచారము లేదనిగాని అశాస్త్రీయముగా ఉపనయనము గావించినవారికి కావలెననికోరినచో పరాశరస్మృతియందు ప్రాయశ్చిత్తము విధించబడియున్నది.

యుగానుసారముగా ఏర్పరచిన స్మృతులు.

శ్లో॥ కృతేతుమానవాధర్మా - త్రేతాయాం గౌతమాస్మృతాః।
ద్వాపరేశంఖలిఖితాః - కలౌపారాశరస్మృతాః॥

తా॥ కృతయుగంబున మనుధర్మంబులును - త్రేతాయుగంబున గౌతమధర్మంబులును - ద్వాపరయుగంబున శంఖలిఖితధర్మంబులును - కలియుగంబున పరాశరధర్మంబులును ప్రచురముగ ఆచరింపబడుచున్నవి. గనుక యీ కలియుగమందు పరాశరస్మృతిధర్మంబులు నందరును ననుసరించవలెను.

వైశ్యులు కర్మలన్నియు వేదోక్తముగా చేయవలెనని శ్రుతిస్మృతులన్నియును కలియుగమునందు ఆచరించవలసిన పరాశరస్మృతియును ఘోషించుచుండగా అట్లుచేసినయడల ప్రత్యవాయువు కలదేమో అని ఏలాగు ఊహించెదరు.

శ్రు॥ తన్నసర్వాణివాభిప్రపద్యేత - బ్రాహ్మణో వైవరాజన్యోవా వైశ్యోవా తేహియజ్ఞియాః॥

ఇత్యాదిశ్రుతులయొక్క అర్థమును ఆత్మూరిహవిర్యాజిలక్ష్మీనరసింహసోమయాజిగారు గ్రహించి యజ్ఞముచేయుటకు సంకల్పించి యజ్ఞముచేసెను. తనపూర్వులు చేయనియీయజ్ఞమును తాను చేసినందుకు తనకుగాని తనకుటుంబమునకు గాని అట్టిప్రమాదములు ఏమైనా సంభవించినవా అట్లుఏమిలేదు. ఆచారమనగా శ్రుతిస్మృతులయందు విధించబడియున్న ధర్మములనుఆచరించు సదాచారము.

ఆధర్మములను యెవరు ఆచరించినను యెప్పుడు ఆచరించినను అవి ఆచారమయేయున్నవి. అందువల్ల ఏవిధమైన ప్రమాదములుగాని ప్రత్యవాయువుగాని ఉండదు. తనపూర్వులు శ్రుతిస్మృతులకు వ్యతిరేకమైన ఆచారమును కల్పించి దాన్ని అనుసరించియున్నను పిమ్మట అది ఆచారముకాదని తెలుసుకొనినపుడు దానినివిడువవచ్చును. అందువల్ల పాపములేదు.

శ్లో॥ యేనాస్యపితరోయాతా - యేనయాతాః పితామహాః।
ద్విజస్తమేవానుచరే - ధన్యతాపతితోభవేత్।
భ్రష్టోయస్స్వాశ్రమాచారా - త్పతితస్సోభిధీయతే॥

తా॥ తమతాతలు మొదలగువారు యేధర్మములను రక్షింపుచుండిరో అట్టిధర్మములను తామును రక్షింపవలయును. వానినుల్లంఘించి విపరీతనూతనాచారములను అవలంబింతురేని పతితులగుదురు. (ప్రాచీన) కులాచారధర్మములకు నాశనము చేసిన వారికి కులక్షయమగుగాక యని పితృదేవతలు శపింతురనియు కులాచారధర్మములను నతిక్రమించనివారికి గోత్రవృద్ధినిచేతురనియు స్మృతులు చెప్పుచున్నవి.

విజయనగరంలో ఉన్న వైశ్యులలో కొందరియిండ్లయందుజరిగేశుభకార్యములు ప్రాచీనమునుండి విధ్యుక్తముగానేచేయుచున్నారు. వైశ్యశాఖలోవారైన త్రైవర్ణికులుకూడా వారియిండ్లలోజరిగేవివాహము ఉపనయనములు శాస్త్రవిధిని జరిగించుచున్నారు వారిపూర్వులు అట్లుజరిగించియుండరు. అయిననుకర్మసిద్ధికొరకు వీరుశాస్త్రవిధిని జరిగించిరి. ఇపుడు క్రొత్తగాజరిగించిన వీరికిఏవిధమైనప్రమాదములులేవు. ఒకప్పుడు ఏదైనను కష్టసుఖములు వచ్చినను అవికర్మానుసారముగా వచ్చినట్లు ఊహించవలెనుగాని అగ్నిప్రతిష్టచేసిశాస్త్రవిధిగా వివాహఉపనయనములు జరిగించినందువల్లను వచ్చినట్లు ఊహించకూడదు. అట్లనే అశాస్త్రీయముగ వివాహఉపనయనములు జరిగించుచున్నవారికికూడా కర్మానుసారంగా కష్టసుఖములువచ్చుచునేయున్నవి. అట్టిస్థితిలో శాస్త్రీయకర్మలుచేసినవారికే కష్టసుఖములువచ్చునని యెట్లుఅనగలరు. అట్లు చేయుమనే శ్రుతిస్మృతులు

విధించుచున్నవి.

గనుక ఆర్యవైశ్యులారా! కర్మభూమిఅయిన యీభరతఖండమందు మానవజన్మమెత్తియు అందులో కర్మతోకూడినగొప్పదగు ద్విజజన్మమెత్తియు అందులో పురుషజన్మమెత్తియు కలుషములను పోగొట్టి అంతమందు మోక్షమునిచ్చే శాస్త్రీయకర్మలనువిడచి అశాస్త్రీయకర్మలనుజేయుట న్యాయంకాదు. న్యాయమార్గ ప్రవర్తకులైనమూరు శ్రుతిస్మృతులననుసరించి శాస్త్రవిధిగాకర్మలుజరుపుకుందురని నాముఖ్య అభిప్రాయము.

తానుభరతఖండమందు గొప్పజన్మమెత్తియున్నను తనకుప్రతిదినముసంభవించుచున్న అజ్ఞానకృతదోషములు నశింపుచేసి పవిత్రునిగాజేయునట్టి గొప్పమంత్రములుచేత భగవంతుణ్ని ధ్యానించి అట్టి దోషములును నివృత్తిచేసుకోలేనియెడల శాస్త్రరీత్యాతనభార్యాచేసినపాపములలో సంగోరు తనకు చుట్టుకొనుచున్నవి. ఆదోషములను కూడా తానువెట్లు నశింపుచేసుకొనగలడు? భర్త చేసిన సుకృతములో సంగోరుభార్యకు జెందిపోవుచున్నది. భార్యచేసిన పాపములలో సంగోరు భర్తకు జెందిపోవుచున్నది. ఎందువల్లననగా:—సృష్టిప్రారంభమందు పరమాత్మను మొదట సృష్టి అంతయును ద్వంద్వములుగానే సృజించెను. సృష్టిలో ఏవస్తువునునముచూచినను అదిఒకవస్తువుగా కనబడుచున్నను అదిఒకవస్తువుకాదు. ద్వంద్వముగానున్నదనే భావించవలెను. ఒకవస్తువున్నట్లుభావించితిమేని అదే పరమాత్మఅని నమ్మవలెను. పరమాత్మను విసహాయించి ప్రపంచసృష్టియందు ఒకవస్తుసృష్టిలేదు వస్తురూపకముగా సమస్తవస్తువులు ద్వంద్వరూపకముగానే సృష్టిఅగుచున్నది. మనుష్యరూపకముగానున్న ద్వంద్వములుకూడా ఏజన్మమెత్తినను ఒకటేజన్మమైయున్నది. ఈద్వంద్వమునుగూర్చి వివాహములలో చెప్పుచున్నవియేమనగా:—

శ్రు॥ తతోనదేవాంద్వంద్రిమింద్రేణ దేవతాస్వస్థాంతే ద్వంద్వంవైమిధునం తస్మాద్ద్వంద్వాన్ మిధునంప్రజాయతే ప్రజాత్యై ప్రజా

యుతే ప్రియా చ ధర్మ్య ఏవం వేద॥

తా॥ పార్వతి పరమేశ్వరుడు, లక్ష్మి విష్ణు, సరస్వతి బ్రహ్మ, వీరుద్వంద్వములు. ఆద్వంద్వములయందు ఏధర్మగుణములుగలవో యీద్వంద్వమందుకూడా అట్టిధర్మమే ప్రవర్తించియుండునుగాక అనితాత్పర్యము.

తనకు ప్రతిదినము సంభవించుచున్నట్టిన్ని తనభార్యావల్లతనకు ప్రతిదినము సంభవించుచున్నట్టిన్ని దోషములు సంధ్యావందనమువల్లను గాయత్రీజపమువల్లను నశించుచున్నవి గావున అట్టిగాయత్రీ ఉపదేశమును పొందుటకు ప్రధానకర్మ ఉపనయనమైయున్నది. అట్టి ఉపనయనకర్మ శ్రుతిస్మృతి ఆజ్ఞలను అనుసరించి చేయవలెను. శ్రుతిస్మృతిమమైవాజ్ఞా? శ్రుతిస్మృతులు నాఆజ్ఞలైయున్నవని భగవంతుడు చెప్పెను. వాటిని మనము తిరస్కరింపరాదు. గవర్నమెంటువారు మనదేశమందు ఒకచట్టము నిర్ణయించి ఆప్రకారంనడువుమని ప్రజలుకు ఆజ్ఞయిచ్చిన ఆప్రజలు ఆప్రకారమే నడుచుకొనుచున్నారు. అట్టిస్థితిలో భగవంతుడు నిర్ణయించిన శ్రుతిస్మృతులచే ఆజ్ఞలను మనమెట్లు తిరస్కరించి నడువగలము? అట్లుతిరస్కరించి నడిచినఫలమేమి? పాపసమూహములు [illegible]కుండా ఉండడమే. గవర్నమెంటు చట్టములుయందుఉన్న భయభక్తులు భగవంతునిచట్టములైయున్న శ్రుతిస్మృతులయందుకూడా ఉంచవలెను.

శ్లో॥ తస్మాద్యత్నేనకర్తవ్యం - శ్రుతిస్మృత్యుదితంహితత్।
నిత్యనైమిత్తికంకామ్యం - తథాస్వర్గాది సాధనం॥

తా॥ గనుక వేది శ్రుతిస్మృతులలో జెప్పబడుచున్నదో దాన్ని ప్రయత్నముతోటి చేయవలసినది. అటువలెనే స్వర్గాదిసాధనమైన నిత్యనైమిత్తిక కామ్యాదికర్మలను చేయవలసినది

—కర్మలనుగురించి గీతాశాస్త్రప్రమాణములు.—

భగవద్గీత ౩ అధ్యాయం కర్మయోగము.

శ్లో॥ సహయజ్ఞాఃప్రజాస్సృష్ట్వా - పురోవాచ ప్రజాపతిః।
అనేనప్రసవిష్యధ్వ - మేషవోస్త్విష్టకామధుక్॥ 10

తా॥ బ్రహ్మదేవుడు యజ్ఞములతోగూడ మూడువర్ణములవారిని సృష్టించి వారలను జూచి ఓప్రజలారా? ఈయజ్ఞములను చేయుచు ఉత్తరాభివృద్ధిని పొందుడు. ఈయజ్ఞములు మీకోరికలనన్నిటిని యిచ్చునని సృష్టికాలమందే చెప్పెను.

శ్లో॥ నమేపార్థాస్తికర్తవ్యం - త్రిషులోకేషుకించన।
నానావాప్తమవాప్తవ్యం - వర్తఏవచకర్మణి॥ 22

తా॥ ఓపార్థా సర్వేశ్వరుండైన నాకుఅనుష్టేయమైనకర్మము ఈమూడులోకములయందు ఏమియులేదు. ఇదివరకుబొందబడనదియును, ఇకమీద పొందబడునదియును లేదు. అయినను శాస్త్రీయమైన కర్మానుష్ఠానమందే నిరతుడనైయున్నాను.

శ్లో॥ ఉత్సీదేయురిమేలోకా - నకుర్యాం కర్మచేదహమ్।
సంకరస్యచ కర్తాస్యా - ముపహన్యామిమాఃప్రజాః॥ 24

తా॥ ఓ అర్జునా కర్మములను నేనుచేయకపోతినేని జనులు తమకునిహితమైన కర్మలనువిడిచి చెడిపోవుదురు. గనుకవర్ణసంకరమునకు నేనుకర్తనగుదును అందువలన యీజనులందరిని చెరచినవాడనగుదును.

జనులు యావన్మంది సర్వేశ్వరునిగూర్చి కర్మలుచేయుచుండగా ఆసర్వేశ్వ[illegible]శ్వరునిగురించి కర్మచేయవలసియున్నది. కర్మభూమిఅయిన యీభరతఖండమందు మనుష్యరూపముతో సంచరించుచున్నప్పుడు జనులుతననుచూచి చెడిపోవుదురని అట్లు చెడకుండా తానుమనుష్యులనుగురించి కర్మనుచేయుచున్నట్లు చెప్పుచున్నాడు.

— సాంఖ్యయోగమును గురించి —

భగవంతుణ్ని చేరుటకు రెండు మార్గములు ఏర్పరచినారు. మొదటిది జ్ఞానమార్గము, రెండవది కర్మమార్గము.

శ్లో॥ లోకేస్మిన్ ద్వివిధానిష్టా - పురాప్రోక్తామయానఘ।
జ్ఞానయోగేన సాంఖ్యానాం - కర్మయోగేనయోగినాం॥ 30

తా॥ ఓఅర్జునా జ్ఞాననిష్టఅనియు కర్మనిష్టఅనియు రెండువిధములైననిష్టలుగలవు. వానిలోకర్మయోగులకు కర్మయోగమందు ఆత్మసాక్షాత్కారము చేసెడి సాంఖ్యులకు జ్ఞాననిష్టయందును అధికారముగలదు.

సాంఖ్యులనగా ఆత్మానాత్మవివేకముగలవారు అట్టిసాంఖ్యులు మహావాక్యముల ననుసరించియుందురు. వారు యీమాయాసంసారమును మానాభిమానమును విడిచి "అహంబ్రహ్మాస్మి- త్వంబ్రహ్మాసి- అనయోరంతరంనవిద్యతే- త్వమేవాహమహమేవత్వం" యిత్యాది మహావాక్యముల ననుసరించి జ్యోతిస్వరూపుడై "జ్యోతిజ్వలతి బ్రహ్మఅహమస్మి, అహమస్మీబ్రహ్మ అహమస్మి" అనుఆత్మానాత్మవివేకముగలవాడై జ్యోతిస్వరూపుడై స్వయంప్రకాశస్వరూపుడై జరామరణవర్జితుడై సచ్చిదానందస్వరూపుడైయుండును. అట్టివానికి యీకర్మలుతో పనిలేదు. బ్రహ్మ- విష్ణు- రుద్రుడు- సూర్యుడు- దుర్గ గాయత్రిదేవత యీమొదలగువారిని తాను అరాధించనక్కరలేదు. తానే జ్యోతిస్వరూపుడైయున్నప్పుడు యీకర్మలుగాని యీప్రపంచముగాని యెక్కడఉన్నవి?

—భగవద్గీత 4 అధ్యాయం- జ్ఞానయోగం—

శ్లో॥ యథైధాంసిసమిద్ధోగ్ని - ర్భస్మసాత్కురుతేర్జున।
జ్ఞానాగ్నిస్సర్వకర్మాణి - భస్మసాత్కురుతేతథా॥ 37

శ్లో॥ నహిజ్ఞానేనసదృశం - పవిత్రమిహవిద్యతే।
తత్స్వయం యోగసంసిద్ధః . కాలేనాత్మనివిన్దతి॥ 38

తా॥ అర్జునా చక్కగా ప్రజ్వలించుచున్న అగ్నిహోత్రము పెద్దరాశియైన కట్టెలను భస్మముచేసినరీతిగ ఆత్మజ్ఞానస్వరూపమైన అగ్నిహోత్రము సమస్తప్రారబ్ధకర్మలను భస్మముచేయును. ఈలోకమునందలి పరిశుద్ధమైన వస్తువులలో జ్ఞానమునకుసమానమైనది యింకొకటి ఏదియులేదు. యోగసంసిద్ధిగలవాడు కాలక్రమమున సుజ్ఞానమును స్వయముగానే పొందుచున్నాడు.

స్వయంప్రకాశస్వరూపుడై జరామరణవర్జితుడై సచ్చిదానందస్వరూపుడై ఉండుటకు పైనజెప్పినరెండుమార్గములలో మొదటిమార్గముమంచిది. అది మేడ[illegible]వంటిది. ఆరోహణనవెళ్ళడమే శ్రేష్టము. అట్లు వెళ్ళలేమని తోచినప్పుడు యీకర్మమార్గముచిన్న సోపానమంటిది

యీకర్మమార్గమును అనుసరించి భగవంతుణ్ని ధ్యానించి చేరవలసి యున్నది. ఈ రెండుమార్గములలో నేమార్గమునైనా భగవంతుణ్ణి గురించి ప్రార్థించి సమీపించవచ్చును మరియేమార్గమును ధ్యానించి చేరగలము?

భగవద్గీత 3 అధ్యాయం

శ్లో॥ కర్మణైవహిసంసిద్ధి - మాస్థితాజనకాదయః।
లోకసంగ్రహమేవాపి - సంపశ్యన్ కర్తుమర్హసి॥ 20

తా॥ జనకుడు మొదలైన రాజఋషులు నిష్కామ్యకర్మలుచేతనే జ్ఞానసిద్ధిని పొందిరి. కర్మవలన ఉపయోగములేకపోయినను కర్మాసక్తిగలవారిని కర్మయందు ప్రవర్తింపజేయుటకు ఈకర్మనీకు ప్రయోజనము కాగలదు. అని అర్జునునికి ఉపదేశించెను. జనకుడు మొదలైన రాజఋషులు నిష్కామ్యకర్మచేయుచూ అట్టి నిష్కామ్యకర్మచేతనే మోక్షమును పొందిరని అవతారస్వరూపుడైన భగవంతుడు చెప్పెను.

కర్మలు రెండువిధములుగానున్నవి. నిష్కామ్యకర్మ, కామ్యకర్మ, అని రెండువిధములుగానున్నవి. నిష్కామ్యకర్మకులకు మోక్షములభించుచున్నది. కామ్యకర్మకులకు స్వర్గాదిభోగములు ప్రాప్తించును. కొంతకాలము స్వర్గాదిభోగములను అనుభవించి తిరిగి యీభూమియందు జన్మింతురు. ఇందుకు ప్రమాణం.

భగవద్గీత 9 అధ్యాయం
రాజవిద్యా రాజగుహ్యయోగము

శ్లో॥ తేతంభుక్త్వాస్వర్గలోకంవిశాలం- క్షీణేపుణ్యేమర్త్యలోకం విశన్తి। ఏవం త్రయీధర్మ మనుప్రపన్నా - గతాగతం కామకామా లభన్తే॥ 21

తా॥ యజ్ఞమువగయిరా పుణ్యకర్మలుచేసినవారు కొంతకాలము స్వర్గలోకసుఖములనుఅనుభవించి పుణ్యముక్షీణించినపిదప మర్త్యలోకమందు జన్మింతురు. అభ్యసించినవారు శ్రీమంతులయొక్క యిండ్లలో జన్మింతురు. ఇందుకుప్రమాణము

భగవద్గీత 6 అధ్యాయం ఆత్మసంయమయోగము.

శ్లో॥ ప్రాప్యపుణ్యకృతాంలోకా - నుషిత్వాశాశ్వతీస్సమాః।

శుచీనాంశ్రీమతాంగేహే - యోగభ్రష్టోభిజాయతే॥ 41

తా॥ అట్టి యోగభ్రష్టుడు పుణ్యవంతులు పొందెడులోకములనుపొంది బహుకాలము పుణ్యమనుభవించి మిగిలినపుణ్యమును అనుభవించుటకు పుణ్యాత్ములైనట్టి శ్రీమంతులయిండ్లలో మరలపుట్టుచున్నారు.

పైనిజెప్పిన నిష్కామ్యకర్మవలన గలిగేఫలమున్నూ కామ్యకర్మవల్లగలిగే ఫలమున్నూ శాస్త్రీయకర్మలుచేతనే గలుగుచున్నవి. గనుక శాస్త్రీయకర్మలనే ఆచరించిచేయుచుండవలెను. ఓ ఆర్యవైశ్యులారా యిటుపైని శాస్త్రీయముగా ఉపనయనమును వివాహములను జరిగించుకొనుచు సమస్తకలుషములను నశింపుజేసి మోక్షవిద్యమైన సంధ్యావన్దనము ఒకబ్రాహ్మణునిచేతను ఉపనీతులకందరికిని ఒకలయములో చెప్పించేయేర్పాటు చేయించగలందులకు కోరుచుంటిని. "ఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహము" అను నీపుస్తకమందున్న శివప్రశ్నకు తేలినప్రత్యుత్తరమేమనగా:— వేదసారము- ఉపనిషత్తులు (౧౦౮) ఉపనిషత్తుసారం- సంధ్యావన్దనం- సంధ్యావన్దన సారం- గాయత్రీ- గాయత్రీసారం- ప్రణవము- యీప్రపంచము- వేదములు- గాయత్రీ యీసమస్తమును ప్రణవమందేయున్నవిగనుక అట్టిప్రణవాక్షరము ఉపదేశమైనవారికి కర్మలోపములేదని కొందరి అభిప్రాయము. అప్రణవమై నారాత్రిఉపదేసించుటచేత కర్మలోపము గలిగెనని కొందరి అభిప్రాయము. కలియుగమునకు నిర్ణయించిన పరాశరస్మృతినిబట్టిచూడగా ఉపనయనకర్మ జరుగుచున్నది. ఉపనయన సిద్ధిలేదుగాని కర్మభ్రష్టత్వములేదు. అట్టి ఉపనయనమునకు ప్రాయశ్చిత్తము కావలెనని కోరినచో పరాశరస్మృతియందు ప్రాయశ్చిత్తమువిధించబడి యున్నది. ఇంతటినుండి శాస్త్రవిధిని ఉపనయనమును చేసి వటునికి పురోహితునిచేత ప్రణమును గాయత్రిని ఉపదేశింపజేసిన అంతటనుండి వారిపిల్లలకు వారేఉపదేశింతురు. ఈకలియుగాదియందే మీరుయింత శీఘ్రముగా కర్మలను విడిచినట్లయితే కానుకాను యీకలిప్రభావంబున బొత్తిగాకర్మలను విడిచి చెడిపోవుదురు. అట్టివారికి మనముమరింత ప్రోత్సాహపరిచినట్లు ఉండును.

మీరు సదా మీయొక్క శ్రేయోభివృద్ధిని కోరుచుండెడువాడనుగావున శ్రుతిస్మృతిప్రమాణమందలి తాత్పర్యమును మీకు అందరికిచక్కగా బోధపడేలాగున మిక్కిలిసులభ శైలిని “ఆర్యవైశ్యవిధ్యుక్త ధర్మసంగ్రహమనే” గ్రంధమందు వ్రాయడమైనది. ఇందలి వ్రాయబడ్డ హంశములును సంధ్యావన్దన తాత్పర్యమును సదా అందరు చూచుకొని స్వధర్మపరాయణులైన వైశ్యులు యావన్మంది యీగ్రంధమందు చెప్పబడిన శ్రుతిస్మృతిపురాణధర్మములను బహుమోదంబున యీనూటరెండుగోత్రములుగల నగరంవారు నాచరించి కృతార్థులగుదురని సవినయముగ గోరుచుంటిని.

{ మూడవప్రశ్న గోత్రప్రవరనుగురించి
సంకేతనామములను గురించి }

ఈఆర్యవైశ్యవిధ్యుక్తధర్మసంగ్రహముదుఉన్న మూడవప్రశ్న సంకేతనామములనుగురించి చెప్పుచున్నాను. మహామాయాస్వరూపిణిఅయిన కన్యకాపరమేశ్వరి అనగా ఇచ్ఛాశక్తి - జ్ఞానశక్తి - క్రియాశక్తి - ఆదిశక్తి - పరాశక్తి అను పంచశక్తిస్వరూపముగల పార్వతీదేవి తానుఅదివరలో యిచ్చినవరప్రకారం 714 గోత్రములవారిలోనుండి ఉత్తములైనట్టిన్ని తమతో గుండోపవిష్టులైన 102 గోత్రములువారికిని తమకైవల్యపదవినిచ్చుటకును, వారివంశస్థులను వాసవకన్యకా అనునామముతో సంరక్షించుటకును, విష్ణువర్ధనరాజును తనమాయచేత మోహింపజేసి నశింపుచేయుటకును, గౌతమీతీరంబున పెనుగొండనగరమందు ప్రభాతసగోత్రోద్భవుండైన కుసుమశ్రేష్ఠి గర్భంబున జన్మించి పాపాత్ములైనట్టి పలాయితులైనట్టి 612 గోత్రములువారిని విష్ణువర్ధనరాజును నశింపుజేసి ఉత్తములైనట్టిన్ని పుణ్యాత్ములైనట్టిన్ని 102 గోత్రములువారిని ఏర్పాటుచేసి తానుఅగ్నిప్రవేశమాయెను. ఈభాగము కన్యకాపురాణాంతర్గతమైయున్నది. ఇలాయుతులైనవారిన్ని అమ్మవారితో కూడా గుండోపవిష్టులైనవారికిన్ని ఏకాలమందును సంబంధములు కలియకుండునటులు గుండోపవిష్టులు

యమందు తాము అదివరకు జరిగించుచున్న ఘనకార్యముల ననుసరించి తమగోత్రములకు కొన్ని సంకేతనామములు అనగా మరుగుపదములు ఏర్పరచినారు. ఈసంకేతనామములువల్ల వీరుగుండోపవిష్టులు అనేసూచనలు తెలియజేయుచున్నవి. ఈసంకేతనామములుగుండోపవిష్టులుకానున్న పూర్వులువల్లనే ఏర్పరచబడినవి. ఇందుకు ప్రమాణము.

శ్లో॥ తస్యఆజ్ఞామనుప్రాప్తా - వైశ్యాయే భూరికీర్తయః।
అగ్నిప్రవేశకుర్వాణా - స్స్వేషామన్యభిదార్థినః॥

శ్లో॥ అన్యోన్యసంబంధ విధానబుద్ధ్యా।
స్వఖ్యాతిమాఖ్యాపయితుం ధరిత్ర్యాం।
అనన్యసాధారణ రూపకాణి।
సంకేతనామాః విచింత్యచక్రుః॥

తా॥ కన్యకాపరమేశ్వరి గుండప్రవేశసమయమందు ఆమెతోకూడా గుండోపవిష్టులైన గోత్రజాలకును తదితరులకును సంబంధములు లేకుండునటుల ప్రతిగోత్రమునకును కొన్ని సంకేతనామములు అనగ (మరుగుపదములు) ఆలోచించి పెట్టుకొనిరి.

కాలక్రమమున వర్తకమందున్న అభ్యాయమువల్లను ఆతురతవల్లను సంధ్యావన్దనము మొదలగునవి మానివేసినందువల్లను సంకేతనామములనే హసలుగోత్రనామములుగా భ్రమించి వాడుకచేయుచున్నారు. అవిగోత్రనామములుకావు. గోత్రమనగా ఋషియొక్క సంతతి. ఆవంశమునకు మూలపురుషుడు ఆఋషియై యున్నాడు. ఆఋషియొక్క పేరు గోత్రనామము 1862 సంవత్సరమందుప్రకటించిన వైశ్యపురాణమందును, 1888 సంవత్సరమందు వావిళ్ల రామస్వామిశాస్త్రుల్లువారిచే ప్రకటించబడిన వైశ్యపురాణమందును, 1862 సంవత్సరమందు ప్రకటించిన సంస్కృతపురాణమందును యివిసంకేతనామములైయున్నట్లు స్పష్టముగా చెప్పబడినది.

ఈసంకేతనామములను కొందరు గోత్రనామములుగా వాడుకచేస్తూఉన్నందున యిదివరకుకొన్ని అసంబద్ధపువివాహములు జరి

గినవి. ఆ అసందర్భములు యెట్టివనగా,— కొన్ని గోత్రములకు ఒక సంకేతనామము, మరికొన్ని గోత్రములకు 2, 3 సంకేతనామములును, మరికొన్ని గోత్రములకు 3, 4 సంకేతనామములునుకూడా ఏర్పడియున్నవి. ఆసంకేతనామములైనా ఒకగోత్రమునకు నిర్ణయించిన సంకేతనామములన్నియును ఒక్క యింటిపేరు గలవారు వాడుక చేసిన యెడల అట్టిప్రమాదములు లేకపోవును. అట్లుగాక ఒకగోత్రమునకు ఉన్న 2, 3 సంకేతనామములలో ఒకయింటిపేరుగలవారు ఒకసంకేతనామమును, మరియొకయింటిపేరుగలవారు మరియొకసంకేతనామమును వాడుకచేయుచూ యిండ్లపేర్లు వేరుగా ఉండుటనుబట్టిన్ని సంకేతనామములుకూడా వేరుగాఉండుటనుబట్టిన్ని అవియే గోత్రనామములుగా భ్రమించి సంబంధములుచేసిరి. ఈసంకేతనామములు వేరుగాఉన్నను ఋషిఒక్కడేగనుక వారు వేరువేరు యిండ్లపేర్లుగలవారైయున్నను సగోత్రికులైయున్నారు. అట్టి గోత్రములయొక్క పూర్వోత్తరసందర్భములు నావలనగాని, కన్యకాపురాణమువలనగాని తెలుసుకొనక పూసపాటిసంస్థానములోనూ కొన్ని గ్రామాదులలోను కొన్నిసగోత్రికన్యక వివాహములు జరిగినవి.

అట్టి అసందర్భపువివాహములు నేనుకనిపెట్టి ప్రకటనపత్రికలద్వారా ఆఅంశమునునేనుగోదావరి మొదలు శ్రీజగన్నాథపర్యంతం ఉన్న వైశ్యులకు ప్రచురపరచితిని. ఆపత్రికలుచూచినాటుగ్రామాదులయందున్న వైశ్యులు తమకుసందేహములుగలిగినపుడు నాకువ్రాయుచు కొందరును, స్వయముగావచ్చికొందరును అట్టిసందేహనివృత్తిచేసుకొని పిమ్మటవివాహములు చేసుకొనుచున్నారు. కన్యకాపరమేశ్వరి గుండోపదిష్టసమయమందు బాలనగరంబులకు సమస్తకర్మలు గురువాజ్ఞనుఅనుసరించి చేయుమని అనుజ్ఞయిచ్చెను.

శ్రీకన్యకాపురాణే అష్టమోధ్యాయః

శ్లో॥ గురురగ్రేపూజనీయాత్ - సర్వేషాంసర్వకర్మసు।
గురుపూజావిహీనాచే - దేవపూజానిరర్థక॥

తా॥ గురువును అందరును అన్నికర్మలయందును మొదటపూజించి పిమ్మటతన్నుపూజించవలెను అట్లు గురువునుపూజించక తన్నుమాత్రమే పూజించిన అదినిరర్థకమగుచున్నది. అనియిత్యాదిధర్మంబులను బాలనగరంబుల కుపదేశించెను.

ఇతిశ్రీశంఖస్మృతౌ ధర్మశాస్త్రే.

శ్లో॥ మాతాపితాగురుశ్చైవ - పూజనీయాస్సదానృణామ్।
క్రియాస్తస్యాఫలాస్సర్వా - యస్యైతేనాదృతాస్త్రయః॥

తా॥ మనుష్యులకు తల్లి తండ్రి గురువు ఎల్లప్పుడు పూజింపతగినవారు. ఎవరు యీముగ్గురిని ఆదరించరో అట్టివారుచేసిన అన్నిధర్మములు (అన్నిక్రియలు) నిష్ఫలములు.

శ్రీకన్యకాపురాణే అష్టమోధ్యాయః

శ్లో॥ యచ్ఛాస్త్రంకన్యకాప్రోక్తం- తదేవామ్నాయసమ్మితం।
వృద్ధిప్రదం వైశ్యకులే తథాచరితమస్తువః॥

తా॥ వైశ్యకులమునకు వృద్ధిప్రదమై వేదసమానమగు యేశాస్త్రము కన్యకాదేవిచే చెప్పంబడెనో అట్టిశాస్త్రమును మీచేనాచరించుబడుగాక అని గుండోపదిష్టులుగానున్న పెద్దలు బాలనగరంబులకు ఉపదేశించిరి.

ప్రతిగోత్రమునకు ప్రవరఖండయందు విధించియున్న ప్రవరను తప్పక తెలుసుకోవలసినది.

సం॥ అత్రత్రైవర్ణికానామాత్మీయగోత్రస్య- దైవికపైతృకక్రియాఫలావాప్తయే- తత్తత్క్రియా- ప్రవృత్తివేలాయా మాత్మీయప్రవరోచ్చారణస్యావశ్య, కత్వాద్వ్యత్యయేనప్రవరోచ్చారణస్యాఫలప్రదత్వాచ్చ, త్రైవర్ణికానాం శాస్త్రతః తత్తద్గోత్రనిర్ణీతప్రవరపరిజ్ఞానమావశ్యకం॥ ప్రవరఅనగా సప్తర్షిగణముయొక్క స్వగోత్రఋషులయొక్క సంబంధము. అట్టి ప్రవరజ్ఞానములేనియెడల వివాహాదికార్యములయందు బహుఅనర్థకములు వచ్చును. గాన బ్రహ్మక్షత్రియవైశ్యులు ముఖ్యముగ ప్రవరను తెలుసుకొనవలెను.

శ్లో॥ ఏకఏవఋషిర్యావ - త్ప్రవరేష్వనువర్తతే।
తావత్సమానగోత్రత్వ - మృతేభృగ్వంగిరోగణాత్॥

ఇందుకు ప్రమాణం.

శ్రు॥ భృగూణాం అంగిరసాంతప సాతివ్యర్థ్యం॥

భృగ్వంగిరసులు, మహాగొప్పఋషులు, వారి సంతతివారు విస్తారమగుటచే నాఋషులు ప్రవరలోవచ్చిన సంబంధములుచేసుకొనవచ్చును.

ఇతి శాతాతపధర్మశాస్త్రే.

శ్లో॥ అసపిండాచయామాతు - రసగోత్రాచయాపితుః।
సాద్విజానాంప్రశస్తాస్త్రీ - దారకర్మణిమైథునే॥

తా॥ ఏకన్యకతనతల్లికి అసపిండురాలుగనున్నదో ఏకన్యకతనతండ్రికి అన్యగోత్రముగలదానిగానున్నదో యాకన్యకను వివాహము చేసికొనవచ్చును.

శ్లో॥ క్లీబే దేశాంతరస్థేచ - పతితే ప్రవ్రజేపివా।
యోగశాస్త్రనియుక్తేచ - నదోషః పరివేదనే॥

తా॥ జ్యేష్ఠుడు నపుంసకుడైనను దేశాంతరగతుడైనను భ్రష్టుడైనను సన్యసించినను యోగాభ్యాసకుడైనను తమ్ముడు వివాహము చేసుకొనుటయందు దోషములేదు

శ్లో॥ గృహీతవేదాధ్యయన- శ్శ్రుతశాస్త్రార్థ తత్వవిత్।
అసమానార్ష గోత్రాంహి- కన్యాంసభ్రాతృకాంశుభామ్।
సర్వావయవసంపూర్ణాం- సువృత్తాముద్వహేన్నరః॥

తా॥ వేదము నేర్చినట్టిన్ని శాస్త్రార్థమును తెలిసినటువంటివాడు భిన్నప్రవరగోత్రము గలిగినట్టిన్ని శుభకరమైనట్టిన్ని సహోదరులుగలిగినటువంటిన్ని కన్యను వివాహము చేసుకొనవలయును.

{ అట్లుగాక స్వగోత్రకన్యావివాహం చేసుకొనినయెడల
ధర్మశాస్త్రములయందు చెప్పినదేమనగా. }

శ్లో॥ గోత్రజాంగణజాంకన్యాం- కామతః పరిణీయచ।
ప్రజాముత్పాదనంకృత్వా - గురుతల్పవ్రతంచరేత్ ॥ 2

శ్లో॥ చాంద్రాయణంప్రజాభావే- కృచ్ఛ్రముద్వాహమాత్రకే।
పరిత్యక్త్వాతుయానారీం- జననీమివపాలయేత్ ॥ 3

ఒకవేళ ప్రమాదముచేతనుకాని, కామముచేతగాని స్వగణగోత్రజనితయగు కన్యకను వివాహమాడి సంతానముపడసిన ఆదోషనివారణార్థము గురుతల్పచాంద్రాయణాదివ్రతములు నాచరింపవలయుననియు వివాహమాత్రమే చేసుకొనినపిమ్మట తెలియవచ్చినయెడల వెంటనే యాకన్యకను విడిచి తల్లివలెనే పాలించవలెననియు ను స్మృతులు చెప్పుచున్నవి.

శ్లో॥ ఆరూఢపతితాపత్యం- బ్రాహ్మణ్యాంయశ్చశూద్రజః।
సగోత్రోఢాసుతశ్చైవ - చండాలాస్త్రయఈరితాః॥ 4

తా॥ ఆరూఢపతితునికి (ఉత్తరాశ్రమములలో ప్రవేశించి మరలపూర్వాశ్రమములోకి వచ్చినవానికి) బుట్టినవాడును, శూద్రునివల్ల బ్రాహ్మణస్త్రీయందుబుట్టినవాడును, సమానగోత్రముగల కన్యకను వివాహముచేసుకొనగ బుట్టినవాడును వీరు చండాలులగుదురు.

కాబట్టి సంకేతనామములను గోత్రనామములుగాభ్రమించి వివాహములుచేసుకున్నయెడల యిట్టిమహాదోషములున్నవి. గనుక యిట్టిలౌకికగోత్రములను విడిచి ఆర్షగోత్రములనే వాడుకలోనుంచినయెడల ఏనాటికిని అట్టి ప్రమాదములుగాని మహాదోషములుగాని తటస్థించవు. ఈగ్రంథముయొక్క వెనుకప్రక్కను పూర్వగోత్రములను, గోత్రఋషిప్రవరలు, గోత్రమునకునిర్ణయించిన సంకేతనామములను వరుసగావ్రాయడమైనది. గనుక యిటువంటి సంకేతనామములకుయెదురుగా ఉన్నపూర్వగోత్రములను వాడుకయందుఉంచవలెను. కన్యకాపరమేశ్వరివలన శపించబడిన 612 గోత్రములవారును నశించిరి.

అమ్మవారివలన శపించబడినవారు వీరేఅని సూచననిమిత్తం తూర్పునాట్లుఅనేపేరుతో కటకంప్రాంతమందు కొద్దిగానున్నారని వినుచున్నాము. వారుఒకప్పుడువచ్చి తమతో సంబంధములు చేయకుండునటుల పూర్వగోత్రములును వాడుకనందు ఉంచుకొని సంకేతనామములను వంశపరంపరా జ్ఞాపకమందు ఉంచుకొనిన చాలును. గనుక ఆర్షగోత్రములను వాడుకచేయడమనేది నాయొక్కయు కన్య

కాపరమేశ్వరియొక్కయు ముఖ్యాభిప్రాయమై యున్నది. నేను భాస్కరాచార్య కుటుంబములో నివాడ నగుటచేతను, గుండోపవిష్టసమయమందు శ్రీఅమ్మవారు శాసించినప్రకారం యిట్టిదోషకార్యములు నగరంవారికుటుంబమందు జరిగినపుడును అవినాచెవిని బడినప్పుడును అట్టికార్యములు చేయకూడదని శ్రుతిస్మృతిప్రమాణముగాజెప్పి నివారణచేయుట నాకుకర్తవ్యమై యున్నదిగావున శ్రుతిస్మృతులకు వ్యతిరేకమైన ఏకార్యములను చేయకూడదని నేనువక్కాణించి చెప్పుచుంటిని.

శ్రు॥ ఆయాహీంద్రదపథిభిరీళితే భిర్యజ్ఞమిమంనో భాగధేయంజుషస్వ- తృప్తాం జుహుర్మాతులస్యేవయోషా భాగస్తేపైతృష్వసె యీవపామివ॥ ఇత్యాదిశ్రుత్యుక్తప్రకారేణ మాతులకన్యోద్వాహమపి కుర్వన్త స్సుఖేనాచంద్రతారకం వర్ధన్తామితి॥

శ్రీకన్యకాపరమేశ్వరి చెప్పినదేమనగా మాశాపదగ్ధులగువారితో సంబంధబాంధవ్యములు చేయక మీగోత్రములకేర్పడిన సంకేతనామములును మరువక వేదోక్తకర్మలనాచరించుచు శ్రుతిప్రతిపాదిత మాతులకన్యకావివాహమును తప్పకచేసుకొనుచు మీరునాచంద్రార్కస్థాయిగ వర్ధిల్లుడని వక్కాణించెను.

శ్లో॥ పారంపర్యక్రమాగతానిభవతాం గుప్తాదినామానివై।
విఖ్యాతానిమహాంతితానిశ్రుతిభిః పూజ్యానిభోః శాస్త్రతః।
తైర్యుష్మాయంవ్యవహారితాభువికలా వర్ధధ్వమాతారకం।
ఇత్యేవంనిజగాదసాభగవతీ కన్యాద్విజాతాన్ప్రతి॥

తా॥ అగ్నిగుండసమయమున నావాసవాంబ సర్వజనులను పరికించి ఓ వైశ్యులారా శ్రుతిస్మృతిప్రసిద్ధంబుగ అనాదిసిద్ధంబై పూజ్యంబులగు గుప్త, గోమతి, విచక్షణ, ఆర్య, శ్రేష్ఠి, బృహన్నగరనామంబులను విడువకుండుడని చెప్పెను.

గోమతి— అనగా గోవులుగలవారు, గోమతిశబ్దతద్భవము కోమటి వాడుకవలన కోమటిఅయినది.

గుప్త— అనగా బ్రహ్మయొక్క పూరువులయందు పుట్టినవారనియు.

నగరంవారు— అనగా పెనుగొండనగరమందు ఆదినివాసస్థులుగావున నగరంవారనియు.

విచక్షణులు— విద్వాంసులగుటచే విచక్షణులనియు.

ఆర్యులు— పూజ్యులగుటచే ఆర్యులనియు.

శ్రేష్ఠి— ధనకనకాదులచే నధికులగుటవలన శ్రేష్ఠులనియు యిత్యాదినామంబులు సుప్రసిద్ధంబులైయుండెనని వాసవకన్యక చెప్పెను.

వైశ్యులయొక్క ౧౦౨ గోత్రములు, ఋషులు, ప్రవరలు, ప్రస్తుతము వాడుకలోనున్న సంకేతనామములు తెలుపుపట్టి.

నెం	గోత్ర నామములు	గోత్ర ఋషులు	గోత్రములకు ప్రవరలు	ప్రస్తుతము వాడుకలోనున్న సాంకేతనామములు.
1	పాద్రిభాతస గోత్రః	పాద్రిభాత ఋషిః	ఆంగిరస-రావిశిష్ట-పాద్రిభాతేతి	పెండ్లికుల-ఉద్యావాకుల-రవిశిష్టకుల
2	మాద్గల్యస గోత్రః	మాద్గల్య ఋషిః	ఆంగిరస-భార్మ్యశ్వ-మాద్గల్యేతి	శాఖిలపకుల-నాభిక్య- మునిగల-గాలకుల
3	ఆత్రేయస గోత్రః	ఆత్రేయ ఋషిః	ఆత్రేయ-అర్చనానస-శ్యావాశ్వేతి	అరపసల- అరిశిష్టకుల- అరిశెట్లకుల- యరశిష్టకుల- ఎలిశిష్టకుల
4	వాయవ్యస గోత్రః	వాయవ్య ఋషిః	ఆంగిరస- హయగ్రీవ- వాయవ్యేతి	పింగమగల- మంగమగల- పింగమూలకుల- పక్కలగల- పికశిష్టకుల
5	కణ్వస గోత్రః	కణ్వ ఋషిః	ఆంగిరస- అజామీడ- కాణ్వేతి	కన్నకుల- కర్ణాటకుల- కాటుగల- కోటకుల
6	గోవకస గోత్రః	గోవక ఋషిః	ఆంగిరస- ఘోంటక- గోవకేతి	ఇంచువకుల-ఘోంటకకుల- గోంటకుల- గోవకుల
7	వామదేవస గోత్రః	వామదేవ ఋషిః	ఆంగిరస- బృహదుక్థ- వామదేవేతి	పుపమకుల- పుపమస్యకుల- పుపనకుల- పుపలాలకుల
8	పౌండ్రికస గోత్రః	పౌండ్రిక ఋషిః	ఆంగిరస- పాద్రిల్లేఖ- పౌండ్రికేతి	పాద్రిలేఖకుల- పాద్రిలశిష్టకుల- పుంభిమాసగల- పుంశిమాష్టకుల
9	సత్యస గోత్రః	సత్య ఋషిః	ఆంగిరస- సాత్యవ్రత- సాత్యేతి	అందిర- చిరత్య- చింతాల- చింతమశెట్టి- చింతకుల
10	జతుకర్ణస గోత్రః	జతుకర్ణ ఋషిః	ఆంగిరస- చాంద్రశిష్ట జాతుకర్ణేతి	చంద్ర- చింద్రశిష్ట- చంద్రమూల- చంద్రమశిష్టకుల
11	పారాశర్యస గోత్రః	పారాశర్య ఋషిః	ఆంగిరస- పౌండరీక- పాద్రిగ్బల- కామధేను- పారాశర్యేతి	పాద్రిణశీల- పౌండశీల- పాద్రిగ్బల- కామధేను- పడగసిల- పాంచాల- పాద్రిణుకుల- పాపాలకుల
12	శ్రీవత్సస గోత్రః	శ్రీవత్స ఋషిః	భార్గవ- చ్యావన- ఆప్నువానేతి	శ్రీల- శ్రీరంగ- చిలకుల
13	మైత్రేయస గోత్రః	మైత్రేయ ఋషిః	భార్గవ- దైవోదాస- వాధ్య్రశ్వేతి	మిథున- మద్ది- మధన- మధ్యస- మైత్రికుల
14	పవిత్రపాణిస గోత్రః	పవిత్రపాణి ఋషిః	ఆంగిరస- పావిత్రపాణేతి	దేశిష్ట- దైశిష్ట- దేశెట్ల- దైశెట్ల- దయశిష్ట- దయాశిష్టకుల
15	పౌలస్త్యస గోత్రః	పౌలస్త్య ఋషిః	ఆంగిరస- పౌలస్త్యేతి	పునగశీల- పునగోశీల- పునగోకశీల- పటుగోశీల- పట్టుగోశీల- పల్లవగోశీల- ఉత్తమశీల- ఉత్తమగోశీల- సూర్యగల- గోశీల- శ్రీగోశీల- భీమగోశీల- సత్యగోశీల- నందిగోశీల
16	పూతిమాషస గోత్రః	పూతిమాష ఋషి	ఆంగిరస- గౌరవీత- సాంకృత్యేతి	తులశి- తులశిష్ట- తులాశిష్ట- తోట- తుర్యాట- తుర్యాటకుల
17	ఉత్తమోజస	ఉత్తమోజ	ఆంగిరస- నారద- ఉత్తమోజసేతి	ఉత- ఉతకాల- ఉత్తమ- ఉతశిష్టకుల
18	కందర్పస గోత్రః	కందర్ప ఋషిః	ఆంగిరస- కాంచన- కాందర్పేతి	చర- చేగొడ్ల- చేగోళ్ళ- శెశిష్టకుండల- మవగల

19	సనకస గోత్రః	సనక ఋషిః	అంగిరస- శాకల్య- సనకస	సన- శౌనకులు
20	మానవస గోత్రః	మను ఋషిః	అంగిరస- మానవేతి	మన్య- మన్యుస- మానస-మానార్చకుల
21	అగస్త్యస గోత్రః	అగస్త్య ఋషిః	అగస్త్య- మాహేంద్రి- మాయోభవేతి	అనుపాల- అనపాల- అనపకుల
22	సుతీక్ష్ణస గోత్రః	సుతీక్ష్ణ ఋషిః	అంగిరస- ద్వ్యాంత- సౌతీక్ష్ణేతి	దంత- దొంత- దెంత-ద్వంత-ద్యంత-దేవిశెట్టికుల.
23	జారత్కారస గోత్రః	జరత్కార ఋషిః	అంగిరస- జాహ్నవ- జరత్కారేతి	జాన- ధన్య- జానకుల
24	పల్లవస గోత్రః	పల్లవ ఋషిః	అంగిరస- ఘంటా- స్థూల- పాల్లవేతి	ఘంట- ఘంటాకుల- ఘంటాస్థూల- గణపకుల
25	దాల్భ్యస గోత్రః	దాల్భ్య ఋషిః	అంగిరస- పాలక- దాల్భ్యేతి	పలక- పటిన- పటనమశిష్ట- పటనశిష్టకుల
26	ఋష్యశృంగస గోత్రః	ఋష్యశృంగ ఋషిః	అంగిరస- ఋష్యశృంగేతి	అనంతకుల
27	పింగళస గోత్రః	పింగళ ఋషిః	అంగిరస- అంబరీష- యవ్వనాశ్వేతి	అనయ- ఆయనకుల
28	ఆచ్ఛాయనస గోత్రః	ఆచ్ఛాయన ఋషిః	అంగిరస- ఆశ్వలాయన- ఆచ్ఛాయనేతి	అమల- అగ్నిమాల- అక్షర్యమాలకుల
29	యాజ్ఞవల్క్యస గోత్రః	యాజ్ఞవల్క్య ఋషిః	అంగిరస- యాజ్ఞవల్క్యేతి	అభిషంచికుల
30	వటుకస గోత్రః	వటుక ఋషిః	అంగిరస- వాటుక-స్థూలశిరసేతి	అనుమర్ధనకుల
31	పుండరీకస గోత్రః	పుండరీక ఋషిః	అంగిరస- పౌండరీకేతి	అనుశిష్ట- కాళ్ళిను- తొంటికుల
32	సుందరస గోత్రః	సుందర ఋషిః	అంగిరస- సౌందర్యేతి	ఇనకుల- వినుకుల
33	గృత్సమదస గోత్రః	గృత్సమద ఋషిః	భార్గవ- శౌనహోత్రి- గార్త్సమదేతి.	ఇనప- ఇషువ- జనకుల
34	కుత్సస గోత్రః	కుత్స ఋషిః	అంగిరస- మాంధాత- కౌత్సేతి	ఇక్ష్వాకుకుల
35	దేవవల్క్యస గోత్రః	దేవవల్క్య ఋషిః	భార్గవ- హరివక్త్ర- దైవవల్క్యేతి	ఉపిరికుల- దేశిష్టకుల
36	త్రిజటస గోత్రః	త్రిజట ఋషిః	భార్గవ- త్రైజటేతి	ఉపరకుల
37	కౌశికస గోత్రః	కౌశిక ఋషిః	భార్గవ- కౌశికేతి	కరకపాలకుల
38	కౌంతేయస గోత్రః	కౌంతేయ ఋషిః	భార్గవ- కౌంతేయేతి	కామశిష్టకుల

39	శరభంగస గోత్రః	శరభంగ ఋషిః	భార్గవ- శారభంగ	క్రిమశిష్ట- క్రిమశ్రేష్టకుల
40	ఉత్కృష్టస గోత్రః	ఉత్కృష్ట ఋషిః	భార్గవ- ఔత్కృష్టేతి	కన్య- కానుకుల
41	హారివల్క్యస గోత్రః	హారివల్క్య ఋషిః	భార్గవ- హారివల్క్యేతి	కవట- కురట- కొరట- గోరంటకుల
42	ఉగ్రసేనస గోత్రః	ఉగ్రసేన ఋషిః	భార్గవ- ఉగ్రసేన- ఔగ్రసేనేతి	కుమారశిష్ట- కొమిరిశ్రేష్ట- కొమరశిష్టకుల
43	కాశ్యపస గోత్రః	కశ్యప ఋషిః	కాశ్యప- ఆవత్సార- ఆసితేతి	గణముఖ- గణముఖి- గణముఖుకుల
44	గౌతమస గోత్రః	గౌతమ ఋషిః	ఆంగిరస- ఆయాస్య- గౌతమ	గంధశీల- గ్రంధిశీల- గంధశీలకుల
45	కౌండిన్యస గోత్రః	కౌండిన్య ఋషిః	భార్గవ- కౌండిన్య	ఘనశీల- ఘనశ్రీలకుల
46	మౌసలస గోత్రః	మౌసల ఋషిః	భార్గవ- జాంబమూదన- మౌసలేతి	చంద- చందక- చంగాకుల
47	జాభేయస గోత్రః	జాభి ఋషిః	భార్గవ- శాండిల్య- జాభేయస	చనశిష్ట- చనిశ్ష్టకుల
48	చక్రపాణిస గోత్రః	చక్రపాణి ఋషిః	ఆంగిరస- చక్రపాణేతి	చక్రమాల- చక్రమాలకుల

49	తైత్రేయస గోత్రః	తైత్రేయ ఋషిః	ఆంగిరస- త్రైత్రేయేతి	చిదూప- చిద్రుపేశ్యకుల
50	క్షేత్రపాదస గోత్రః	క్షేత్రపాద ఋషిః	భార్గవ- క్షేత్రపాదేతి	ఛందోగుకుల
51	సనత్కుమారస గోత్రః	సనత్కుమార ఋషిః	భార్గవ- సనత్కుమారేతి	డంగార- ముద్దుకుల
52	జంధమాదనస గోత్రః	జంధమాదన ఋషిః	భార్గవ-జంధమాదనేతి	త్రిమూల- త్రిమూలకుల
53	తరణిస గోత్రః	తరణి ఋషిః	భార్గవ-తారణేతి	త్రివిక్రమశిష్టకుల
54	శాండిల్యస గోత్రః	శాండిల్య ఋషిః	భార్గవ-శాండిల్యేతి	తుప్పాలకుల
55	శౌనకస గోత్రః	శౌనక ఋషిః	భార్గవ-శౌనకేతి	శౌనక- శనకాల- కమల- తృకశిష్టకుల
56	దూర్వాసస గోత్రః	దూర్వాస ఋషిః	భార్గవ-దూర్వాసేతి	దిదన- దెదన- దెంతకుల- దెంతాకుల
57	మరీచిస గోత్రః	మరీచ ఋషిః	భార్గవ-మారీచేతి	దీక్షమ- దీక్షమశ్రేష్ట- దీక్షమశిష్టకుల
58	జడభరతస గోత్రః	జడభరత ఋషిః	భార్గవ-జడభరతేతి	గుండ- దూరశిష్టకుల

59	వ్యాసస గోత్రః	వ్యాస ఋషిః	భార్గవ-వ్యాసేతి	ధనగు- ధనగుండకుల
60	కృష్ణస గోత్రః	కృష్ణ ఋషిః	భార్గవ-కృష్ణేతి	ధన- ధేను- ధనదకుల
61	మునిరాజస గోత్రః	మునిరాజ ఋషిః	భార్గవ-మానిరాజేతి	పద్మశిష్ట- పద్మశ్రేష్టకుల
62	గార్గ్యస గోత్రః	గార్గ్య ఋషిః	ఆంగిరస- సైన్య- గార్గ్యేతి	పైడి- ప్రిహీణుకుల
63	నారదస గోత్రః	నారద ఋషిః	భార్గవ-నారదేతి	పాల- పాలకకుల
64	విష్ణువృద్ధస గోత్రః	విష్ణువృద్ధ ఋషిః	ఆంగిరస- పౌరకత్స- త్రాసదస్యవేతి	పిప్పల- పుప్పాలకుల
65	సుకాంచనస గోత్రః	సుకాంచన ఋషిః	భార్గవ- సౌకాంచనేతి	పుచ్చ- పునీత- పునీతస- పుష్పకశిలకుల
66	భార్గవస గోత్రః	భార్గవ ఋషిః	భార్గవ-పార్థివశిష్టేతి	పృథివిశిష్ట- పృథివిశ్రేష్టకుల
67	వరప్పరా [illegible] గోత్రః	వరెప్పరా [illegible] ఋషిః	ఆంగిరస- సంకృతి- గౌరవేతి	పౌలస్త్య- తుష్యశిష్ట- శిరిపుంశకకుల
68	సువర్ణస గోత్రః	సువర్ణ ఋషిః	భార్గవ- సావర్ణేతి	ప్రౌఢయాజ- పౌఢయాజికుల

69	బృహదశ్వస గోత్రః	బృహదశ్వ ఋషిః	ఆంగిరస- బార్హ్వాదశ్వేతి	షేరుశిష్ట- షేరిశిష్ట- షైరుశిష్టకుల
70	భారద్వాజస గోత్రః	భారద్వాజ ఋషిః	భార్గవ-బార్హస్పత్య- భారద్వాజేతి	బలశిష్ట- బలిశిష్ట- బలశ్రేష్టకుల
71	చామర్షణస గోత్రః	చామర్షణ ఋషిః	భార్గవ- చామర్షణేతి	పెద్దిశిష్ట- పెద్దశ్రేష్ట- బధశిష్ట- బధ్ధశిష్టకుల
72	సౌవర్ణస గోత్రః	సౌవర్ణ ఋషిః	భార్గవ-సావర్ణేతి	బుధురు- బుధురుక్సకుల
73	బోధాయనస గోత్రః	బోధాయన ఋషిః	భార్గవ-బోధాయనేతి	బుద్ధికుల- బుధనకుల
74	తిత్తిరిస గోత్రః	తిత్తిరి ఋషిః	ఆంగిరస- కవిభూతి- తైత్తిరియ్యేతి	భమద- భ్రిమద- భ్రివర- భ్రిమరకుల
75	వాసుదేవస గోత్రః	వాసుదేవ ఋషిః	భార్గవ- వాసుదేవేతి	భీమశిష్ట- భీమశిష్టకుల- భీమశ్రేష్టకుల
76	జీవన్తిస గోత్రః	జీవన్తి ఋషిః	భార్గవ-జీవంతీతి	వృద్ధికుల- భ్రూమశిష్ట- భ్రూతిలాశిష్టకుల
77	కపిలస గోత్రః	కపిల ఋషిః	ఆంగిరస- కాపిలేతి	మండుకుల- మండు- హస్తకుల- మండుకుల
78	వరతంతుస గోత్రః	వరతంతు ఋషిః	భార్గవ-వారతంతవేతి	మాసంత- మావంతకుల

[illegible]	మార్కండేయ గోత్రం	మార్కండేయ ఋషిః	భార్గవ- మార్కండేయేతి	మోతుస- మొదక- మోదూ- మోర్గంటకుల
80	మాంజాయనస గోత్రః	మాంజాయన ఋషిః	భార్గవ-మాంజాయనేతి	ముంజా- మాంజీ- మాంజివకుల
81	పౌచిద్యస గోత్రః	పౌచిద్య ఋషిః	అంగిరస- పౌచిద్యేతి	యనస- యానసఖి- యానసఖుల్ల
82	సంవర్తకస గోత్రః	సంవర్తక ఋషిః	భార్గవ- సాంవర్తకేతి	రెంటు- రెంటికుల
83	వశిష్ఠస గోత్రః	వశిష్ఠ ఋషిః	వాసిష్ట- ఐంద్రప్రమద- అభరద్వసవ్యేతి	వస్తి- వస్తినకుల
84	వైరోహిత్యస గోత్రః	వైరోహిత్య ఋషిః	భార్గవ- వైరోహిత్యేతి	వసంత- వసంతకులకుల
85	యాస్కస గోత్రః	యాస్క ఋషిః	భార్గవ-వైతహవ్య-సావేతసేతి	వెలిగోర్ల- వ్యాళకూలసకుల
86	మంధపాలస గోత్రః	మంధపాల ఋషిః	భార్గవ-మాందపాలేతి	వెన్న- విన్న- విసుకుల
87	విష్వక్సేనస గోత్రః	విష్వక్సేన ఋషిః	భార్గవ-విష్వక్సేనేతి	విపరిశిష్ట- ఉపరిశిష్టకుల్ల
88	విశ్వామిత్రస గోత్రః	విశ్వామిత్ర ఋషిః	విశ్వామిత్ర- మాధుచ్ఛందస- అఘమర్షణేతి	విక్రమశిష్టకుల్ల
89	ప్రాచీనస గోత్రః	ప్రాచీన ఋషిః	భార్గవ- ప్రాచీనేతి	కొనశిష్ట- వెలిశిష్ట- వనిశిష్టకుల
90	వరుణస గోత్రః	వరుణ ఋషిః	భార్గవ-వరుణేతి	వెలశిష్ట- ఎలకులశిష్ట
91	శుక్లస గోత్రః	శుక్ల ఋషిః	భార్గవ-శౌక్లేతి	శ్రీసాళ్ళ- శ్రీశాలకుల
92	శ్రీధరస గోత్రః	శ్రీధర ఋషిః	భార్గవ-శ్రీధరేతి	శ్రీశిష్ట- శిరిశిష్ట- శిరిశేష్టకుల
93	సనందనస గోత్రః	సనందన ఋషిః	భార్గవ-సానందనేతి	సమశిష్టకుల
94	వాల్మీకస గోత్రః	వాల్మీకి ఋషిః	భార్గవ-వాల్మీకేతి	శాంత- సాంతాలకుల
95	సౌవర్ణస గోత్రః	సౌవర్ణ ఋషిః	అంగిరస- సౌవర్ణేతి	శుశాల- పశాళ్ళ- నుశాల- నూసాలకుల్ల
96	జాబాలిస గోత్రః	జాబాలి ఋషిః	భార్గవ- జాబాలేతి	సురిశిష్ట- సూరశిష్టకుల
97	సుబ్రహ్మణ్యస గోత్రః	సుబ్రహ్మణ్య ఋషిః	భార్గవ-సుబ్రహ్మణ్యేతి	వందన- స్నిగ్ధకుల
98	సౌమ్యస గోత్రః	సౌమ్య ఋషిః	భార్గవ-సౌమ్యేతి	నాస్తికుల్ల

99 దేవరాతస గోత్రః	దేవరాత ఋషిః	ఆంగిరస- దైవరాతేతి	హిరణాశకుల
100 కాచేయస గోత్రః	కాచేయ ఋషిః	భార్గవ- కృష్ణద్వైపాయన- కాచేయేతి	ఇలమంచి- యలమంచి- సోలమార చికల
101 శార్ఙ్గరవస గోత్రః	శార్ఙ్గరవ ఋషిః	భార్గవ-శార్ఙ్గరవేతి	గుండశ- గోండశకల
102 కపీతస గోత్రః	కపీత ఋషిః	ఆంగిరస- ధమలావ్యా- ఉరుక్షయేతి	వెంకాల్లపల్ల

—ఏకగణవివాహ నిషేధః—

ఏకగణములో చేరిన గోత్రములుగలవారు వివాహము చేసుకొనకూడదు. మీకు సందేహములు గలిగినచో గ్రంథకర్త పేర వ్రాసి తెలుసుకొనవచ్చును.

17 ఉత్తమోజసః=నారదః	52 జంభమూదనః=తరుణః
23 జరత్కారః=జహ్నుః	53 తరణిః=త్రిజటః
27 హారితః=పింగళః	55 శౌనకః=శరభంగః
28 అచ్ఛాయనః=అశ్వలాయనః	59 వ్యాసః=సంవర్తకః
34 కుత్సః=మహాతేజస్కః	62 గార్గ్యః=అంగిరసః
35 దేవవల్క్యః=హారివల్క్యః	67 పరాస్పరాయణః=పులస్త్యః
38 కౌంతేయః=కామ్యకః	68 సువర్ణః=మౌసలః
40 ఉత్కృష్టః=ప్రమదః	72 సౌపర్ణః=బోధాయనః
41 హారివల్క్యః=మతంగః	73 బోధాయనః=భార్గవః
46 జంభసూదనః=మౌసలః	74 తిత్తిరిః=గార్గ్యః
48 జాభేయః=శాండిల్యః	75 వాసుదేవః=జాబాలిః
49 తిత్తిరిః=పవిత్రపాణిః	84 వైరోహిత్యః=వరుణః
51 సనత్కుమారః=మాండవ్యః	92 శ్రీధరః=శాండిల్యః
	96 జాబాలిః=సనత్కుమారః

వైశ్యులయొక్క 102 గోత్రనామములున్నూ వాటికెదురుగా గుండోపవిష్ట సమయమందు వీరుగుండోపవిష్టులు అని సూచనని మిత్తము ఏర్పరచిన సంకేతనామములున్నూ చేర్చి వ్రాయడమైనది. గనుక యిందలివ్రాయబడ్డ హార్ష గోత్రములను వాడుకయందు ఉంచుకొని సంకేతనామములను వంశపరంపరా జ్ఞాపకముంచుకొనిన చాలును. వైశ్యులకు ధర్మములను తెలియజేయుటకు అనేకగ్రంథము

ఇదివరకు బ్రచురములైయున్న సువానిలో జెప్పంబడిన కొన్ని హాంశములు ప్రమాణసహితముగ లేకపోవుటనుబట్టి పండితులకును పాఠకులకును ఉపయుక్తముగ నుండునటుల సర్వశాస్త్రసమ్మతముగ విధ్యుక్తమగుధర్మములను గోత్రప్రవరలు దెలుపునట్టి ఒకగ్రంథము వ్రాయుమని వైశ్యవర్ణాభిమానులైన మ॥ మోటమర్రి శీతారామయ్యశ్రేష్ఠి గారుమరి కొందరు కోరినందున "ఆర్యవైశ్యవిధ్యుక్త ధర్మసంగ్రహమను" పేరుతో నిదిరచింపంబడి వారిద్రవ్యసహాయముచేతను నచ్చువేయించి ప్రచురింపబడియె. గావున యిందుజెప్పంబడిన ధర్మములను బహుమోదంబున యీనూటయిబ్బందుగోత్రములుగల నగరమువారును నాచరించి కృతార్థులగుదురని బరమేశ్వరుని సవినయముగ బ్రార్థించెద.

సమాప్తము.

శుద్ధపత్రిక.

చదువరులు ఆయాతప్పులవిడిచి యీశుద్ధపత్రిక ననుసరించిచదువవలెను.


పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.	పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	4	థ్యానము	ధ్యానము	14	17	వైశ్యవ్	వైశ్యమ్
2	25	సృష్ఠీ	సృష్టి	14	20	వసినది	వలసినది
2	25	స్ఠితి	స్థితి	15	1	నచునము	నయనము
3	4	దేవిని	దేవిని	17	16	విధిడిచ	విధించ
4	6	విథి	విధి	17	19	వాజ్ఞో	రాజ్ఞో
4	14	యశా	అశా	18	20	చంసు్రి	చంద్రు
4	15	యాసం	ఆసం	21	7	సర్యంతము	పర్యంతము
4	18	శృతి	శ్రుతి	21	20	య[illegible]ము	యజ్ఞాగము
5	10	ఆ	అ	23	8	వ[illegible]లు	వృత్తులు
5	28	సృష్ఠీ	సృష్టి	28	13	ఫజా	ప్రజా
6	4	స	న	34	17	శుస్మృ	శ్రుతిస్మృ
6	18	l	i	38	17	ఆంత	అంత
7	15	written,	unwritten	38	21	జవుందు	జరుగుందు
7	19	సృష్ఠీ	సృష్టి	41	7	పత్ప్ట	ప్రతిష్ట
8	11	బ్రిహ్మ	బ్రహ్మ	47	6	పకాళ	ప్రకాళ
8	20	లోవివి	లోనివి	51	24	సళింపు	నళింపు
8	23	బ్రిహ్మ్య	బ్రహ్మ	54	17	పలగిన	వలసిన
8	28	వత్నర	వత్సర	61	11	లయాము	ఆలయము
10	10	కర్మకలను	కర్మలను	61	19	వని	వని
10	21	పంల్పము	సంకల్పము	62	19	వర్థన	వర్ధన
11	2	గతించిస	గతించిన	67	2	ఆదోష	ఆదోగ

— పీఠిక. —

పంక్తి.	తప్పు.	ఒప్పు.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
2	సంధ్యావస్థన	సంధ్యావన్దన	18	శ్రోద్ధగా	శ్రద్ధగా

15099

BOOK POST



15099

END OF TITLE